VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : మంగళవారం,18.08.2026

సంపుటి : 09 సంచిక : 70 , పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com



హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17: అధికారిక పర్యటనపై హైదరాబాద్ సందర్శించిన న్యూఢిల్లీ పరిశ్రమల మంత్రి సర్దార్ మంజిందర్ సింగ్ సిర్సాకు పుష్పగుచ్ఛం అందించి అభినందించిన ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. టి- వర్క్స్ లాంటి సంస్థను ఢిల్లీలో ఏర్పాటు చేసేందుకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన శ్రీధర్ బాబును కోరారు.

# పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తాం...



- సనత్ నగర్ లో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి టిమ్స్ హాస్పిటల్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సనత్ నగర్ టిమ్స్ లో వివిధ బ్లాకులను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రిసెప్షన్ లో టోకెన్ డిస్పెన్సర్ యంత్రం పని తీరును పరిశీలించిన సిఎం, డిప్యూటీ సిఎం, మంత్రులు.
- ఓపీ నమోదు కౌంటర్, పోస్ట్ ఆపరేషన్ వార్డు, ట్రామా విభాగం, ఆపరేషన్ థియేటర్స్, ఇతర విభాగాలను పరిశీలించిన సీఎం
- హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**

ప్రజా ప్రభుత్వం వ్యవసాయం, మహిళా సంక్షేమంతో పాటు విద్య, వైద్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సనత్ నగర్ టిమ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రభుత్వ భవిష్యత్ కార్యాచరణను వివరించారు. మన బిడ్డలను ప్రపంచంలోనే గొప్ప స్థానాల్లో చూడాలని నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ, జపాన్ దేశాల్లోనూ మెండుగా అవకాశాలు ఉన్నాయని సీఎం తెలిపారు.

▶ మిగతా 2లో

## నిషేధిత భూముల సమస్యల పరిష్కారానికి ఉన్నతస్థాయి కమిటీ



- 15 రోజుల్లోగా నిషేధిత భూములపై దరఖాస్తుల పరిష్కారం
- నిషేధిత భూములపై సమాచారానికి టోల్‌ఫ్రీ నెంబర్ 1800 5994788
- ప్రభుత్వ భూముల పరిరక్షణ, ప్రైవేటు ఆస్తులకు సంపూర్ణ రక్షణ కల్పిస్తాం
- ప్రత్యేక స్లాట్ల ద్వారా వెంటనే రిజిస్ట్రేషన్
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:

2

## దేశ అంతర్గత భద్రతా సేవల్లో సీఆర్పీఎఫ్ భేష్

- మీవల్లే దేశం సురక్షితంగా ఉందనే నమ్మకం ఏర్పడింది
- జవాన్ల సంక్షేమానికి మోదీ సర్కార్ అత్యంత ప్రాధాన్యం
- ప్రపంచస్థాయి సౌకర్యాలు కల్పించే దిశగా కృషి చేస్తున్నాం
- సీఆర్పీఎఫ్ బలగాల ఆధునీకరణపై కేంద్రం దృష్టి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కామెంట్స్...
- చిత్తూరు జిల్లా కలికిరిలో రూ.26 కోట్లతో సీఆర్పీఎఫ్ భవనాలను ప్రారంభించిన కేంద్ర మంత్రి
- నూతన ఆఫీసర్స్ మెస్, సబార్డినేట్ ఆఫీసర్స్ మెస్, రిక్రియేషన్ క్లబ్, స్టోర్ మరియు ట్రేడ్స్‌మెన్ బ్లాక్ భవనాల సముదాయాల పరిశీలన
- సీఆర్పీఎఫ్ జవాన్లు, అధికారులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా
- కేంద్ర మంత్రికి తిరుపతిలో స్వాగతం పలికిన టీటీడీ సభ్యుడు భాను ప్రకాశ్



2

తిరుపతి వెలుతురు ఆగస్టు 17:

## మంత్రి సీతక్క చొరవతో అంగన్‌వాడీ సిబ్బందికి పెరిగిన రిటైర్మెంట్ బెనిఫిట్స్

- 60 ఏళ్ల దాటిన వారు స్వచ్ఛందంగా వైదొలిగినా ప్రయోజనం
- ఇప్పటివరకు 2,572 మందికి రూ.15.61 కోట్ల చెల్లింపు



2

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**

అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు ప్రభుత్వం పెంచిన సర్వీస్ ఎండ్ బెనిఫిట్స్ అందిస్తోంది. 65 ఏళ్ల వయస్సులో రిటైర్ అయిన వారికి పెంచిన మొత్తంతో పాటు, 60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారు స్వచ్ఛందంగా విధుల నుంచి వైదొలిగినా ఈ ప్రయోజనాలు వర్తింపజేస్తూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేస్తోంది.

## ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- త్వరలో ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు
- ఆటో కార్మిక సంఘాలు విజ్ఞప్తి మేరకు ఆటో ఛార్జీల పెంపుపై ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటుంది



హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 17 :

2

## జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీతో 2 లక్షల మందికి ఉపాధి

- జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులన్నీ 2028 మార్చి వరకు పూర్తి చేస్తాం
- ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**

జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీతో 2 లక్షల మందికి ఉపాధి జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులన్నీ 2028 మార్చి వరకు పూర్తి చేస్తామని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.



2

### ఖమ్మం జిల్లాలోని సాగర్ ఆయకట్టు రైతుల పంటలు ఎండిపోకుండా కాపాడాలి – మంత్రి తుమ్మల

- సీతారామ ప్రాజెక్టు ద్వారా వచ్చే గోదావరి జలాలను జాగ్రత్తగా వాడుకుంటూ, రైతులకు సాగునీరు అందేలా చూడాలి — మంత్రి తుమ్మల
- ప్రాజెక్టు కాలువలు, కెనాల్ లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నీరు వృధాగా పోకుండా చూడాలి — మంత్రి తుమ్మల



- జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఇరిగేషన్ అధికారులకు మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు

ఖమ్మం జిల్లా వెలుతురు ఆగస్టు 17:



హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17: స్కూల్, కాలేజీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బ్రేక్ ఫాస్ట్ పథకం అమలు తీరుపై పీపుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ రూపొందించిన క్షేత్రస్థాయి నివేదికను టిపిసిసి అధ్యక్షులు మహేశ్ గౌడ్ కు అందజేస్తున్న పీపుల్స్ పల్స్ డైరెక్టర్ ఆర్. దిలీప్ రెడ్డి, రీసెర్చర్ జీ. మురళీ కృష్ణ.

## బిఆర్ఎస్ మొసలి కన్నీరు కారుస్తూ నిరసనలు తెలుపుతుంది



- మా ప్రభుత్వం వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి షాది, ముబారక్ గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేస్తున్నాం.
- సెక్రటేరియట్ నుండి మంత్రి వాకిటి శ్రీహరి గారితో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**

బిఆర్ఎస్ మొసలి కన్నీరు కారుస్తూ నిరసనలు తెలుపుతుంది మా ప్రభుత్వం వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి షాది, ముబారక్ గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేస్తున్నాం. సెక్రటేరియట్ నుండి మంత్రి వాకిటి శ్రీహరి గారితో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, రవాణా , బీసీ సంక్షేమ శాఖ కళ్యాణ లక్ష్మి పథకం కోర్టు కేసు నంబర్ wp 21732 /2026 కళ్యాణ్ లక్ష్మీ పథకం పై ఇప్పటివరకు జారీ చేసిన 8 జీవోలను ఒక పిటిషన్ హైకోర్టులో వేయబడినది .అందులో భాగంగా ఈ పథకాన్ని ఆపాలని హై కోర్టు మధ్యంతర ఆదేశాలకు ఇవ్వడం జరిగింది దీనిపై డివిజనల్ బెంచ్ కు అప్పీల్ కై వెళుతున్నాము. సానుకూల నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నాం.. ఈ పథం లో ని లొసుగులు ఏదైనా ఉంటే అది గత ప్రభుత్వం 2014లో చేసిన పొరపాటు వల్ల తలెత్తినది. అప్పుడు సరైన రీతులో ఉత్తర్వులు ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు మా ప్రభుత్వం త్వరలో గత ప్రభుత్వం చేసిన అన్ని తప్పిదాలను సరిచేసి ఈ పథకం కొనసాగేలా చేస్తాము గత ప్రభుత్వం పథకం లోప భూయిష్టమైన జీవోలు ఇవ్వడం వల్లే ఈ పథకం ఇలా అయింది.కౌంటర్ ఫైల్ చేయడానికి అధికారుల లోపమా లేదా ప్రభుత్వం లో న్యాయపరమైన అంశాలు చూసే వారి లోపమా అని విచారణ చేస్తున్నాం.. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం..

▶ మిగతా 11లో

## గతానికి బిన్నంగా జిల్లాల్లోనే పిఏసి సమావేశాలు నిర్వహించడం శుభపరిణామం

- కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడే కార్యకర్తలకు న్యాయం చేస్తాం
- కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని సీరియస్‌గా చేపట్టాలి.
- రాజీవ్ గాంధీ గారి జయంతి రోజు పెద్ద ఎత్తున ఓటరు నమోదు అవగాహన కార్యక్రమాలు చేస్తాం
- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం
- మీనాక్షి నటరాజన్ పర్యటనతో కాంగ్రెస్ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం
- రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ శ్రేణుల లక్ష్యం
- పిఏసి అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



2


యాదాద్రి భువనగిరి జిల్లా వెలుతురు ఆగస్టు 17:

### బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం -మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**

బహుజన వీరుడు, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఆయనకు ఘన నివాళులు అర్పించారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నాటి సామాజిక, ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి అణగారిన వర్గాల్లో ఆత్మగౌరవం, ధైర్యం, సమానత్వ భావనను పెంపొందించిన మహనీయుడని మంత్రి పేర్కొన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు.



2

## మంత్రి సీతక్క చొరవతో అంగన్‌వాడీ సిబ్బందికి పెరిగిన రిటైర్మెంట్ బెనిఫిట్స్

2023లో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం అంగన్‌వాడీ టీచర్లకు రూ.1 లక్ష, అంగన్‌వాడీ హెల్పర్లు, మినీ అంగన్‌వాడీ వర్కర్లకు రూ.50 వేలుగా ఉన్న సర్వీస్ ఎండ్ బెనిఫిట్స్‌ను మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో 2025 మే 30న ప్రజా ప్రభుత్వం పెంచింది. కొత్త ఉత్తర్వుల ప్రకారం 65 ఏళ్ల వయస్సులో వైదొలిగే అంగన్‌వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, అంగన్‌వాడీ హెల్పర్లకు రూ.1 లక్ష చొప్పున అందిస్తున్నారు.అదే విధంగా 60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు స్వచ్ఛందంగా విధుల నుంచి వైదొలిగిన సందర్భంలో కూడా అంగన్‌వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, హెల్పర్లకు రూ.1 లక్ష చొప్పున వాలంటరీ డిస్‌ఎంగేజ్‌మెంట్ బెనిఫిట్ అందించే అవకాశం కల్పించారు.

**రూ.15.61 కోట్లు చెల్లింపు**

2026–27 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మొత్తం 2,572 మంది అంగన్‌వాడీ సిబ్బంది ఖాతాలకు రూ.15,61,10,000 సర్వీస్ ఎండ్ బెనిఫిట్స్‌గా చెల్లించారు.ఇందులో 473 మంది అంగన్‌వాడీ టీచర్లకు రూ.4.73 కోట్లు, 1,930 మంది అంగన్‌వాడీ హెల్పర్లకు రూ.9.65 కోట్లు చెల్లించారు. పెంచిన బెనిఫిట్స్ ప్రకారం మరో 14 మంది అంగన్‌వాడీ టీచర్లకు రూ.28 లక్షలు, 59 మంది అంగన్‌వాడీ హెల్పర్లకు రూ.59 లక్షలు అందించారు. గతంలో అమల్లో ఉన్న ఉత్తర్వుల ప్రకారం మరో 96 మంది అంగన్‌వాడీ సిబ్బందికి రూ.36.10 లక్షలు చెల్లించారు. గత ప్రభుత్వంలో రిటైర్ అయిన అంగన్వాడీ సిబ్బందికి సైతం ఈ ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించింది.అంగన్‌వాడీ సిబ్బందికి పదవీ విరమణ అనంతరం ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, దీర్ఘకాలంగా సేవలందించిన వారికి గౌరవప్రదమైన ప్రయోజనాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకుంది.

## బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం - మంత్రి పొన్నం ప్రభాకర్

(మొదటి పేజీ తరువాయి)



"సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తాటికొండ, వరంగల్, భువనగిరి, కొలనుపాక తదితర ప్రాంతాల్లో తన ఆధిపత్యాన్ని విస్తరించి, గోల్కొండపై సైతం దండయాత్ర చేసి అప్పటి మొఘల్ పాలకులకు సవాల్ విసిరిన బహుజన వీరుడు." అని కొనియాడారు.సామాన్య ప్రజల కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను ప్రజలకు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. ఆయన వీరత్వాన్ని, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాన్ని భవిష్యత్ తరాలకు తెలియజేయడం మనందరి బాధ్యత అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మంగళవారం (ఆగస్టు 18న) హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించనుండటం గర్వించదగ్గ విషయమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం బహుజన మహనీయుల చరిత్రకు, వారి సేవలకు తగిన గౌరవం కల్పిస్తూ వారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తోందన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, సమానత్వం వంటి విలువలను తెలంగాణ సమాజం ముందుకు తీసుకెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయం తి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో , సబ్బండ వర్గాలు ,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి కోరారు.

### జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీతో 2 లక్షల మందికి ఉపాధి

3,245 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న ఈ పారిశ్రామిక వాడకు రూ.15 వేల కోట్ల పెట్టుబడులు వచ్చేలా లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆయన చెప్పారు. సోమవారం నాడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయెల్ లు న్యూఢిల్లీ నుంచి నిర్వహించిన నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ (NICDIT) వీడియో కాన్ఫరెన్సులో శ్రీధర్ బాబు సచివాలయం నుంచి వర్చువల్ గా పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పరిశ్రమల మంత్రులు ఈ వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు. జహీరాబాద్ స్మార్ట్ సిటీలో పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమైతే ప్రత్యక్షంగా, పరోక్షంగా రెండు లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని శ్రీధర్ బాబు వివరించారు. ఈ స్మార్ట్ సిటీలో భూమి రూపంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా 51 శాతం ఉండగా, కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పనులకు నిధులు అందజేస్తోంది. ఇప్పటికే స్పెషల్ పర్పస్ వెహికల్ (SPV) కు అభివృద్ధి ప్రణాళికను అందజేసినట్టు శ్రీధర్ బాబు తెలిపారు. ఇంజనీరింగ్, ప్రొక్యూర్ మెంట్, కన్ స్ట్రక్షన్ (ఇపిసి) పద్ధతిలో జరుగుతున్న పనులు ముందుగా నిర్ణయించిన సమయానికి పూర్తవుతాయిని శ్రీధర్ బాబు వెల్లడించారు. నీటి సరఫరా పనుల టెండర్ల ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. విద్యుత్తు సరఫరా పనులను కూడా గడువులోగా పూర్తి చేస్తామని వివరించారు. భవ్య (Bharat Audyogik Vikas Yojna) పథకం కింద కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 100 ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల్లో నాలుగింటిని తెలంగాణాకు కేటాయించాలని మంత్రి పీయూష్ గోయెల్ ను కోరారు. వీడియో కాన్ఫరెన్సులో టిజిఐఐసి ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య, పరిశ్రమల కమిషనర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## గతానికి బిన్నంగా జిల్లాల్లోనే పిఏసి సమావేశాలు నిర్వహించడం శుభపరిణామం

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్ గారు సాధారణ కార్యకర్తలా సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటనకు వచ్చి పార్టీ కార్యకలాపాలను సమీక్షించడం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... భువనగిరి, నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు సంబంధించిన PAC సమావేశాన్ని గాంధీ భవన్‌లో కాకుండా జిల్లా స్థాయిలో నిర్వహించడం అభినందనీయమన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల వద్దకు స్వయంగా వచ్చి వారి అభిప్రాయాలను తెలుసుకోవడం, సమస్యలను చర్చించడం ద్వారా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి దోహదపడుతుందని చెప్పారు.ఈ సమావేశంలో పార్టీ సర్వేలు, పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల నిర్మాణం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించామని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు తప్పకుండా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యకర్తలకు సంబంధించిన అనేక అంశాలపై స్పష్టమైన చర్చ జరిగిందని మంత్రి అన్నారు.

**కొత్త ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి**

దివంగత మాజీ ప్రధానమంత్రి, దేశాన్ని ఆధునికత వైపు నడిపించిన మహానేత రాజీవ్ గాంధీ ఈ నెల 20న జయంతి సందర్భంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు కొత్త ఓటర్లను చేర్పించే కార్యక్రమాన్ని సీరియస్‌గా చేపట్టాలని పార్టీ నాయకత్వం ఆదేశించిందని మంత్రి తెలిపారు.యువత దేశ భవిష్యత్తులో కీలక పాత్ర పోషించాలనే ఉద్దేశంతో 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందని అన్నారు. గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు సాంకేతికతను దేశానికి పరిచయం చేసిన దూరదృష్టి కలిగిన నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు.రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కొత్త ఓటర్లను పెద్ద ఎత్తున నమోదు చేయించి, యువతను కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేసే కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని సూచించారు.

**నల్గొండను రాష్ట్రంలో నెంబర్ వన్‌గా నిలబెడతాం**

పార్టీ నాయకత్వం ఇచ్చిన ఆదేశాలను తు. చ. తప్పకుండా అమలు చేస్తామని మంత్రి చెప్పారు. కొత్త ఓటర్ల నమోదు, పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయి కార్యక్రమాల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాను తెలంగాణలో నెంబర్ వన్‌గా నిలబెట్టేలా పనిచేస్తామని హామీ ఇచ్చారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశంలో రాహుల్ గాంధీ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసే వరకు కష్టపడతాం.రాబోయే ఎన్నికల్లోనూ నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకునేలా క్షేత్రస్థాయి నుంచి సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు."కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు అండగా ఉంటాం. నల్గొండలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తాం" అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు.

# పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తాం...

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుత రోజుల్లో ప్రైవేటు వైద్యం అత్యంత ఖరీదుగా మారిన నేపథ్యంలో, పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించేందుకే టిమ్స్ ఆసుపత్రులను అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు ఆరోగ్యశ్రీ కోసం రూ. 2,700 కోట్లు ఖర్చు చేశాం.సీఎంఆర్ఎఫ్ కోసం రూ. 2,526 కోట్లు వెచ్చించాం. పేదల ఆరోగ్యం కోసం ఇప్పటి వరకు రూ. 5,226 కోట్లు ఖర్చు చేయగా, రెండేళ్లలో వైద్య ఆరోగ్య శాఖ కోసం రూ. 21,800 కోట్లు కేటాయించాం.ఉస్మానియా ఆసుపత్రి శిథిలావస్థకు చేరినా పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు కొత్త ఆసుపత్రిని నిర్మించాలని ప్రయత్నించలేదని, టిమ్స్, వరంగల్ ఆసుపత్రులకు కేవలం టెంకాయకొట్టి వదిలేశారని సీఎం విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సనత్ నగర్, ఎల్బీ నగర్,



అల్వాల్ టిమ్స్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.ఇవన్నీ పూర్తయితే రాష్ట్రంలో 10 వేల పడకల ఆసుపత్రులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.2027 డిసెంబర్ 9 నాటికి ఉస్మానియా, ఎల్బీ నగర్, అల్వాల్, వరంగల్ ఆసుపత్రుల నిర్మాణాలను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.ఒక్కో ఆసుపత్రికి ప్రత్యేకంగా డైరెక్టర్లను నియమించి, కార్పొరేట్ తరహాలో నిర్వహణ



ఉండేలా పర్యవేక్షిస్తాం.ఆసుపత్రికి వచ్చే రోగుల సహాయకుల (అటెండెంట్లు) కోసం అవసరమైన వసతులు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తాం.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అదనంగా సమయాన్ని కేటాయించే సూపర్ స్పెషాలిటీ వైద్యులకు ప్రత్యేక ప్రోత్సాహకాలను అందజేస్తామని సీఎం ఈ సందర్భంగా తెలిపారు.

# నిషేధిత భూముల సమస్యల పరిష్కారానికి ఉన్నతస్థాయి కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో 22ఎ నిషేధిత భూముల సమస్యను పరిష్కరించేందుకు ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.22 ఎపై సచివాలయంలో హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్– మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా రిజిస్ట్రార్లు, సబ్‌రిజిస్ట్రార్లతో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించిన అనంతరం మంత్రి గారు మీడియాతో మాట్లాడారు . ఈకమిటీ వారానికోసారి సమావేశమై దరఖా స్తులు ఇతర సమస్యలపై సమీక్షించి నిర్ణయాలు తీసు కుంటుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రధానంగా ఈ నాలుగు జిల్లాల్లోనే సమస్య ఎక్కువగా ఉందని, మేడ్చల్– మల్కాజ్‌గిరి జిల్లాలో 511 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వీటితోపాటు మిగిలిన జిల్లాల్లో 22/ఎ దరఖాస్తులన్నింటినీ ఈ నెలాఖరులోగా పరిష్కరించాలని ఆదేశించామన్నారు. దీనికోసం అవసరమైతే స్లాట్ బుకింగ్‌ల సంఖ్య పెంచాలం టూ సూచించామని చెప్పారు. నిషేధిత భూములపై సమాచారానికి టోల్‌ఫ్రీ నెంబర్ 1800 5994788 ను ఏర్పాటు చేశామని ఎవరు దీనికి సమాచారం పంపినా కనీసం 3 రోజుల్లో సమాధానం అందుతుందని, పరిష్కారానికి చర్యలు చేపడతారని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయడానికి అవకాశం లేని కేసుల్లో ఎందుకు చేయలేమో ప్రజలకు స్పష్టమైన కార ణం చెప్పాలి. రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించినట్లయితే నిబంధనల ప్రకారం తిరిగి చెల్లించాలని ఆదేశించామన్నారు. రాష్ట్రంలోని భూదాన్ భూములు వాటికి సంబంధించిన పెం డింగ్ సమస్యలు, వివాదాలు, పరిష్కార మార్గాలపై సమగ్ర నివేదికరూ పొంది స్తామన్నారు. యుఎ ల్‌సి జాబితాను సరిచేస్తున్నామ ని , అసలైన హక్కుదారులకు న్యాయం చేస్తూ మరో రెండు రోజుల్లో తగు చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇచ్చామని మంత్రి పొంగులేటి తెలిపారు.హైదరాబాద్ జిల్లాలో ఒక ఆస్తికి సర్వేశాఖ నుంచి టి ఎస్ ఎల్ ఆర్, సర్వే నెంబర్లు ఇవ్వడం జరిగింది. అదేవి ధంగా జిహెచ్ఎంసీ కూడా ఇవ్వడం జరిగింది. ఈ రెండింటినీ సూపర్ ఇంపోజ్ చేసే సమయంలో సమస్యలు ఏర్పడ్డాయి వీటిని కూడా పరిష్కరిస్తున్నామన్నారు. రంగారెడ్డి జిల్లాలో 12 ఎకరాలు ఉంటే అందులో రెండు ఎకరాలు భూధాన్ భూములుగా పేర్కొంటూ మొత్తం 12 ఎకరా లను 22ఎలో పెట్టడం జరిగింది.ఇలాగే కొన్ని దేవాదాయ , అటవీ భూములు కూడా నిషేధిత జాబితాలో ఉన్నాయని జియో ట్యాగింగ్ ద్వారా అసలు స్థలాలకు రిజిస్ట్రేషన్ చేసి మిగిలిన భూములను ఫ్రీహోల్డ్ చేయాలంటూ ఆదేశించామన్నారు. గతంలో హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో అప్పట్లో అధికారులు నిషేధిత భూముల జాబితానుంచి తొలగించిన భూముల వివరాలను వదిలేయడంతో అవి నేటికీ కొనసాగుతూ నిషేధిత జాబితా లో ఉండిపోయినందున అధికారుల చర్యలతో సామాన్యులు కూడా ఇబ్బంది పడ్డారని మంత్రి క్షమాపణలు తెలిపారు. అయితే అధికారులపై నెపం నెట్టి తమ ప్రభుత్వం ఈ సమ స్యను ప్రజలపై వదిలేయదని దీనిని పరిష్కరించే బాధ్యత కూ డా తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. నిషేధిత భూముల పేరిట అసలైన యజమానులకు ఎటువంటి అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. ఓ వైపు ప్రభుత్వ భూములను పరిరక్షిస్తూనే భవిష్య త్తులో ఎటువంటి పొరపాట్ల జరగనివ్వబోమని వెల్లడించారు. సిఎస్–7, సిఎస్ –14కు సంబంధించి కొన్ని దశాబ్దాలుగా కోర్టు కేసుల్లో మగ్గుతున్నాయి. ఒకవైపు కోర్టులో హియరింగ్స్ నడుస్తుండగానే మరోవైపు కొన్ని చోట్ల రెగ్యులరైజేషన్ జరిగింది. ఇవన్నింటినీ కూడా పరిశీలించి నిర్ణయం తీసు కుంటామన్నారు. హైదరాబాద్ లోని ఆల్విన్, ఆజ్‌బెస్టాస్ కాలనీల్లోని ప్రైవేటు భూములను విభజించి అక్కడ రిజిస్ట్రేషన్లకు ఇబ్బంది లేకుండా చేయాలని ఆదేశించామన్నారు.

# ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ను తెలంగాణ కేకేసీ యూనియన్ ప్రతినిధులు కలిసి ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆటో కార్మికుల సమస్యలను ఇప్పటికే కేబినెట్‌లో చర్చించామని తెలిపారు. త్వరలోనే రవాణా శాఖ తరఫున కార్మిక శాఖతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఆటో కార్మికుల సంక్షేమం కోసం హామీ ఇచ్చిన విధంగా వీలైనంత త్వరలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

**ఆటో ఛార్జీల పెంపుపై పరిశీలన**

ఆటో ఛార్జీలను పెంచాలని ఆటో కార్మిక సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయని మంత్రి తెలిపారు. 2012లో ఆటో ఛార్జీలు పెరిగాయని, దాదాపు 14 సంవత్సరాలుగా ఛార్జీల పెంపు జరగలేదన్నారు. ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు వాహనాల ధరలు, నిర్వహణ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ఆటో కార్మికుల ఇబ్బందులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని చెప్పారు.అయితే ప్రయాణికులపై అదనపు భారం పడకుండా అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆటో ఛార్జీల పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు.

**ఆర్టీసీ ఎలక్ట్రిక్ ఆటోలపై దుష్ప్రచారం చేయొద్దు**

ఆర్టీసీ తరఫున ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేసి ఆర్టీసీనే ఆటోలు నడుపుతుందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

ఆటో కార్మికుల ఉపాధిని దెబ్బతీసేలా ఆర్టీసీకి ఎలాంటి ఆలోచన లేదని తేల్చి చెప్పారు. ఆర్టీసీ ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేయదని స్పష్టంగా పేర్కొన్నారు.

**లాస్ట్ మైల్ కనెక్టివిటీపై దృష్టి**

లాస్ట్ మైల్ కనెక్టివిటీని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఆర్టీసీ, రైల్వే, మెట్రో వంటి ప్రజా రవాణా వ్యవస్థలను పరస్పరం అనుసంధానం చేసి ప్రయాణికులకు ఇంటి నుంచి బయలుదేరినప్పటి నుంచి తిరిగి ఇంటికి చేరే వరకు సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థను రూపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.ఆర్టీసీ రైళ్లు కొనుగోలు చేయదని, రైల్వే సంస్థలు ఆటోలు కొనుగోలు చేయవని, అదే విధంగా ఆర్టీసీ ఆటోల కొనుగోలుకు వెళ్లదని మంత్రి స్పష్టం చేశారు.

**డీజిల్, పెట్రోల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు రూ.1.50 లక్షల సాయం**

ఆటో కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం వినియోగంలో ఉన్న పెట్రోల్, డీజిల్ ఆటోలను రెట్రో ఫిట్మెంట్ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు ఒక్కో ఆటోకు రూ.1.50 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

ఆటో కార్మికులకు మరింత మేలు చేసేలా త్వరలోనే శుభవార్త చెబుతామని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.ఆటో కార్మికుల సంక్షేమం ప్రభుత్వం బాధ్యత ఆటో కార్మికుల ఉపాధికి పూర్తి రక్షణగా ప్రభుత్వం ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

# దేశ అంతర్గత భద్రతా సేవల్లో సీఆర్పీఎఫ్ భేష్

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం రోజున ఉదయం తిరుపతి విమానాశ్రయంలో దిగిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) సభ్యులు భానుప్రకాశ్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. అక్కడి నుండి నేరుగా రోడ్డు మార్గంలో బయలుదేరి కలికిరిలోని సీఆర్పీఎఫ్ కేంద్రానికి చేరుకున్నారు. తొలుత అమరవీరుల స్థూపాన్ని సందర్శించి నివాళి అర్పించారు. సీఆర్పీఎఫ్ ఉన్నతాధికారులు కేంద్రమంత్రికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రూ.26 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆఫీసర్స్ మెస్, సబార్డినేట్ ఆఫీసర్స్ మెస్, రిక్రియేషన్ క్లబ్, స్టోర్ మరియు ట్రేడ్స్‌మెన్ బ్లాక్ భవనాల సముదాయాన్ని కేంద్ర మంత్రి ప్రారంభించారు. ఇందులో రూ.9.47 కోట్లతో ఆఫీసర్స్ మెస్, రూ.7.9 కోట్లతో సబార్డినేట్ మెస్, రూ.4.9 కోట్లతో రిక్రియేషన్ క్లబ్, రూ.4.55 కోట్లతో స్టోర్ బ్లాక్ భవనాలను నిర్మించారు. ఆయా భవనాలను నేడు కేంద్రమంత్రి బండి సంజయ్ జాతికి అంకితం (లోకార్పణ్) చేయడం గమనార్హం.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ ఏడీజీ సౌత్ జోన్ రవిదీప్ సింగ్ సాహి, ఐజీ దినేష్ ప్రతాప్ ఉపాధ్యాయ్, బ్రిగేడియర్ అనుపమ్ శర్మ, డీఐ సుభాష్ చంద్రశర్మ, చీఫ్ ఇంజనీర్ సీఎన్.సురేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సీఆర్పీఎఫ్ జవాన్లను ఉద్దేశించి కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు....సీఆర్పీఎఫ్ బలగాలకు అందిస్తున్న మౌలిక వసతులను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగా ఈ రోజు ఆఫీసర్స్ మెస్, సబార్డినేట్ ఆఫీసర్స్ మెస్, రిక్రియేషన్ క్లబ్, స్టోర్ మరియు ట్రేడ్స్‌మెన్ బ్లాక్‌ను ప్రారంభించాం. ఈ సౌకర్యాలు కేవలం కాంక్రీట్ భవనాలు మాత్రమే కావు. మన జవాన్ల సంక్షేమం, సౌకర్యాలు , పనితీరును మెరుగుపరచాలనే ప్రభుత్వ నిబద్ధతకు ఇవి ప్రతీకలు. దేశ అంతర్గత భద్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు 24 గంటలు విధుల్లో ఉండే మన బలగాల సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అనే విషయం మనందరికీ తెలుసు.మీరు దేశ భద్రత, సార్వభౌ మత్వం కోసం మీ ప్రాణాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్నారు. అందుకే మీకు సాధ్యమైనంత మెరుగైన, ప్రపంచస్థాయి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఈ రోజు ప్రారంభించిన సౌకర్యాలు మీ రోజువారీ జీవితాన్ని మరింత సులభంగా, సౌకర్యవంతంగా చేస్తాయి. అధికారు లు తమ వ్యూహాలపై చర్చించుకోవడానికి, అలాగే కఠినమైన విధుల తర్వాత కొంత సమయం ప్రశాంతంగా గడపడానికి ఇది ఉపయోగపడుతుంది. రిక్రియేషన్ క్లబ్లో మన జవాన్ల మానసిక, శారీరక ఆరోగ్యానికి వినోదానికి వివిధ కార్యక్రమా లు నిర్వహిస్తారు. ఈ క్లబ్ మన వీర జవాన్లకు ఒత్తిడి తగ్గించుకోవడానికి, ఒకరితో ఒకరు కలిసిమెలిసి ఉండటానికి, ఆటలు మరియు క్రీడల ద్వారా కొత్త ఉత్సాహం పొందడానికి సహాయపడుతుంది. ముఖ్యమైన వస్తువులు, వనరులను మరింత సురక్షితంగా, క్రమబద్ధంగా నిర్వహించడానికి మరియు భద్రపరచడానికి స్టోర్ బ్లాక్ మరియు ట్రేడ్స్‌మెన్ బ్లాక్ ఉపయోగపడతాయి. ఈ ఆధునిక భవనాలు బలగాల పనితీరు, కార్యాచరణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తాయి. ట్రేడ్స్‌మెన్ బ్లాక్ మన కష్టపడి పనిచేసే సిబ్బందికి మెరుగైన పని వాతావరణాన్ని అందిస్తుంది.ప్రధాని మోదీ నాయకత్వంలో, హోం మంత్రి అమిత్ షా మార్గ దర్శనంలో బలగాల ఆధునీకరణకు అనేక చర్యలు చేపడుతు న్నాం. దీంతోపాటు జవాన్ల, వారి కుటుంబాల జీవన ప్రమా ణాలను మెరుగుపరచడానికి పూర్తిగా కట్టుబడి ఉన్నాం. మీ రు దేశ అంతర్గత భద్రత కోసం విధుల్లో ఉన్నప్పుడు, మొత్తం దేశం సురక్షితంగా ఉందనే నమ్మకంతో ఉంటుంది. అందుకే మీ ప్రతి అవసరాన్ని చూసుకోవడం మా బాధ్యత. ఈ ఆధునిక మౌళిక వసతుల నిర్మాణంలో పనిచేసిన ఇంజనీర్లు, కార్మికులు , అధికారులందరికీ, ఈ పనిని రికార్డు సమయంలో పూర్తి చేసి నందుకు నా అభినందనలు. ఈ కొత్త సౌకర్యాలు మీ ఆత్మవిశ్వాసాన్ని, మనోధైర్యాన్ని మరింత పెంచుతాయని, దేశ సేవ పట్ల ప్రేరేపిస్తాయని నాకు పూర్తి నమ్మకం ఉంది.

**కలికిరి సీఆర్పీఎఫ్ కేంద్రం గురించి.**

వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే సిబ్బందికి తీవ్రవాద వ్యతిరేక చర్యలు (Anti–Terror–ism), తిరుగుబాటు వ్యతిరేక చర్యలు (Counter–Insur–gency) వంటి ప్రత్యేక నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా చిత్తూరు జిల్లా కలికిరిలో 2017 సీఆర్పీఎఫ్ మే 11న సీఆర్పీఎఫ్ కేంద్రం ఏర్పాటైంది. 2018లో ఈ కేంద్రంలో మౌలిక వసతుల అభివృద్ధి చేశారు. 2019 నుండి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

# ప్రజల సమస్యలకు మండల స్థాయిలోనే పరిష్కారం

- గ్రీవెన్స్‌కు వచ్చిన ప్రతి దరఖాస్తుపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలి
- ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలి
- అత్యవసర సమస్యలపై తక్షణమే స్పందించాలి
- ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా నిర్ణీత సమయంలో పరిష్కారం చూపాలి
- ఒంటరి మహిళలు, వితంతువుల పింఛన్ దరఖాస్తులను 31లోగా స్వీకరించాలి
- మారుమూల గ్రామాలు, గూడేల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలి
- అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

**ములుగు జిల్లా వెలుతురు ఆగస్టు 17:**

ప్రజల సమస్యలకు మండల స్థాయిలోనే పరిష్కారం చూపాలని,మండల ప్రజావాణి కి వచ్చిన ప్రతి దరఖాస్తుపై స్పష్టమైన సమాధానం తెలియజేయాలని,ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని,అత్యవసర సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలని,ప్రజలను సమస్యలను పరిష్కరించడంలో అధికారులు కాలయాపన చేయకూడదని,ఒంటరి మహిళలు, వితంతువుల, వికలాంగుల పింఛన్ దరఖాస్తులను 31లోగా స్వీకరించాలని,స్థానిక అధికారులు మారుమూల గ్రామాలు, గూడేల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని,అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రాలు, హైదరాబాద్ వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే గ్రీవెన్స్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి సమస్యలకు పరిష్కారం చూపాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.సోమవారం గోవిందరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమానికి వచ్చే ప్రజల నుంచి దరఖాస్తులను క్రమపద్ధతిలో స్వీకరించాలని, స్థానికంగా పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను సంబంధిత జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు పంపించి వాటిపై సమాధానం తెప్పించి దరఖాస్తుదారులకు తెలియజేయాలని అన్నారు.గ్రీవెన్స్‌కు వచ్చే ప్రతి దరఖాస్తుదారుడి సెల్‌ఫోన్ నంబర్‌ను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సమాచారం అందించాలన్నారు. సమస్య పరిష్కారానికి ఎంత సమయం పడుతుందో ముందుగానే తెలియజేయడంతో పాటు, నిర్ణీత సమయంలో దరఖాస్తు పరిష్కారమైందా లేదా, పరిష్కారం కాకపోతే కారణం ఏమిటనే విషయాన్ని సంబంధిత వ్యక్తికి స్పష్టంగా తెలియజేయాలని పేర్కొన్నారు.అత్యవసర సమస్యల విషయంలో అధికారులు వెంటనే స్పందించి చర్యలు ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లా లేదా రాష్ట్ర స్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలకు అవసరమైన సమయాన్ని అంచనా వేసి, కనీసం వారం రోజుల్లో దరఖాస్తుదారులకు పురోగతిపై సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు ఒకే సమస్య కోసం పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకూడదన్నారు.మండలాల



వారీగా గ్రీవెన్స్ కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించడం ద్వారా జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజల సంఖ్య తగ్గడంతో పాటు స్థానికంగానే సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అధికారులు విధులను బాధ్యతగా, చిత్తశుద్ధితో నిర్వహించి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కార దిశగా పరిశీలించాలని సూచించారు.ఒంటరి మహిళలు, వితంతువులకు, సంబంధించిన పింఛన్ దరఖాస్తులను ఈ నెల 31వ తేదీలోగా అన్ని గ్రామాల నుంచి పూర్తిస్థాయిలో స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. వికలాంగులు, గీత కార్మికులు, నేత కార్మికులు, తలసేమియా బాధితులు తదితర అర్హుల పింఛన్లకు ప్రభుత్వం దశలవారీగా చర్యలు చేపడుతోందని తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోలేదనే పరిస్థితి తలెత్తకుండా ఎంపీడీఓలు, తహసీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా మారుమూల గ్రామాలు, అంతర్గత వాడలు, గూడేల్లో పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలన్నారు. పస్రా, గోవిందరావుపేట, చల్వాయి తదితర ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చామని, ఎస్టీ తండాలు, గూడేల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సుమారు రూ.50 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అంతర్గత, సీసీ రహదారుల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, తహసిల్దార్ సృజన్ కుమార్, ఎంపీడీవో వరుణ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వందే మాతరం'పై బిజెపి నుంచి కాంగ్రెస్‌కు ఎలాంటి సర్టిఫికెట్ అవసరం లేదు: పి. ప్రసన్న కుమార్ శర్మ

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**

జాతీయవాదం, జాతీయ పతాకం, జాతీయ గీతం, జాతీయ గేయం విషయంలో కాంగ్రెస్ పార్టీకి బిజెపి నుంచి ఎలాంటి సర్టిఫికెట్ అవసరం లేదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. ప్రసన్న కుమార్ శర్మ అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో త్రివర్ణ పతా కాన్ని ఎత్తిపట్టడం, 'వందే మాతరం' ఆలపించడం అంటే బ్రిటిష్ ప్రభుత్వ తూటాలు, జైళ్లను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉండేదని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి దేశానికి స్వాతంత్ర్యం సాధించారని, బ్రిటిష్ పాలకులకు అనుకూలంగా వ్యవహరించలేదని శర్మ అన్నారు.

'వందే మాతరం' చరిత్రను బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించవద్దని ఆయన హితవు పలికారు. 'వందే మాతరం'కు సంబంధించిన చారిత్రక వాస్తవాలు

- 1875లో బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయ 'వందే మాతరం'ను రచించారు.
- 1882లో 'వందే మాతరం' ఆనందమఠ్‌లో ప్రచురితమైంది.
- 1896లో కాంగ్రెస్ కలకత్తా మహాసభలో గురుదేవ రవీంద్రనాథ్ ఠాగూర్ 'వందే మాతరం'ను ఆలపించారు.
- 1906–1910 మధ్య బ్రిటిష్ పాలకులు 'వందే మాతరం'పై ఆంక్షలు విధించడంతో పాటు, దాన్ని ఆలపించిన వారిని అరెస్టు చేసిన సందర్భాలు ఉన్నాయి.
- 1937లో 'వందే మాతరం'కు సంబంధించిన అంశంపై రాజేంద్ర ప్రసాద్, సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, రవీంద్రనాథ్ ఠాగూర్, జవహర్‌లాల్ నెహ్రూ తదితరులు చర్చలు జరిపారు.
- 28 అక్టోబర్ 1937న, గురుదేవ రవీంద్రనాథ్ ఠాగూర్ సలహా మేరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 'వందే మాతరం'లోని మొదటి రెండు చరణాలను స్వీకరించింది.
- 24 జనవరి 1950న, భారత రాజ్యాంగ సభ 'జన గణ మన'కు జాతీయ గీతం హోదా కల్పించడంతో పాటు 'వందే మాతరం'కు జాతీయ గేయంగా గౌరవం కల్పించింది.
- 1947 ఆగస్టు 14–15 అర్ధరాత్రి, భారత స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా సుచేతా కృపలానీ 'వందే మాతరం'ను ఆలపించారు.

అనంతరం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చారిత్రాత్మక 'Tryst with Destiny' ప్రసంగం చేశారు. కాంగ్రెస్ చరిత్రను బిజెపి వక్రీకరించవద్దు కాంగ్రెస్ పార్టీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను విమర్శించాలనే రాజకీయ ఉద్దేశంతో మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, ఆచార్య కృపలానీ, గోవింద్ వల్లభ్ పంత్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల చారిత్రక పాత్రను కూడా బిజెపి ప్రశ్నిస్తుందా? అని పి. ప్రసన్న కుమార్ శర్మ ప్రశ్నించారు.'వందే మాతరం' విషయంలో గురుదేవ రవీంద్రనాథ్ ఠాగూర్ ఇచ్చిన సలహాను కూడా తుష్టీకరణ రాజకీయాలతో ముడి పెడతారా? అని ప్రశ్నించారు. 1896 నుంచి కాంగ్రెస్ సమావేశాల్లో 'వందే మాతరం'కు ఉన్న చారిత్రక స్థానం ప్రత్యేకమైనదని, అదే సమయంలో జాతీయ గీతమైన 'జన గణ మన'కు కూడా కాంగ్రెస్ పార్టీ అత్యంత గౌరవం ఇస్తోందని ఆయన తెలిపారు.

RSS, బిజెపి చరిత్రపై ప్రశ్నలకు సమాధానం చెప్పాలి

జాతీయవాదం గురించి కాంగ్రెస్‌కు పాఠాలు చెప్పే ముందు RSS, బిజెపి తమ స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను ప్రజల ముందు ఉంచాలని శర్మ డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యానికి ముందు RSS ఎన్ని సందర్భాల్లో 'వందే మాతరం' ఆలపించింది? త్రివర్ణ పతాకం విషయంలో RSS గతంలో ఏ వైఖరి అవలంబించింది? 'క్విట్ ఇండియా ఉద్యమం' సమయంలో ఎవరు బ్రిటిష్ ప్రభుత్వాలకు అనుకూలంగా వ్యవహరించారు? బ్రిటిష్ పాలకులకు లేఖలు రాసి ఉద్యమా న్ని అణచివేయడానికి ఎవరు ప్రయత్నించారు? వంటి ప్రశ్నలకు బిజెపి సమాధానం చెప్పా లని ఆయన అన్నా రు.



RSS శాఖల్లో 'నమస్తే సదా వత్సలే' ఆలపిస్తారని, అయితే జాతీయ గీతం 'జన గణ మన', జాతీయ గేయం 'వందే మాతరం' విషయంలో కాంగ్రెస్ చరిత్రను ప్రశ్నించే ముందు RSS తన చరిత్రను ప్రజలకు వివరించాలని శర్మ సూచించారు.

- 'వందే మాతరం'పై రాజకీయాలు మానుకోవాలి

'వందే మాతరం' అనేది భారత స్వాతంత్ర్య ఉద్యమంతో ముడిపడిన చారిత్రక గేయమని, దాని గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందని పి. ప్రసన్న కుమార్ శర్మ అన్నారు. గురుదేవ రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి మహనీయుల ఆలోచనలను పక్కనపెట్టి, 'వందే మాతరం'ను రాజకీయ వివాదంగా మార్చడం దేశ చరిత్రను అవమానించడమేనని ఆయన వ్యాఖ్యానించారు.

"'వందే మాతరం'ను ఎవరు గౌరవిస్తున్నారు? ఎవరు దానిపై రాజకీయాలు చేస్తున్నారు? అన్నది దేశ ప్రజలే నిర్ణయిస్తారు. బిజెపి ముందుగా తన చరిత్రను పరిశీలించుకోవాలి. కాంగ్రెస్‌కు జాతీయవాదంపై ఎలాంటి సర్టిఫికెట్ అవసరం లేదు" అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. ప్రసన్న కుమార్ శర్మ స్పష్టం చేశారు.

## టగిరీ-బీ ఇంజినీరింగ్ ప్రవేశాల మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలి: TGHRC

హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 17: ఇంజినీరింగ్ కళాశాలల్లో కేటగిరీ–బీ (మేనేజ్‌మెంట్ / ఎన్ఆర్ఐ) సీట్ల ప్రవేశాలకు సంబంధించిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేసి, అర్హులైన విద్యార్థులకు పారదర్శకత, నిష్పక్షపాతత్వం, సమాన అవకాశాలను కల్పించాలని తెలంగాణ మానవ హక్కుల కమిషన్ సిఫార్సు చేసింది .గౌరవ చైర్‌ప ర్సన్ డా. జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని కమిషన్ 31.07.2026న HRC.No.4961 of 2021 కేసులో ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఒస్మానియా యూనివర్సిటీకి చెందిన పాలడుగు శ్రీనివాస్, J.A.C. దాఖలు చేసిన ఫిర్యాదులో, 2021–22 విద్యా సంవత్సరానికి ధూలపల్లి సెయింట్ మార్టిన్స్ ఇంజినీరింగ్ కళాశాల, శంషాబాద్ వర్ధమాన్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్లో కేటగిరీ–బీ ప్రవేశాల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు.నోటిఫికేషన్లు జారీ చేసినప్పటికీ, అర్హులైన విద్యార్థులకు దరఖాస్తులు సమర్పించేందుకు సముచిత అవకాశం కల్పించలేదని, నిర్దేశిత ప్రవేశ విధానాన్ని సక్రమంగా పాటించలేదని ఫిర్యాదుదారు ఆరోపించారు.తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శి సమర్పించిన నివేదిక ప్రకారం, రెండు కళాశాలలు 18.09.2021న మూడు పత్రికల్లో నోటిఫికేషన్లు జారీ చేసి, నిర్దేశిత మార్గదర్శకాలు, షెడ్యూల్ ప్రకారం ప్రవేశాల ప్రక్రియను పూర్తి చేశాయి. అయితే, ఫిర్యాదుదారు ఈ నివేదికను వ్యతిరేకిస్తూ తన ఆరోపణలకు మద్దతుగా పలు పత్రాలను సమర్పించారు.ఆరోపణలు నిజమైతే, ప్రకటించిన ప్రవేశ విధానానికి, వాస్తవ అమలుకు మధ్య వ్యత్యాసం ఏర్పడి, అర్హత కలిగిన ప్రతిభావంతులైన విద్యార్థుల విద్యా అవకాశాలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని కమిషన్ పేర్కొంది.అందువల్ల మానవ పరిరక్షణ చట్టం, 1993లోని సెక్షన్ 18 ప్రకారం, కేటగిరీ–బీ ప్రవేశాలకు సంబంధించిన మార్గదర్శకాలను కచ్చితంగా చేయాలని, ఎలాంటి ఏకపక్ష లేదా అనధికారిక విధానాలనుకుండా, పారదర్శకత, నిష్పక్షపాతత్వం, అర్హులైన అభ్యర్థులందరికీ సమాన అవకాశాలను నిర్ధారించాలని TSCHEకి కమిషన్ సిఫార్సు చేసింది.ఈ సిఫార్సుతో కేసులోరి చర్యలను కమిషన్ ముగిం చింది. ఉత్తర్వుల ప్రతితో పాటు ఫిర్యాదు ప్రతిని అవసరమైన చర్యల కోసం TSCHE కార్యదర్శికి పంపించాలని ఆదేశించింది.

# సోనియా, మల్లిఖార్జున ఖర్గేపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్

- వందేమాతరం గీతాన్ని అవమానించడం సిగ్గు చేటు
- భారతీయులు తలదించుకునే దుస్థితి
- స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని నింపిన గీతం వందేమాతరం
- వందేమాతరం చరిత్రను సోనియాగాంధీ తెలుసుకోవాలి
- దేశం మారితే సరిపోదు... దేశం విలువలు, సంస్కృతి, వేల ఏళ్ల చరిత్ర తెలిసి ఉండాలి
- ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదది... ఇటలీ నేషనల్ కాంగ్రెస్
- వందేమాతరం గీతాన్ని విని ఆనాడు బ్రిటీష్ భయపడింది
- వందేమాతరం పూర్తి గీతాన్ని చూసి కాంగ్రెస్ వణుకుతోంది
- కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలను దేశం నుండి తరిమికొట్టాలి
- నీట్ దోషులను అరెస్ట్ చేసి విచారణ జరుపుతున్నారు
- మళ్లీ నీట్ పరీక్ష నిర్వహించి ఫలితాలను కూడా వెల్లడించారు
- విద్యార్థుల్లో విపక్షాలు విష బీజాలు నింపాయి
- విపక్షాల మాటల్లోని అంతరార్థాన్ని గ్రహించాలని యువతను కోరుతున్నా
- వాస్తవాలను గ్రహించకపోతే విద్యార్థులు మోసపోతారు
- వందేమాతరాన్ని కాంగ్రెస్ అవమానించడంపై రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి
- బీజేపీ, బీఆర్ఎస్ ఎన్నటికీ ఒక్కటి కాదు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే
- గతంలో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేసి అధికారం పంచుకున్నాయి
- ఇప్పుడు కూడా రెండు పార్టీల



మధ్య లోపాయికారీ ఒప్పందం నడుస్తోంది


- అందుకే బీఆర్ఎస్ అవినీతి కేసులన్నీ అటకెక్కాయి
- సిట్ కు అప్పగించిన కేసులన్నీ సీఎం సిట్ అంటే సిట్ స్టాండ్ అంటే స్టాండ్ అంటున్నాయి
- బీఆర్ఎస్ అవినీతి కేసులు కాంగ్రెస్ కు ఏటీఎంలా మారాయి
- బీఆర్ఎస్ అవినీతి బయటకు వచ్చినప్పుడల్లా కాంగ్రెస్ నేతలకు మూటలు అందుతున్నాయి
- కాంగ్రెస్ కు మూటలు అప్పగించగానే బీఆర్ఎస్ అవినీతి కేసులన్నీ ఒక్కొక్కటిగా క్లోజ్ అవుతున్నాయి
- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అడ్రస్ లేకుండా పోయాయి
- ఆ రెండు పార్టీలను తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పే రోజులు రాబోతున్నాయి
- తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని కోరుకుంటున్నారు
- అప్పులు తీరి అభివృద్ధి జరగాలంటే బీజేపీ అధికారంలోకి రావాల్సిందే
- తెలంగాణలో సింగిల్ గా పోటీ చేసి అధికారంలోకి వస్తాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**తిరుపతి వెలుతురు ఆగస్టు 17:**

# టీజీ సేఫ్ కమిషనర్‌గా అవినాశ్ మహంతి బాధ్యతలు

**హైదరాబాద్, ఆగస్టు 17:**

తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ (టీజీ సేఫ్) కమిషనర్‌గా అవినాశ్ మహంతి సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆహారం, ఔషధాల నాణ్యత ప్రమాణాలను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆహార భద్రత , ఔషధ నియంత్రణ విభాగాలను విలీనం చేసి టీజీ సేఫ్‌ను ఏర్పాటు చేసింది.ఈ కొత్త విభాగానికి కమిషనర్‌గా అవినాశ్ మహంతి కొనసాగనున్నారు. రాష్ట్రంలో ఆహార భద్రత, ఔషధాల నాణ్యతపై మరింత సమర్థ



వంతమైన పర్యవేక్షణకు టీజీ సేఫ్ పనిచేయనుంది.

# మక్తల్ పట్టణంలో జిరాక్స్ సూరి అంత్యక్రియలకు హాజరైన మంత్రి వాకిటి శ్రీహరి



**మక్తల్ వెలుతురు ఆగస్టు 17:**

మక్తల్ లో సోమవారం రోజున గుండెపోటుతో మృతిచెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జిరాక్స్ సూరి అంత్యక్రియలకు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి గారు హాజరయ్యారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, సూరి మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు. సూరి మృతి పట్ల మంత్రి శ్రీహరి గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు. సూరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# "సామాజిక న్యాయానికి స్ఫూర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నేటి తరానికి రాజ్యాధికార చైతన్యం"

ఆగస్టు 18, 2026 మంగళవారం హైదరాబాద్ ట్యాంక్బండ్పై ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కానుంది. సుమారు 376 సంవత్సరాల క్రితం, 1650 ఆగస్టు 18న తెలంగాణ గడ్డపై ఒక మహోన్నత వ్యక్తిత్వం ఆవిర్భవించింది. ఆయనే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.

సామాన్య కుటుంబంలో జన్మించి, తన కాలంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను ప్రశ్నిస్తూ, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరుడిగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. పాపన్న కేవలం ఒక యుద్ధ వీరుడు కాదు. కోటలను జయించిన సైనిక నాయకుడిగా మాత్రమే ఆయనను చూడటం ఆయన చారిత్రక ప్రాధాన్యతను పరిమితం చేయడమే అవుతుంది. గోల్కొండ కోటను ఏలిన బహుజన చక్రవర్తిగా వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలను సమీకరించి, అప్పటి ఆధిపత్య వ్యవస్థలను సవాలు చేసిన ప్రజా నాయకుడిగా ఆయన తెలంగాణ ప్రజల జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచారు. ఆయన గాథలో ఆత్మగౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా భాగస్వామ్యం, అధికారంలో భాగస్వామ్యం వంటి విలువలు అంతర్లీనంగా కనిపిస్తాయి.

**పాపన్న నాటిన సామాజిక న్యాయ విత్తనం**

17వ శతాబ్దంలోనే సామాజికంగా వెనుకబడిన, అణగారిన వర్గాల ప్రజలను ఏకం చేసి తన పోరాటానికి పునాది వేసిన పాపన్న, అధికారం కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమై ఉండాల్సిన అవసరం లేదని తన కార్యాచరణ ద్వారా చాటిచెప్పిన ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారు.

**ఆయన పోరాటం మనకు ఒక గొప్ప సందేశాన్ని అందిస్తుంది:**

**మనిషికి గౌరవం ఉండాలి. అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడాలి.**

**అణగారిన వర్గాలకు అవకాశాలు కల్పించాలి.**

**అధికారంలో అందరికీ భాగస్వామ్యం ఉండాలి.**

అందుకే నేటికీ బహుజన సమాజానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒక చారిత్రక వీరుడు మాత్రమే కాదు; ఆత్మ గౌరవానికి ప్రతీక, సామాజిక న్యాయానికి స్ఫూర్తి, సమాన త్వానికి చిహ్నం.గోల్కొండతో సహా అనేక కోటలపై తన ప్రభావాన్ని స్థాపించిన పాపన్న సైనిక ప్రతిభతో పాటు తన కాలంలోని రాజకీయ వ్యవస్థలను సవాలు చేసిన నాయకుడిగా చరిత్రలో నిలిచారు. ఆయనతో అనుబంధం ఉన్న ఖిలాషాపూర్ కోటను చారిత్రక వారసత్వ కట్టడంగా అభివృద్ధి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టడం కూడా ఆయన చారిత్రక ప్రాధాన్యతకు నిదర్శనం. నేటి సామాజిక న్యాయానికి పాపన్న ఆలోచనలు ఎందుకు అవసరం? నేడు దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణలో సామాజిక న్యాయం గురించి విస్తృతమైన చర్చ జరుగుతోంది. రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు, ప్రజా సంఘాలు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, ప్రాతినిధ్యం, వెనుకబడిన వర్గాల అభివృద్ధి వంటి అంశాలను ప్రస్తావిస్తున్నాయి. అయితే సామాజిక న్యాయం కేవలం ఎన్నికల నినాదంగా మిగిలి పోకూడదు. సామాజిక న్యాయం అంటే ప్రతి కులానికి సమాన గౌరవం. సామాజిక న్యాయం అంటే అవకాశాల్లో సమానత్వం.సామాజిక న్యాయం అంటే అధికారంలో తగిన ప్రాతినిధ్యం. సామాజిక న్యాయం అంటే వనరులపై న్యాయమైన వాటా. సామాజిక న్యాయం అంటే అణగారి నవారికి ఆత్మగౌరవంతో జీవించే హక్కు. ఈ విలువలు విధానాల్లో, పరిపాలనలో, బడ్జెట్ కేటాయింపుల్లో, విద్యా–ఉద్యోగ అవకాశాల్లో, రాజకీయ ప్రాతినిధ్యంలో ప్రతిబింబించినప్పుడే సామాజిక న్యాయానికి నిజమైన అర్థం వస్తుంది.బహుజన సమాజం ఆత్మపరిశీలన చేసుకో వాల్సిన సమయంసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి ఒక గొప్ప సందేశాన్ని అందిస్తుంది. నిబద్ధత ఉంటే సాధించలేనిది లేదు. పట్టుదల ఉంటే మార్పు సాధ్యమే. ఐక్యత ఉంటే చరిత్రను మార్చగలం.ఆత్మగౌరవం ఉంటే అన్యాయాన్ని ప్రశ్నించగలం. పాపన్నలో ఉన్న నిబద్ధత, పట్టుదల, పోరాట స్ఫూర్తి, ఆత్మగౌరవం, అధికార భాగస్వామ్య ఆకాంక్షలను నేటి తరం అర్థం చేసుకోవాలి.

ఇది ఎవరినీ వ్యతిరేకించడానికి పిలుపు కాదు.

ఇది ఎవరిపైనా ద్వేషాన్ని పెంచడానికి పిలుపు కాదు.

ఇది ప్రజాస్వామ్య పద్ధతుల్లో సమాన హక్కులు, సమాన అవకాశాలు, సమాన ప్రాతినిధ్యం సాధించేందుకు చైతన్యమయ్యే పిలుపు.

**"మనం చేయకపోతే ఎవరు చేస్తారు? ఇప్పుడు కాకపోతే ఎప్పుడు చేస్తాం?"**

ఈ ప్రశ్నను ప్రతి బహుజన కుటుంబం, ప్రతి యువకుడు, ప్రతి విద్యార్థి, ప్రతి సామాజిక కార్యకర్త, ప్రతి ప్రజా ప్రతినిధి ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది.



**రాజ్యాధికారం అంటే బాధ్యత**

నేటి ప్రజాస్వామ్యంలో "రాజ్యాధికారం" అంటే కేవలం అధికార కుర్చీని పొందడం కాదు.ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడం, ప్రజల కోసం విధానాలు రూపొందించడం, పరిపాలనలో భాగస్వామ్యం కావడం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, ఆర్థిక మరియు రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలను సాధించడం — ఇవన్నీ ప్రజాస్వామ్య రాజ్యాధికారంలో భాగమే. అందువల్ల బహుజన సమాజం విద్యలో, ఉద్యోగాల్లో, వ్యాపారంలో, రాజకీయాల్లో, పరిపాలనలో, ఆర్థిక రంగంలో తన భాగస్వామ్యాన్ని పెంచుకోవాలి. రాబోయే తరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నేటి తరం నిర్ణయా త్మకంగా ముందుకు సాగాలి. రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ, ప్రజాస్వామ్య మార్గంలో చైతన్యంతో, సంఘటితంగా తమ హక్కులను సాధించుకోవాలి.

పాలకులకు ఒక విజ్ఞప్తి

సామాజిక న్యాయం గురించి మాట్లాడే ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి ప్రజా ప్రతినిధి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను ఒకసారి అధ్యయనం చేయాలి.ప్రజలకు ఇచ్చే హామీల్లో మాత్రమే కాకుండా, విధానాల్లో, బడ్జెట్ కేటాయింపుల్లో, విద్యా అవకాశాల్లో, ఉద్యోగాల్లో, రాజకీయ ప్రాతినిధ్యంలో, సంక్షేమ పథకాల అమలులో సామాజిక న్యాయం ప్రతిబింబించాలి.

ప్రధానమంత్రి అయినా, ముఖ్యమంత్రి అయినా, మంత్రి అయినా, ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా, ఎమ్మెల్సీ అయినా — పదవి ఎంత ఉన్నతమైనదైనా ప్రజల పట్ల బాధ్యత అంతకంటే ఉన్నతమైనది.

చరిత్ర ప్రతి పాలనను, ప్రతి నిర్ణయాన్ని, ప్రతి సామాజిక విధానాన్ని తనదైన రీతిలో అంచనా వేస్తుంది. అందువల్ల సామాజిక న్యాయం విషయంలో చిత్తశుద్ధి, పారదర్శకత, సమానత్వం, రాజ్యాంగబద్ధత అత్యవసరం.పాపన్న మార్గం — నేటి తరానికి మార్గదర్శకం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ను స్మరించుకోవడం అంటే కేవలం జయంతి వేడుకలు నిర్వహించడం కాదు. ఆయన ఆశయాలను అర్థం చేసుకోవాలి. ఆయన ఆత్మగౌరవాన్ని ఆచరణలో పెట్టాలి.

ఆయన ఐక్యతా స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలి.

సమాజంలోని అన్ని వర్గాలకు సమాన గౌరవం కల్పించాలి.ప్రజాస్వామ్య పద్ధతుల్లో సామాజిక న్యాయం కోసం కృషి చేయాలి.

సమాజంలో ఉన్న ప్రతి కులానికి సమన్యాయం దక్కాలి.

ప్రతి వర్గానికి సమాన గౌరవం దక్కాలి.ప్రతి అర్హుడికి సమాన అవకాశం దక్కాలి.ప్రజాస్వామ్యంలో ప్రతి వర్గానికి తగిన ప్రాతినిధ్యం దక్కాలి. ఇదే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ను స్మరించుకోవడానికి సరైన మార్గం. ఊరు వాడా పాపన్న జయంతి ఆగస్టు 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో, ప్రతి వాడలో ఘనంగా నిర్వహించాలి. ఆయన చరిత్రను యువతకు పరిచయం చేయాలి. విద్యార్థులకు ఆయన పోరాట స్ఫూర్తిని తెలియజేయాలి. సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం, ప్రజాస్వామ్యం వంటి విలువలపై చర్చలు నిర్వహించాలి.గౌడ్స్ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ, సమాజ హితం కోసం మనమందరం పునరంకితం కావాలి.ట్యాంక్బండ్పై ఆవిష్కృతం కానున్న ఈ చారిత్రక ఘట్టం కేవలం ఒక విగ్రహం లేదా ఒక స్మారక చిహ్నానికి సంబంధించిన కార్యక్రమంగా కాకుండా, సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం, ప్రజాస్వామ్య భాగస్వామ్యానికి కొత్త చైతన్యానికి ప్రతీకగా నిలవాలి. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన స్ఫూర్తి బాటలో నడుద్దాం.

- **అందరినీ నడిపిద్దాం!**
- **సమాజాన్ని సమానత్వం వైపు తీసుకెళ్దాం!**
- **సామాజిక న్యాయాన్ని సాధిద్దాం!**
- **రాబోయే తరాల భవిష్యత్తు కోసం పునరంకితం అవుదాం!**
- **ఆయనను స్మరించుకుందాం!**
- **ఆయన ఆశయాలను ఆచరిద్దాం!**
- **ఆయన చూపిన ఆత్మగౌరవ బాటలో ముందుకు సాగుదాం!**
- **జై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్!**
- **జై సామాజిక న్యాయం జై సమానత్వం!**

**రచయిత:**
**డా. బండి సాయన్న గౌడ్**
**రాష్ట్ర అధ్యక్షులు**
**గౌడ్స్ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా)**



# కల్లబొల్లి మాటలు మానుకో కేటీఆర్..

- **కళ్యాణలక్ష్మి అమలుపై అసత్య ఆరోపణలు సరికాదు**
- **మీరు చట్టం చేయనందువల్లే నేడు న్యాయపరమైన సమస్యలు**
- **యథావిధిగా పథకాలు అమల వుతాయి**
- **బీఆర్ఎస్ దుష్ప్రచారంపై ఇందిరా శోభన్ తీవ్ర ధ్వజం**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్నదుష్ప్రచారాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరా శోభన్ తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా 'కళ్యాణ లక్ష్మి ', 'షాదీ ముబారక్' పథకాల అమలుపై చేస్తున్న నిరాధారమైన ఆరోపణలు.. ఆయన దిగజారుడు రాజ కీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా పనిచేస్తుంటే, తమ ఉనికిని కాపాడుకు నేందుకు, ప్రజల దృష్టిని మళ్లించేందుకు కేటీఆర్ కల్లబొల్లి మాటలు చెబుతూ, కుట్రపూరితమైన తప్పుడు ప్రచారాలకు తెరతీస్తున్నారని ఆమె దుయ్యబట్టారు.గత తొమ్మిదిన్నరేళ్ల పాటు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బీఆర్ఎస్ నాయకులకు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు ఏమాత్రం లేదని ఇందిరాశోభన్ స్పష్టం చేశారు. కల్యాణ లక్ష్మి పథకం మీద నేడు అంత ప్రేమ ఒలక బోస్తున్న కేటీఆర్.. మీ తొమ్మిదిన్నరేళ్ల సుదీర్ఘ పాలనలో ఈ పథకానికి సంబంధించి కేవలం ఒక జీవో మాత్రమే తెచ్చారే తప్ప.. అసెంబ్లీలో చట్టం ఎందుకు చేయలేకపోయారో సమాధానం చెప్పే దమ్ము మీకు ఉందా అని ఆమె సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చట్టబద్ధతతో తీసుకొచ్చిన అభయ హస్తం, బంగారుతల్లి పథకాలను ఎందుకు రద్దు చేశారో సమాధానం చెప్పాలన్నారు. మీరు ఆనాడు కల్యాణలక్ష్మి పథకానికి చట్టబద్ధత కల్పించకపోవడం వల్లే నేడు హైకోర్టులో న్యాయపరమైన సమస్యలు తలెత్తితే.. అసలు ఆ పథకాలనే నిలిపివేస్తున్నారంటూ అబద్ధపు ప్రచారం చేయడమే కాకుండా, ధర్నాల పేరుతో రాజకీయ పబ్బం గడుపుకోవడం నిజంగా సిగ్గుచేటన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల కోసం నిరుపేద ఆడబిడ్డల తల్లిదండ్రులు పడిన కష్టాలు, కార్చిన కన్నీళ్లు తెలంగాణ సమాజం ఇంకా మర్చిపోలేదని ఇందిరా శోభన్ గుర్తుచేశారు. దొరల పాలనలో ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం ఇచ్చే చెక్కులు మంజూరు కావాలంటే స్థానిక ఎమ్మెల్యేల చుట్టూ, ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగిన పేదల వ్యథలు మీకు గుర్తులేవా కేటీఆర్ అని ఆమె ప్రశ్నించారు. అనేక సందర్భాల్లో లబ్ధిదారులకు పిల్లలు అయ్యాక కూడా చెక్కులు అందలేదని, ఖజానాలో నిధులు లేక చెల్లని చెక్కులు ఇచ్చిన దౌర్భాగ్య పరిస్థితి కూడా కేసీఆర్ పాలనలోనే జరిగిందన్న వాస్తవాన్ని తెలంగాణ ప్రజానీకం ఇంకా మరచిపోలేదని ఆమె విమర్శించారు. నేడు సీఎం రేవంత్ రెడ్డి దార్శనిక నాయకత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎటువంటి అవినీతి, దళారీ వ్యవస్థ లేకుండా, ఎవరి వద్దా చేయి చాచాల్సిన అవసరం లేకుండా లబ్ధిదారులకు సకాలంలో సాయం అందేలా పకడ్బందీగా వ్యవహరిస్తోందని ఇందిరా శోభన్ తెలిపారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగుతాయన్నారు. అటు..కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా అబద్ధాలతో కూడిన వ్యంగ్యాస్త్రాలు విసురుతూ దుష్ప్రచారం చేయడం తక్షణం మానుకోవాలని ఇందిరాశోభన్ హితవు పలికారు. బీఆర్ఎస్ పాలనాపరమైన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఈ విధంగా బురదజల్లుతున్నారని, ఇలాంటి కుట్రలను, కపట నాటకాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో కేటీఆర్ కు, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలే మరోసారి తగిన బుద్ధి చెబుతారని ఇందిరాశోభన్ హెచ్చరించారు.

## తెలంగాణ ఆహార భద్రతా యజ్ఞం...

# కాంగ్రెస్ చిరకాల స్వప్నానికి సాకారం: మీనాక్షి నటరాజన్

- **ఓటు హక్కును కాపాడుకోవడమంటే... పేదల ఆహార భద్రత, సంక్షేమ హక్కులను కాపాడుకోవడమే**
- **సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీలో ఇందిరాగాంధీ–సోనియ గాంధీ సంక్షేమ దార్శనికత 2028 ఎన్నికలే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పునర్నిర్మాణం**
- **బూత్ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయాలి...**
- **ఎస్ఐఆర్లో ఒక్క నిజమైన ఓటరు పేరు కూడా తొలగిపోకుండా చూడాలి**
- **కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్**

**భువనగిరి, వెలుతురు ఆగస్టు 17:**

పేదవాడి కడుపు నింపే ఆహారం... తలదాచుకునే ఇల్లు... అనారోగ్యం వస్తే ఆదుకునే వైద్యం... ప్రజాస్వామ్యంలో తన భవిష్యత్తును తానే నిర్ణయించుకునే ఓటు హక్కు — ఇవన్నీ విడివిడిగా చూసే అంశాలు కావని, సామాజిక న్యాయం అనే ఒకే సంకల్పానికి అవి భిన్న రూపాలని ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు.భువనగిరిలో సోమవారం జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆహార భద్రత, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా అనుస రిస్తున్న పేదల పక్షపాత రాజకీయ దృక్పథానికి కొనసా గింపని మీనాక్షి నటరాజన్ పేర్కొన్నారు. సమాజంలోని బల హీనవర్గాలకు ఆహారం, గృహం, వైద్యం, ప్రజాస్వామ్య హక్కులు అందాలన్న కాంగ్రెస్ చిరకాల ఆకాంక్ష తెలంగాణలో కార్యరూపం దాల్చుతోందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియలో కాంగ్రెస్ శ్రేణులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ముఖ్యంగా పేదలు, బలహీనవర్గాలకు చెందిన ఏ ఒక్క నిజమైన ఓటరు పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కోరారు. అవ సరమైన చోట అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షిం చాలని చెప్పారు. పేదవాడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటం కేవలం ఎన్నికలకు సంబంధించిన పని మాత్రమే కాదని ఆమె పేర్కొన్నారు. అతని ప్రజాస్వామ్య గౌరవాన్ని, సంక్షేమ రాజ్యంలో అతనికి దక్కాల్సిన హక్కులను కాపాడే విస్తృత బాధ్యతలో అది భాగమన్నారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా అర్హులకు అందుతున్న ప్రయోజనాలు నిరంతరాయంగా కొనసాగాలని స్పష్టం చేశారు.ఇందిరాగాంధీ 'గరీబీ హఠావో' నుంచి తెలంగాణ ఆహార భద్రత వరకు...ఆకలి, పేదరికంపై పోరాటం కాంగ్రెస్ రాజకీయ చరిత్రలో ఒక ప్రధాన అధ్యాయమని మీనాక్షి నటరాజన్ పేర్కొన్నారు. ఇందిరాగాంధీ ఇచ్చిన 'గరీబీ హఠావో' నినాదం కేవలం ఎన్నికల నినాదం కాదని, రాజకీయ ప్రజాస్వామ్యానికి ఆర్థిక, సామాజిక న్యాయం తోడవ్వాలన్న దృక్పథానికి ప్రతీక అని చెప్పారు.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆహార భద్రతా కార్యక్రమం ఆ దృక్పథానికే ఆధునిక కొనసాగింపని పేర్కొన్నారు. కేవలం ధాన్యం అందుబాటులో ఉంచడమే కాకుండా, పేద కుటుంబాలకు నాణ్యమైన ఆహారాన్ని గౌరవ ప్రదంగా అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ప్రస్తుతం ఫుడ్ సెక్యూరిటీ కార్డు లబ్ధిదా రులకు ప్రతి వ్యక్తికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. విస్తరించిన ఆహార భద్రతా వ్యవస్థ ద్వారా 1.06 కోట్లకు పైగా ఫుడ్ సెక్యూరిటీ కార్డుల పరిధిలో సుమారు 3.42 కోట్ల మంది ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సంగారెడ్డిలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సులభతరంగా, జవాబు దారీతనంతో తీర్చిదిద్దే మరో ముందడుగని చెప్పారు. సోనియాగాంధీ హక్కుల ఆధారిత సంక్షేమ దృక్పథానికి కొన సాగింపుసోనియాగాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ అనుస రించిన హక్కుల ఆధారిత సంక్షేమ విధానం కూడా తెలంగాణ ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రతిబింబిస్తోందని మీనాక్షి నటరాజన్ అన్నారు. యూపీఏ హయాంలో ఆహార భద్రతను కేవలం ప్రభుత్వ సంక్షేమ సహాయంగా కాకుండా ప్రజలకు హక్కుగా గుర్తించే దిశగా దేశం అడుగులు వేసిందని, జాతీయ ఆహార భద్రతా చట్టం ఆ ప్రయాణంలో చారిత్రక మైలురాయిగా నిలిచిందన్నారు.

**ఓటు హక్కు... సంక్షేమ హక్కు రెండింటినీ కాపాడాలి**

నిజమైన ఓటర్లను ఓటరు జాబితా నుంచి దూరం చేయడం వల్ల కలిగే పరిణామాలు కేవలం ఎన్నికలకే పరిమితం కావని మీనాక్షి నటరాజన్ హెచ్చరించారు. ఓటరు జాబితాలను పరిశీలించి, అవసరమైన ప్రక్రియలను పూర్తి చేసుకోవడంలో నిజమైన ఓటర్లకు సహకరించాలని సూచించారు. ఇందులో బూత్ స్థాయి BLA–2 కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని చెప్పారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో నిజమైన ఓటర్ల నమోదుకు, వారి ఓటు హక్కు పరిరక్షణకు అత్యుత్తమంగా పనిచేసే కార్యకర్తలను పార్టీ గుర్తించి ప్రోత్స హిస్తుందని తెలిపారు.



**2028 లక్ష్యంగా... మారుతున్న కాంగ్రెస్ రాజకీయ వ్యూహం**

2028 అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణలో కాంగ్రెస్ రాజకీయ, సంస్థాగత వ్యూహంలో కీలక మార్పులకు మీనాక్షి నటరాజన్ సంకేతాలిచ్చారు. ప్రాంతీయ పార్టీలతో రాజకీయ పోరాటానికే పార్టీ శక్తిని పరిమితం చేయకుండా, రానున్న రోజుల్లో బీజేపీతో ప్రత్యక్ష రాజకీయ, సిద్ధాంతపరమైన, సంస్థాగత పోరాటానికి కాంగ్రెస్ శ్రేణులను సిద్ధం చేయాలన్న దిశగా ఆమె వ్యాఖ్యలు సాగాయి. ఇందులో భాగంగా రెండు దిశల్లో పార్టీ ముందుకు సాగనుంది. సంప్రదాయంగా కాంగ్రెస్కు బలమైన ఉమ్మడి నల్లగొండ, మహబూబ్నగర్, ఖమ్మం జిల్లాలను తిరుగులేని సంస్థాగత కంచుకోటలుగా తీర్చిదిద్దడంతో పాటు, బీజేపీ విస్తరించేందుకు ప్రయత్నిస్తున్న ప్రాంతాల్లో కాంగ్రెస్ బలాన్ని పెంచాలన్నది వ్యూహంగా కనిపిస్తోంది.బలమైన బూత్ వ్యవస్థ, పక్కా ఓటరు జాబితాలు, సంక్షేమ పథకాల లబ్ధిదా రులతో నిరంతర సంబంధం — ఈ మూడు అంశాలు 2028 ఎన్నికల నాటికి పార్టీ సంస్థాగత పునాదిని మరింత బలోపేతం చేయనున్నాయని ఆమె వ్యాఖ్యలు స్పష్టం చేశాయి.

జిల్లా స్థాయిలో ప్రభుత్వ నామినేటెడ్ పదవులను భర్తీ చేసే సమయంలో పార్టీ కోసం దీర్ఘకాలంగా పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభించాలని పేర్కొన్నారు.మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల, మున్సిపల్ స్థాయి నాయకులు, అనుబంధ సంఘాల కార్యకర్తల్లో పార్టీ పట్ల నిరంతర నిబద్ధత చూపిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎస్ఐఆర్లో బూత్ స్థాయిలో సమర్థంగా పనిచేసి ఓటర్ల హక్కులను పరిరక్షించడంలో ప్రత్యేక ప్రతిభ చూపిన కార్యకర్తల సేవలను కూడా తదుపరి దశలో ప్రతి జిల్లాలో పార్టీ సంస్థాగత పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేపడతామని తెలిపారు. డీసీసీ కార్యవర్గాల నిర్మాణం, వాటి పనితీరును సమీక్షించడంతో పాటు మండలం నుంచి గ్రామపంచాయ తీ... అక్కడి నుంచి బూత్ వరకు పార్టీ వ్యవస్థను పటిష్ఠం చేయనున్నట్లు వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు పార్టీ సంస్థాగత వ్యవస్థకు మధ్య సమర్థవంతమైన సమన్వయం ఉండాలని ఆమె అభిప్రా యపడ్డారు. ఏఐసీసీ చొరవతో ప్రతి జిల్లాలో సీనియర్ నాయకులతో జిల్లా రాజకీయ వ్యవహారాల కమిటీలను ఏర్పాటు చేశామని చెప్పారు. రెండో విడత సమావేశాలను ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన జోనల్ స్థాయిలో నిర్వహిస్తు న్నామని, తాను, ఏఐసీసీ నేత సచిన్ సావంత్, పీసీసీ నాయకత్వం వివిధ జిల్లాల్లో జరుగుతున్న సమావేశాల్లో పాల్గొంటున్నామని మీనాక్షి నటరాజన్ తెలిపారు.

# ఇబ్రహీంపట్నంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరహారదీక్ష

- ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలి
- డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్




**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు 17:**

ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలో రాష్ట్ర పిలుపులో భాగంగా సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ఇ బ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో నిరాహార దీక్ష చేశారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కా ర్యదర్శి వెంకటేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్రప్రభు త్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ లో లక్షలాదిమంది ఉన్నత విద్యను అభ్యసించిన వారికి నిరుద్యోగ కోరల్లో చిక్కిన యువత భ విష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అవుతున్న నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైందన్నారు 2014 లో మోడీ సర్కార్ ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని 12 ఏండ్లు గడుతున్నప్పటికీ ఉద్యోగాలు కల్పించకుండా యువతను మోసం చేస్తున్నారు కేంద్ర మంత్రుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 10 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి.ఐటి రంగంలో వేలసంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని నెరవేర్చలేదుమేక్ ఇన్ ఇండియా పేరుతో ప్రజాధనాన్ని వృధా చేయడమే తప్ప కొత్త రిక్రూట్మెంట్ లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు కనిపిస్తామని అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు గడుస్తున్నా 62వేల ఉద్యోగాలనుమాత్రమే భర్తీ చేసిందన్నారు20వేల కానిస్టేబుల్ పోస్టులకు ఖాళీలు ఉంటే 7వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడంతో నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రాష్ట్రంలో ప్రతి సంవత్సరం అన్నిప్రభు త్వ శాఖలో సుమారు 9వేల మంది పదవి విరమణ పొందుతున్నారు. తెలంగాణలో 2లక్షల ఉ ద్యోగాలు ఖాళీగా ఉన్నాయి వాటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు లక్షల రూపాయలు ఖర్చుచేసి కోచింగ్ తీసుకుంటూ ఉద్యోగుల కోసం ఎదురుచూస్తున్న యువత ఆశలను కాంగ్రె స్ ప్రభుత్వం వమ్ము చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న11వేల కో ట్ల స్కాలర్ షిప్ లను విడుదల చేయాలి ఈనెల 20న నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాల ని సిపిఎం నిర్వహించే రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడిలో నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పా ల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్ కందుకూరి జగన్ జిల్లా కమిటీ సభ్యులు చాతళ్ల జంగయ్య బుగ్గ రాములు అం జయ్య రావుల జంగయ్య కిషన్ మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ నాయకులు విజయమ్మ ఇందిరా స్వప్న ఆనంద్ శంకర్, నర్సింహ చందు నాయక్ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు జంగయ్య గజ్జల మహేష్ లింగం ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వంశీ తరంగ్ శ్రీకాంత్ మణి బన్నీరాం చరణ్ పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా ప్రజావాణికి136 ఫిర్యాదులు

- ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదుల సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలి
- రంగారెడ్డి జిల్లారెవెన్యూ అధికారి శారదాదేవి

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు 17:**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కొంగర కలాన్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంల సోమవారం సమీకృత జిల్లాకార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 136 ఫిర్యాదులు అందాయి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లారెవెన్యూ అధికారి శారద దేవికి విన్నవిస్తూ అర్జీలు సమర్పిం చారు ఈసందర్భంగా డిఆర్ఓ శారద దేవి మాట్లాడుతూ ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కో సం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జి ల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు అర్జీలను పెండింగ్ లో పెట్టకుండాఎ ప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు రెవెన్యూ శాఖ60 ఇతర శాఖలు76మొత్తం దరఖస్తులు అందాయి ఈకార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅ ధికారులు కలెక్టరేట్ సూపరింటెండెంట్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## సింహపురి కాలనీలో
# ఘనంగా ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

**కుత్బుల్లాపూర్ (వెలుతురు) ఆగస్టు 17:**

బాచుపల్లిలోని సింహపురి కాలనీలో నిర్వహించిన ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా సాగింది. టోర్నమెంట్లో బాగంగా నిర్వహించిన ఫైనల్ మ్యాచ్కు నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫైనల్ మ్యాచ్లో విజయం సాధించిన విజేత జట్టుకు కొలన్ రాజశేఖర్ రెడ్డి ట్రోఫీని అందజేసి, క్రీడా కారులను అభినందించారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా ఆరోగ్య కరమైన జీవనశైలితో పాటు క్రమశిక్షణ,ఐక్యత, క్రీడా స్ఫూర్తిని పెంపొందించు కోవచ్చని ఆయన పేర్కొన్నారు.టోర్నమెంట్ను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలను ప్రోత్సహించాలని ఆకాంక్షించారు.




# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్లో 'ప్రజావాణి'

- ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత: ఎడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్
- మొత్తం 92 వినతులు స్వీకరణ

**మేడ్చల్ వెలుతురు ఆగస్టు 17:**



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో సోమవారం రోజున నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్ మరియు జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) మాలతి ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, ప్రజావాణిలో సమర్పించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, చట్టపరిధిలో త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదుల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ రోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు, దరఖాస్తుదారులు మొత్తం 92 అర్జీలను అధికారులకు సమర్పించారు. ఇందులో ప్రధానంగా రెవెన్యూ, భూసంబంధిత సమస్యలు, డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, పింఛన్లు, డ్రైనేజీ, రహదారులు, తాగునీటి సరఫరా వంటి పౌర సమస్యలు, ఆసరా పింఛన్లు మరియు ఇతర సంక్షేమ పథకాల పై దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలోని అన్ని శాఖల జిల్లా అధికారులు (డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్), కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరుట్ల గ్రామంలో కురుమ యువ చైతన్య సమితి నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా రావుల శేఖర్, ప్రధాన కార్యదర్శిగా మొర్రి శ్రీశైలం

**మంచాల వెలుతురు ఆగస్టు 17:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామం కురుమ సంఘం కార్యాలయంలో కురుమ సంఘం అధ్య క్షుడు రావుల భాష ఉపాధ్యక్షుడు చిందం యాదయ్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశా రు సమావేశం అనంతరం కురుమ యువచైతన్య సమితి నూతన కమిటీ ఏర్పాటు చేశారుఅ ధ్యక్షుడిగా రావుల శేఖర్ ఉపాధ్యక్షులుగా చెరుకు ఐలయ్య కోరే శ్రీను గొరిగే శ్రీకాంత్ చిందం బీ రప్ప ప్రధాన కార్యదర్శి మొర్రి శ్రీశైలం కార్యదర్శిలుగా కందాల రాజు బండకాడి స్వామి కోశాధికా రిగా బర్మాల వెంకటేష్ సహాయ కార్యదర్శులుగా చిందం లక్ష్మణ్ దాన్నే నరేష్ జోగిని శేఖర్ సోష ల్ మీడియా రావుల రజినీకాంత్ కోరే రజిని కందాలశరత్ చీరాల విష్ణు గొరిగే శ్రీకాంత్ రావుల సురేష్ సలహాదారులుగా కోరే సురేష్ కొండూరు శేఖర్ వస్పరి నర్సింహ చెరుకు లింగం చిందం మల్లేష్.నారి శ్రీశైలం రావుల రాజు చిందం వెంకటేష్ రావుల మహేష్ దొడ్డి జంగయ్య కొండె లిం గం లను సంఘం అధ్యక్షుడు రావుల బాషయ్య మరియు షెల్వోజీ చిందం యాదయ్య సమక్షం లో నూతన కమిటీని ఎన్నుకున్నారు కార్యక్రమంలో కులపెద్దలు యువకులు పాల్గొన్నారు.



# నాగుల పంచమి సందర్భంగా కంఠమహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

- ప్రత్యేక పూజలు చేసిన అంతటి రాజు గౌడ్, వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్, పల్లె శ్రీనివాస్ గౌడ్
- కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో వచ్చే సోమవారం నుండి యధావిధిగా అన్నదాన కార్యక్రమం ప్రారంభం
- శివస్వాముల గురుస్వామి లొంగరి యాదగిరి

**మంచాల వెలుతురు ఆగస్టు 17:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో నాగుల పంచమి సందర్భంగా శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో శివలింగానికి కంఠమహేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు చేసిన అంతటిరాజు గౌడ్ శివ స్వాముల గురుస్వామి లొంగరీ యాదగిరి వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ పల్లె శ్రీ నివాస్ గౌడ్ ఈ సందర్భంగా శివస్వాముల గురుస్వామి లొంగరి యాదగిరి మాట్లాడుతూ ప్రతి సోమవారం గౌడ సంఘం పెద్దలు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం చేసేవాళ్ళం కొన్ని అనివార్య కారణలవల్ల మూడు సోమవారాలు చేయలేక పోయాం వచ్చేసోమవారం నుండి య ధావిధిగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తాం అని అన్నారు వచ్చే సోమవారం అన్నదాన ప్రభువు అంతటి రాజుగౌడ్ సహకారంతో అన్నదాన కార్యక్రమం ఉంటుంది అని అన్నారు.



# 10 రోజులైనా స్పందించని రెవెన్యూ అధికారులు

- సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్

**కుత్బుల్లాపూర్ (వెలుతురు) ఆగస్టు 17:**

జగద్గిరిగుట్ట డివిజన్లో జరుగుతున్న భూకబ్జాలపైన అటు సిపిఐ నాయకులు మరియు ఇతర ప్రజా సంఘాల నాయకులు వినతిపత్రం ఇచ్చినప్పటికీ రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం దారుణమని ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి వాటిని కూల్చాల్సిందిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పత్రిక ప్రకటనలో తెలిపారు.వినతి పత్రం ఇచ్చినప్పుడు కూల్చివేస్తామని చెప్పి కూల్చివేయకుండా తాత్సారం చేయడం వల్ల కబ్జాదారులు తాత్కాలిక నిర్మాణాల నుండి శాశ్వత నిర్మాణాలుగా చేసుకుంటున్నారని గత కొద్ది రోజుల నుండి కుత్బుల్లాపూర్ మరియు జగద్గిరిగుట్ట ప్రాంతాలలో కబ్జాలు మరింత పెరిగి పోతున్నాయని గతంలో కూల్చిన స్థలంలో నేడు మళ్ళీ నిర్మాణాలు జరుగుతున్నాయని వీటన్నిటికీ కారణం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమేనని స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. జగద్గిరిగుట్ట ఆలయ స్థలంలో భూములను కాపాడుకోవడానికి సిపిఐ ఆధ్వర్యంలో అందరినీ ఏకం చేసి కార్యాచరణ ప్రకటిస్తామని దీనికి రెవెన్యూ అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు.



# ఉత్తమ ఉద్యోగి భరత్ కుమార్కు ఘన సన్మానం




**మేడ్చల్ వెలుతురు ఆగస్టు 17:**

మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా ఎక్సైజ్ శాఖలో విధులు నిర్వహిస్తున్న తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా కోశాధికారి శ్రీ బి. భరత్ కుమార్కు ఉత్తమ ఉద్యోగిగా అవార్డు లభించిన సందర్భంగా ఘనంగా సన్మానించారు.80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సమగ్ర జిల్లా కార్యాలయాల సముదాయం (IDOC), అంతాయిపల్లిలో మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ గారి చేతుల మీదుగా శ్రీ బి. భరత్ కుమార్ ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు. విధి నిర్వహణలో ఆయన చూపిన అంకితభావం, క్రమశిక్షణ మరియు విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ అవార్డు అందజేశారు.ఈ సందర్భంగా కూకట్పల్లిలోని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ భవన్లో ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మరియు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీ బి. రవి ప్రకాశ్ గారు శ్రీ బి. భరత్ కుమార్ను సన్మానించి అభినందించారు. ప్రజలకు మరియు ప్రభుత్వానికి బాధ్యతాయుతంగా సేవలందిస్తూ ఉత్తమ ఉద్యోగిగా గుర్తింపు పొందడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు శ్రీ కార్తీక్, కార్యదర్శి శ్రీ లింగాల అక్షయ్ కుమార్, సభ్యులు నాగరాజు, ఉమా మరియు సీనియర్ నాయకులు శ్రీ వెంకటేష్ గారు పాల్గొని శ్రీ బి. భరత్ కుమార్ను అభినందించారు. ఉత్తమ ఉద్యోగిగా అవార్డు పొందిన శ్రీ బి. భరత్ కుమార్ను పలువురు ఉద్యోగ సంఘ నాయకులు అభినందిస్తూ, ఆయన సేవలు ఇతర ఉద్యోగులకు స్ఫూర్తి దాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తోంది




- కాంగ్రెస్ వైఖరికి నిరసనగా బిఆర్ఎస్ ధర్నా

**శంకర్పల్లి, వెలుతురు ఆగస్టు 17 :**

పేద ప్రజల ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసాగా నిలిచిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయాలని చూస్తోందని ఆరోపిస్తూ మండల కార్యాలయం ముందు మాజీ ఎంపీపీ ధరమన్నగారి గోవర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు గండిచెర్ల గోవర్ధన్ రెడ్డిల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. హైకోర్టు ఇచ్చిన స్టేను సాకుగా చూపిస్తూ, ఈ సంక్షేమ పథకాలకు మంగళం పాడాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ పథకాలను కొనసాగించాలని ఎంపీడీవో, డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు తెలంగాణాలోని లక్షలాది పేద కుటుంబాలకు కొండంత అండగా నిలిచాయన్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకాలను ప్రవేశ పెట్టి విజయవంతంగా అమలు చేశారని గుర్తు చేశారు. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు కేసుల నెపంతో ఈ పథకాలను పూర్తిగా ఎత్తివేయాలని చూస్తోందని, ఈ ఆలోచనను పేద ప్రజలందరూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని హెచ్చరించారు. ప్రభుత్వం కోర్టులో సరైన వాదనలు వినిపించి పథకాలను కొనసాగించాల్సింది పోయి, దీన్ని ఒక సాకుగా వాడుకొని పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూడడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే తన మొండి వైఖరిని వీడాలని, కోర్టు స్టేను అధిగమించడానికి అవసరమైన అన్ని న్యాయపరమైన చర్యలు తీసుకొని పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. పేద ప్రజల పొట్టగొట్టే విధంగా ప్రభుత్వం ముందడుగు వేస్తే, రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పాలకులకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సభావత్ రాజునాయక్, మాజీ ఎంపీపీ చిన నర్సింలు, సర్పంచులు రాఘవేందర్రెడ్డి, ఎరుకలి శేఖర్, మాజీ కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, ఉప సర్పంచ్ సీతారాంమ్ రెడ్డి, మాజీ సర్పంచులు శ్రీధర్, నర్సింహరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రె డ్డి, శ్రీకాంత్, బీఆర్ఎస్వీ నాయకలు లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు వాసుదేవ్ కన్నా, ఉపేందర్ రెడ్డి, మన్నెలింగం, రాజండ్ల మహేందర్ రెడ్డి, వన్నెపాగ విజయ్ కుమార్, వేనురెడ్డి, రవీంద్ర రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజేష్ గౌడ్, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# మా ప్లాట్లకు దారి ఇవ్వండి


**శంకర్పల్లి, వెలుతురు ఆగస్టు 17 :**

తమ ప్లాట్లకు వెళ్లేందుకు కల్పించిన దారిని కొందరు వ్యక్తులు అక్రమంగా మూసివేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైల్వే ఉద్యోగులు, ప్లాట్ల యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితు ప్రకారం మున్సిపల్ పరిధిలోని రామాంత్పూర్ వార్డు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 47/P, 48/P, 77/P లలో 23ఎకరాల 30 గుంటలలో 285 ప్లాట్లను రైల్వే ఉద్యోగులం, మరికొంత మంది కలిసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నామన్నారు. వెంచర్ ప్రారంభం నుండి ప్లాట్లలోకి వెళ్లడానికి అధికారికంగా దారి ఉందని, అయితే గత కొంత కాలంగా కొందరు వ్యక్తులు ఆ దారిని మూసివేస్తూ, ప్లాట్ల యజమానులైన మమ్మల్ని లో అడ్డుకుంటున్నారని వాపోయారు. కష్టపడి కొనుక్కున్న ప్లాట్లకు దారి లేకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నామని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమై స్పందించి దారిని మూసివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**శంకర్పల్లి, వెలుతురు ఆగస్టు 17 :**

రైలు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఒక గుర్తు తెలియని వ్యక్తి మరణించిన సంఘటన శంకర్పల్లి రైల్వే స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వికారాబాద్ రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్పల్లి రైల్వే స్టేషన్లో ఉదయం 6గంటల 30 నిమిషాలకు పద్మావతి ఎక్స్ప్రెస్ రైలు ప్రమాదానికి గురై ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు, రైల్వే సిబ్బంది వెంటనే 108 అంబులెన్స్ ద్వారా అతడిని చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఇతనికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వికారాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ 7702629707కు సంప్రదించాలని రైల్వే పోలీసులు తెలిపారు.



# ఉత్తమ ఆరోగ్య మిత్రగా చత్రు నాయక్‌కు ప్రశంసా పత్రం

- **అందజేసిన సూర్యపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్**
- **అభిందించిన మాజీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

**చివ్వెంల, వెలుతురు ఆగస్టు 17 :**

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందిస్తూ విధుల్లో ప్రతిభ కనబరిచిన ఆరోగ్య మిత్ర చత్రు నాయక్‌ను టూరిజం మాజీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఆరోగ్య మిత్రగా ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా ఆయనను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత అవార్డులు, ప్రశంసలు అందుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ విభాగంలో ఆరోగ్య మిత్రగా విధులు నిర్వహిస్తున్న ధరావత్ చత్రు నాయక్ ఇటీవల నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఆరోగ్య మిత్రగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందల పవార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సోమవారం మండల పరిధిలోని మోదిన్‌పురం గ్రామ పర్యటనకు వచ్చిన మాజీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ డాక్టర్ సగరపు సునీత ప్రసాద్‌తో కలిసి చత్రు నాయక్‌ను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆరోగ్య మిత్రల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. రోగులకు పథకంపై అవగాహన కల్పించడంతో పాటు, అవసరమైన సేవలను సకాలంలో అందించేందుకు ఆరోగ్య మిత్రలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. చత్రు



నాయక్ తన విధులను అంకితభావంతో నిర్వహిస్తూ ఉత్తమ ఆరోగ్య మిత్రగా ప్రశంసా పత్రం పొందడం గ్రామానికి, మండలానికి గర్వ కారణమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ ఉత్తమమైన సేవలు అందించాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకోవాలని పటేల్ రమేష్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొని చత్రు నాయక్‌కు అభినందనలు తెలిపారు.


# శివాలయం నిర్మాణానికి భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల

**యాదగిరిగుట్ట, ఆగస్టు 17 వెలుతురు**

మైలార్ గూడెం గ్రామంలో నూతన శివాలయం , ఆంజనే0యస్వామి వారి ఆలయాల నిర్మాణానికి గ్రామస్తులు, గ్రామ పెద్దలు ముందుకు రావడం హర్షనీయమని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మండలం మైలార్ గూడెం గ్రామంలో ఆయన సోమవారం నూతన శివాలయం ఆంజనేయ స్వామి ఆలయం నిర్మాణానికి భూమి పూజ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన శివాలయం తో పాటు ఆంజనేయస్వామి ఆలయాన్ని నిర్మించేందుకు గ్రామస్తులు, గ్రామ పెద్దలు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. గ్రామంలో ఈ ఆలయాల నిర్మాణానికి అన్ని రకాలుగా తనవంతుగా సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఆంజనేయస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ప్రత్యేక హోమం, యజ్ఞం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ చైర్మన్ , కమిటీ సభ్యులు ఘనంగా పూలమాలలు శాలువాలతో సత్కరించారు. అనంతరం శివాలయం కమిటీ చైర్మన్ కాదూరి గణేష్ మాట్లాడుతూ నూతన శివాలయం నిర్మాణానికి గాను సుమారు 363 గజాల స్థలాన్ని కొనుగోలు చేశామని చెప్పారు. ఈ స్థలంలో దాదాపు 50 లక్షల రూపాయలతో శివాలయాన్ని అదేవిధంగా ఆంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మించనున్నామని వివరించారు . శివాలయం ఆంజనేయ స్వామి ఆలయాల నిర్మాణానికి గాను గ్రామస్తులు సంపూర్ణంగా సహకారం అందించాలని కోరారు . ఈ ఆలయాల నిర్మాణానికి ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తన వంతుగా అన్ని రకాల సహకారం అందిస్తానని హామీ ఇచ్చారని, ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. అనంతరం పెద్ద ఎత్తున హోమం, యజ్ఞాన్ని , ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు,



భక్తులకు అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కాదూరి గణేష్, కమిటీ ఉపాధ్యక్షులు, గ్రామ ఉపసర్పంచ్ బండి అశోక్, మదర్ డైరీ డైరెక్టర్ పుప్పాల నరసింహులు, వార్డు సభ్యులు రాపోలు సతీష్ రెడ్డి, గుండ్లపల్లి మధు, చిన్నం గణేష్, కాదూరి రాములు, గోపాల సత్తయ్య, నాతి నరసింహులు , గ్రామ నాయకులు కాదూరి కృష్ణ , కాదూరి అచ్చయ్య, గోపాల బిక్షపతి, గోపాల యాదగిరి, కాదూరి శ్రీశైలం , పసుల నరేష్, కాదూరి భాను చందు, బండి బాలసుందర్ , నూకల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దశదినకర్మకు హాజరైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 17:**

మండలం నీర్నేముల గ్రామానికి చెందిన ముత్యాల శివ దశదిన కర్మకు హజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన. ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయన తోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట వెలుతురు ఆగస్టు 17:**

బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న జన్మదిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బత్తుల వెంకటేశమును శాలువతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## జేఏసీ రాష్ట్ర కార్యదర్శిగా గర్దాస్ విక్రమ్

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 17:**

హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల జేఏసీ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకోబడిన ఇంద్రపాల నగర సర్పంచ్ గర్దాస్ విక్రమ్ కి నియామక పత్రాన్ని అందజేసిన తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షులు వి .శ్రీనివాస్ గౌడ్ మరియు సర్పంచ్ ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య కార్యక్రమంలో వివిధ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు సర్పంచులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# ప్రధాన రహదారిపై వారాంతపు సంతను తొలగించాలి

- **ఈరోజు ప్రజావాణిలో జీసీఎంసీ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం**
- **ట్రాఫిక్ సమస్యపై వినతిపత్రం సమర్పించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి**

**జీడిమెట్ల వెలుతురు ఆగస్టు 17 :**

సుచిత్ర–కుత్బుల్లాపూర్ ప్రధాన రహదారిలోని కృష్ణానగర్–జయరాంనగర్ ప్రాంతంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న వారాంతపు సంత కారణంగా తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని జీడిమెట్ల 132వ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సమస్యపై ఈరోజు ప్రజావాణిలో జీసీఎంసీ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన వీరారెడ్డి నరేందర్ రెడ్డి, ప్రధాన రహదారిపై నిర్వహిస్తున్న వారాంతపు సంతను తొలగించి, ప్రత్యామ్నాయ ప్రదేశాన్ని కేటాయించాలని కోరారు.ప్రతి ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సంత కారణంగా ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందన్నారు. వ్యాపారు లు, కొనుగోలుదారులు రహదారిని ఆక్రమించడంతో ద్విచక్ర వాహనాలు, కార్లు, భారీ వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్నాయని పేర్కొన్నారు.ముఖ్యంగా అంబులెన్స్‌లు, అత్యవస ర సేవల వాహనాలు సైతం ట్రాఫిక్‌లో చిక్కుకు నే పరిస్థితి ఏర్పడటం ఆందోళనకరమని వీరారెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ప్రజల భద్రత, సౌకర్యం, సురక్షిత రాకపోకలను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వారాంతపు సంత



నిర్వహణకు అనువైన ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించి, ఇకపై అక్కడే సంత నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాముడు యాదవ్, మహిళా నాయకురాలు ఇందిరా రెడ్డి పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై వారాంతపు సంతను తొలగించాలి

- **సోమవారం ప్రజావాణిలో జీసీఎంసీ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం**
- **ట్రాఫిక్ సమస్యపై వినతిపత్రం సమర్పించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్ వెలుతురు ఆగస్టు 17:**

సుచిత్ర నుంచి కుత్బుల్లాపూర్ ప్రధాన రహదారిలోని కృష్ణానగర్ నుంచి జయరాంనగర్ ప్రాంతంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న వారాంతపు సంత కారణంగా తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని జీడిమెట్ల 132వ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ సమస్యపై సోమవారం ప్రజావాణిలో జీసీఎంసీ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన వీరారెడ్డి నరేందర్ రెడ్డి, ప్రధాన రహదారిపై నిర్వహిస్తున్న వారాంతపు సంతను తొలగించి, ప్రత్యామ్నాయ ప్రదేశాన్ని కేటాయించాలని కోరారు.ప్రతి ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సంత కారణంగా ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందన్నారు. వ్యాపారులు, కొనుగోలు దారులు రహదారిని ఆక్రమించడంతో ద్విచక్ర వాహనాలు, కార్లు, భారీ వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా అంబులెన్స్‌లు, అత్యవసర సేవల వాహనాలు సైతం ట్రాఫిక్‌లో చిక్కుకునే పరిస్థితి ఏర్పడటం ఆందోళనకరమని వీరారెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ప్రజల భద్రత, సౌకర్యం, సురక్షిత రాకపోకలను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వారాంతపు సంత నిర్వహణకు అనువైన ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించి, ఇకపై అక్కడే సంత నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాముడు యాదవ్, మహిళా నాయకురాలు ఇందిరా రెడ్డి పాల్గొన్నారు.

# నాగదేవత దేవాలయాన్ని సందర్శించిన బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ వెలుతురు ఆగస్టు 17:**

నాగుల పంచమిని పురస్కరించుకొని సోమవారం 127 – రంగారెడ్డి నగర్ డివిజన్ గిరి నగర్ లోని నాగ దేవత ఆలయంలో నిర్వహించిన పూజ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై నాగ దేవతా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విజయ్ శేఖరగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు అమరేంద్ర చారి, భారతి,



సురేష్, మరియు సభ్యులు, నాయకులు క్రాంతి యాదవ్, జల్దా లక్ష్మీనాధ్, కార్తీక్ గౌడ్, ఓంకార్ రెడ్డి, సాయి, అల్లూ, రమ్మీ గౌడ్, ఉదయ్, సోనూ తదితరులు పాల్గొన్నారు.



## శివ కుటుంబానికి బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆర్థిక చేయూత

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 17:**

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ముత్యాల శివ మృతి చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. విషయం తెలుసుకున్న బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించి శివ కుటుంబానికి అండగా నిలిచారు. తమ వంతు సహాయంగా రూ.16,300 ఆర్థిక సహాయాన్ని శివ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ.. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. శివ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆపద సమయంలో మానవత్వంతో స్పందించి ఆర్థిక సహాయం అందించిన బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులను స్థానికులు అభినందించారు..

## మండల స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి ఎంపీడీవో సునీత

**నూతనకల్ ఆగస్టు 17(వెలుతురు):**

మండల స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి ఉంటుందని ప్రజావాణి నోడల్ ఆఫీసర్ ఎంపీడీవో సునీత తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని వివిధ లైన్ డిపార్ట్మెంట్ అధికారులు ప్రతి సోమవారం ఉదయం10 గంటలకు హాజరవుతారని ఏ శాఖకు సంబంధించిన సమస్యను అయినా ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగించుకోవాలని వారు కోరారు.ఎలాంటి సమస్య ఉన్న మండల స్థాయిలోనే పరిష్కరించుకునే విధంగా ప్రతి దరఖాస్తుదారునికి ఆన్లైన్ రసీదు ఇవ్వడం జరుగుతుంది.ఈ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కీ అందరు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణికి సంబందించి వచ్చిన దరఖాస్తులు 4 కూడా రెవిన్యూ శాఖకు సంబందించినవి రావటం జరిగింది.వాటిని సంబంధిత శాఖకు బదిలీ చేశాం. పిటిషనర్స్ కీ ఆన్లైన్ రసీదు కూడా ఇవ్వటం జరిగింది. ఈకార్యక్రమాన్ని పరిశీలించడానికి మండల ప్రత్యేక అధికారి ఎంఏ భారతి వచ్చి పరిశీలించారు. దరఖాస్తులు రాయలేని వారికీ హెల్ప్ డెస్క్ కల్పించాము,హెల్త్ డెస్క్,మంచినీటి సదుపాయాలు తదితర ఏర్పాట్లు కూడా చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి శ్రీనివాసరావు మరియు సంబంధిత మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.



# గంజాయి పై యుద్ధం,అవగానే ఆయుధం, అనే అంశంపై అవగాహన సదస్సులు

- **ప్రసంగిస్తున్న డాక్టర్ ఎన్. అశోక్**

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 17:**

వెల్లంకి గ్రామంలో నకరకంటి గణేష్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం మారకద్రవ్యాలు, మత్తు పదార్థాలు, గంజాయి, మందు, గుట్కా, సిగరెట్ పదార్థాలకు విద్యార్థులు, గ్రామ ప్రజలు దూరం ఉండాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్. సతీష్ మాట్లాడుతూ విద్యార్థులను చైతన్యపరిచి గ్రామ ప్రజలు చెడును అరికట్టాలని సూచించారు.అదే విధంగా సదస్సుకు అతిథిగా విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ మత్తు పదార్థాలు మానవ సంబంధాలను దెబ్బతీస్తాయని కుటుంబాలు కొంటుపడి దిక్కు



తోచకుండా కుటుంబాలను ఆగుతాయని మనుషులను మాయం చేస్తుందని. విద్యార్థులను ప్రజలను చైతన్యం చేస్తూ. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి పై ఉక్కు పాదం మోపాలని మత్తు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది, మత్తు పదార్థాలను ఆపాలని. కోరడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు చదువులలో గన్యాలకు చేరి వెల్లంకి వెలుగులు నింపాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈడెం శ్రీనివాసు రాధ మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి. సభాధ్యక్షులు ప్రధాన ఉపాధ్యాయులు సత్తిరెడ్డి. ఉపాధ్యాయుల బృందం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐటి పాముల పెద్దులు. వార్డ్ మెంబర్ గంజి భాస్కర్. గోధుమల సోమప్ప. ఎడ్ల సంజీవరెడ్డి. ఢిల్లీ ప్రమోదర రెడ్డి. తాటిపాముల స్వామి గౌడ్ పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి: ఎస్ఐ గోపాతి సతీష్

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 17:**

వెల్లంకి గ్రామంలో నకరకంటి గణేష్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం మారకద్రవ్యాలు, మత్తు పదార్థాలు, గంజాయి, మందు, గుట్కా, సిగరెట్ పదార్థాలకు విద్యార్థులు, గ్రామ ప్రజలు దూరం ఉండాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్. సతీష్ మాట్లాడుతూ విద్యార్థులను చైతన్యపరిచి గ్రామ ప్రజలు చెడును అరికట్టాలని సూచించారు. అదేవిధంగా సదస్సుకు అతిథిగా విశ్వ విద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ మత్తు పదార్థాలు మానవ సంబంధాలను దెబ్బతీస్తాయని



కుటుంబాలు కొంటుపడి దిక్కుతోచకుండా కుటుంబాలను ఆగుతాయని మనుషలను మాయం చేస్తుందని. విద్యార్థులను ప్రజలను చైతన్యం చేస్తూ. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి పై ఉక్కు పాదం మోపాలని మత్తు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. మత్తు పదార్థాలను ఆపాలని. కోరడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు చదువులలో గన్యాలకు చేరి వెల్లంకి వెలుగులు నింపాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈడెం శ్రీనివాసు,రాధ మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి. సభాధ్యక్షులు ప్రధాన ఉపాధ్యాయులు సత్తిరెడ్డి. ఉపాధ్యాయుల బృందం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐటి పాముల పెద్దులు. వార్డ్ మెంబర్ గంజి భాస్కర్, గోధుమల సోమప్ప ,ఎడ్ల సంజీవరెడ్డి, ఢిల్లీ ప్రమోదర రెడ్డి, తాటిపాముల స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారణ్యపురి, బాలాజీనగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- **మున్సిపల్ సాధారణ నిధులతో డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు శ్రీకారం**
- **కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులకు వేగంగా శ్రీకారం చుడుతున్నాం: నగర మేయర్ కొలగాని శ్రీనివాస్.**

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 17:**

నగరపాలక సంస్థ 3వ డివిజన్ విద్యారణ్య పురిలో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు శంకుస్థాపన చేశారు. కాలనీల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అనంతరం 23వ డివిజన్ బాలాజీ నగర్ లో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నామని, నాణ్యతా ప్రమాణాలతో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.నగర అభివృద్ధిలో భాగంగా ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుధ్యం, డ్రైనేజీ సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతు



న్నామని మేయర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు, 3వ డివిజన్ కార్పొరేటర్ సాదినేని లావణ్య మునిందర్, 23వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి రాజ్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, 21వ డివిజన్ కార్పొరేటర్ వరాల నర్సింగం, మున్సిపల్ అధికారులు, నాయకులు, కాలనీవాసులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జహీరాబాద్‌లో బీజేపీ నూతన జిల్లా పదాధికారులకు ఘన సన్మానం

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 17:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఆలయాల దర్శనం కోసం సోమవారం విచ్చేసిన బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, ఇటీవల నియమితులైన సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా, ఓబీసీ మోర్చా నూతన పదాధికారులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు అనిత స్వామి, జిల్లా కార్యదర్శులు మంజుల కౌలాస్, శోభారాణి, జిల్లా అధికార ప్రతినిధి ఉమారాణి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి హెచ్. రాజ్‌కుమార్, జిల్లా కోశాధికారి మారయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు శివరాజ్‌లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.అనంతరం గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ, నూతనంగా బాధ్యతలు చేపట్టిన



పదాధికారులు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా మహిళలు, ఓబీసీల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పనిచేయాలని పిలుపు నిచ్చారు.ప్రజా సమస్యలపై చురుకుగా స్పందిస్తూ పార్టీ కార్యక్రమాలను గ్రామ, మండల, పట్టణ స్థాయిలో విస్తృతంగా నిర్వహించాలని ఆమె సూచించారు. నూతన పదాధికారుల నియామకంతో పార్టీకి మరింత బలం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్, టౌన్-2 అధ్యక్షుడు రమేష్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరుణ కౌలాస్, అక్షయ్ దేశ్‌పాండే, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నాగేశ్వర మందిర ప్రారంభ మహోత్సవం

- **ముఖ్య అతిధిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్, శాంతి ఫౌండేషన్ చైర్మన్ సిద్దు రావణ్...**

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 17:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని కాసింపూర్ గ్రామంలో నూతన శ్రీ శ్రీ శ్రీ నాగేశ్వర మందిర ప్రారంభ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీ శ్రీ మానసాదేవి మందిరం సమీపంలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్, శాంతి ఫౌండేషన్ చైర్మన్ సిద్దు రావణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సిద్దు రావణ్ మాట్లాడుతూ.. శ్రావణ మాసంలో జరుపుకునే నాగుల పంచమి ప్రకృతిని, భూమిలోని జీవశక్తిని గౌరవించే పండుగ అన్నారు. క్షమ, సమతుల్యతను పాటిస్తూ కోపం, అహంకారం వంటి ప్రతికూల ఆలోచనలను విడనాడాలని పండుగ సందేశం ఇస్తుందని పేర్కొన్నారు. పూజలో పాలు శాంతికి, బెల్లం మధురత్వానికి, కొబ్బరికాయ స్వచ్ఛతకు ప్రతీకలని తెలిపారు.అనంతరం



గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథి సిద్దు రావణ్‌ను గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భీమ్ ఆర్మీ నాయకులు బాలరాజు, నరసింహ, ధనరాజ్, రాహుల్, రవీందర్, అశోక్, శ్రీనివాస్, సదానంద్, శ్రీకాంత్, సుభాష్, గోపాల్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ బెల్ట్‌షాపులకు వేలం నిర్వహించాలి

- **అధికారుల జేబులు నింపుతున్న నిబంధనలతో రాష్ట్ర ఆదాయానికి భారీ నష్టం...**
- **జహీరాబాద్‌లోనే 350కుపైగా బెల్ట్‌షాపులు కొనసాగుతున్నాయంటూ ఆరోపణ...**
- **జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి. రాములు...**

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 17:**

రాష్ట్రంలో అక్రమంగా కొనసాగుతున్న బెల్ట్‌షాపులకు అధికారికంగా వేలం నిర్వహించి లైసెన్సులు మంజూరు చేయాలని జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి. రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బెల్ట్‌షాపులు నిర్వహించరాదని ముఖ్యమంత్రి స్పష్టంగా ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని ఆరోపించారు.ఒక్క జహీరాబాద్ నియోజకవర్గంలోనే 350కుపైగా బెల్ట్‌షాపులు కొనసాగుతున్నాయని, అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తూ ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే నామ మాత్రపు చర్యలు తీసుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా 35 వేలకు పైగా బెల్ట్‌షాపులు ఉన్నట్లు పేర్కొంటూ, వాటిపై నియంత్రణ లేకపోవడం వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయ నష్టం జరుగుతోందన్నారు. మద్యపానాన్ని పూర్తిగా నిషేధించే పరిస్థితి లేనప్పుడు, అక్రమంగా కొనసాగుతున్న బెల్షాప ులను వేలం ద్వారా అధికారిక పరిధిలోకి తీసుకువచ్చి లైసెన్సులు మంజూరు చేస్తే ప్రభుత్వ ఆదాయం పెరగడంతో పాటు




కొంతమేర ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని రాములు సూచించారు. ప్రస్తుతం పాఠశాలలు, దేవాలయాలు, జనావాసాల సమీపంలోనూ బెల్ట్‌షాపులు కొనసాగుతున్నాయని, దీనివల్ల మద్యం ప్రజలకు మరింత చేరువవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బెల్ట్‌షాపుల ద్వారా వచ్చే అదనపు ఆదాయాన్ని ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమీక్షించి, అక్రమ బెల్ట్‌షాప ులపై స్పష్టమైన విధానం రూపొందించి, వేలం నిర్వహించే దిశగా నిర్ణయం తీసుకోవాలని పి. రాములు డిమాండ్ చేశారు.

# హుజురాబాద్ నియోజకవర్గంలో బీజేపీ బీఎల్ఏ-2ల సమావేశం

- **ఎస్ఐఆర్ ఫేజ్-2పై దిశా నిర్దేశం చేసిన జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం**

**హుజురాబాద్ వెలుతురు ఆగస్టు 17:**

హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో ఎస్ఐఆర్ (ఎస్ఐఆర్ ) ఫేజ్-2కి సంబంధించి బీఎల్ఏ-2ల తో సోమవారం రోజున బిజెపి ముఖ్య సమావేశం నిర్వహించింది.. ఈ సమావేశానికి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం ముఖ్య అతిథిగా విచ్చేసి ఓటర్ల జాబితా పునర్వ్యవస్థీకరణ ప్రక్రియపై, ఫేజ్ 2 పై చేపట్టాల్సిన పనులపై దిశానిర్దేశం చేశారు.. అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటర్ల జాబితాలో చేర్చడం ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయడంపై రాష్ట్ర నాయకులు ఆంటోనీ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలోజిల్లా ఇన్‌చార్జ్ హరి బాబుఎస్ఐఆర్ నియోజకవర్గ బీఎల్ఏ-1 పుప్పాల రఘుఎస్ఐఆర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సీహెచ్. నరసింహ రాజు,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు నిర్మలా దేవి, నాయకులు ఎర్రవెల్లి సంపత్ రావు, ఎస్ఐఆర్ నియోజకవర్గ టోలీ మెంబర్



వోడ్నాల వేణు,మండల అధ్యక్షులు కొలకని రాజు, దొంతరవేని రమేష్, తూర్పటి రాజు, పారుపెల్లి కొండాల్ రెడ్డి, ర్యాకం శ్రీనివాస్, బత్తిని నరేష్, బైరెడ్డి వెంకటరమణారెడ్డి వీరితో పాటు పలువురు మండల పదాధికారులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కేరళ రాష్ట్రానికి చెందిన ఉపాధ్యాయుడి సస్పెండ్ ను ఎత్తేయాలి: తపస్

**మెదక్ టౌన్ వెలుతురు ఆగస్టు 17:**

కేరళ రాష్ట్రానికి చెందిన ఉపాధ్యాయుడు గురు ప్రసాద్ పై అకారణంగా విధించిన సస్పెన్షన్ ను ఎత్తివేయాలని( ABRSM సూచన మేరకు) తపస్ మెదక్ జిల్లా శాఖ పక్షాన గౌరవ డిఆర్ఓ శ్రీ అంబదాస్ రాజేశ్వర్ గారికి మెమోరాండం సమర్పించడం జరిగింది. స్వాతంత్ర సమరయోధులకు సంబంధించినటువంటి క్విజ్ పోటీ లో వీరసావర్కర్ కు సంబంధించిన ప్రశ్న అడిగినందుకు అకారణంగా కేరళ ప్రభుత్వం గురు ప్రసాద్ గారిని సస్పెండ్ చేయడం జరిగింది. ఆ సస్పెన్షన్ను వెంటనే ఎత్తివేసి వారిని విధుల్లోకి తీసుకోవాల్సిందిగా తపస్ మెదక్ జిల్లా డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా అధ్యక్షులు జిడ్డి ఎల్లం, ప్రధాన కార్యదర్శి జాల సిద్దు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్, బండి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# వనస్థలిపురంలో టి.క్యూ బ్యూటీ యూనిసెక్స్ సెలూన్ ప్రారంభం

**వనస్థలిపురం, వెలుతురు ఆగస్టు 17:**

ఎఫ్‌సీఐ కాలనీలోని వనస్థలిపురంలో టి.క్యూ బ్యూటీ యూనిసెక్స్ సెలూన్ను ఘనంగా ప్రారంభించారు. మెన్స్, ఉమెన్స్ కోసం ఆధునిక బ్యూటీ, గ్రూమింగ్ సేవలను అందించేందుకు ఈ యూనిసెక్స్ సెలూన్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సెలూన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆదిల్ మాట్లాడుతూ, పురుషులు, మహిళలకు నాణ్యమైన సేవలను అందిం చడంతో పాటు ఆధునిక సదుపాయాలతో టి.క్యూ బ్యూటీ యూనిసెక్స్ సెలూన్‌ను అందుబాటులోకి తీసుకొ



చ్చినట్లు తెలిపారు. స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండేలా మెరుగైన సేవలు, నూతన బ్యూటీ ట్రెండ్స్‌కు సౌకర్యాలు కల్పిస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు , శ్రేయో భిలాషులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# కల్యాణ లక్ష్మి పథకాలను రద్దు చేసే కుట్రను అడ్డుకోవాలి

- **జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు**

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 17:**

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆరోపించారు. సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ఆర్థిక భరోసాకు ప్రతీకగా నిలిచిన ఈ పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన కల్యాణ లక్ష్మి ఆర్థిక సహాయాన్ని రూ.51 వేల నుంచి రూ.1,00,116కు పెంచిందని మాణిక్‌రావు గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో సాయం అందడం లేదని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, లబ్ధిదారులకు ఆర్థిక సహాయం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.హైకోర్టు వ్యవహారంలో ప్రభుత్వం నాలుగుసార్లు గడువు ఇచ్చినా కౌంటర్ దాఖలు చేయకపోవడంపై ఎమ్మెల్యే ప్రశ్నలు



సంధించారు. పేదల సంక్షేమ పథకాలను రాజకీయ కక్షతో నిర్వీర్యం చేయకుండా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని కోరారు. నిరసనలో బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వందేమాతరాన్ని అవమానించిన కాంగ్రెస్ నేతల వైఖరిపై కరీంనగర్‌లో బీజేవైఎం నిరసన

- **కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ దేశ ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్**

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 17:**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా దేశ అత్యున్నత జాతీయ గేయమైన 'వందే మాతరం' ఆలాపన వేళ కాంగ్రెస్ అగ్రనేతలు ప్రదర్శించిన నిర్లక్ష్యం, గేయం పట్ల అవలంబించిన అవమానకర వైఖరిపై కరీంనగర్ బిజేవైఎం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. సోమవారం రోజున కరీంనగర్ కోర్టు చౌరస్తాలో భారతీయ జనతా యువ మోర్చా కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వందేమాతరం సంపూర్ణ ఆలాపన జరుగుతున్న సమయంలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులు అత్యంత బాధ్యతారహితంగా వ్యవహరించారని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సంగ నరేష్ తీవ్రంగా మండిపడ్డారు. జాతీయ గేయం



పట్ల కనీస గౌరవం ప్రదర్శించకపోగా, ఇతరులతో మాట్లాడుతూ ఆలాపనకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించడం దేశ ప్రజల మనోభావాలను తీవ్రంగా గాయపరిచిందని ఆయన ధ్వజమెత్తారు.

ఈ నిరసన కార్యక్రమంలో బీజేవైఎం కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశభక్తిని చాటాల్సిన పవిత్ర వేదికపైనే జాతీయ గేయానికి అవమానం జరగడం క్షమించరాని నేరమని వారు ఆరోపించారు. దేశ స్వాతంత్ర్య పోరా టంలో అగ్రగణ్యమైన స్థానం ఉన్న వందేమా తరం గేయాన్ని అవమానించిన కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వెంటనే దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిజేవైయం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి,బిజెపి జిల్లా నాయకులు గుజ్జ శ్రీనివాస్ రావు,బిజేవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముని గంటి కుమార్,ST మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ నాయక్, ST మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, ఎడవెల్లి శశిధర్ రెడ్డి,నక్క ప్రమోద్,గుర్రం వెంకటేశ్ గౌడ్,ఆకుల మనోహర్, సతీష్,తాడూరి కిరణ్,సుదమల్ల నాగరాజు ,రమేష్ యాదవ్,రాసబక్తుల వినయ్, గడ్డం సందీప్, కార్తిక్, శ్రీకర్, నవీన్, గణేష్ బిజేవైయం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట బిఎంఎస్ ఆందోళన...

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 17:**

కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం భారతీయ మజ్దూర్ సంఘ్ (బి.ఎం.ఎస్.) ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరైన కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బి.ఎం.ఎస్. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పప్పుల సురేష్ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల భవిష్య నిధి-95 (ఇ.పి.ఎఫ్.-95) కనీస పెన్షన్‌ను రూపాయలు వెయ్యి నుండి 7,500కు పెంచాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల జీవోను సవరించి కనీస వేతనం 25,000 కల్పించాలని డిమాండ్ చేశారు. బీడీ



కార్మికులకు జీవన భృతి 4,000 కల్పించి, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఉద్యోగుల భవిష్య నిధి (ఇ.పి.ఎఫ్.) వేతన పరిమితిని 15 వేల నుంచి 30 వేలకు పెంచాలని, అలాగే ఉద్యోగుల రాజ్య బీమా (ఇ.ఎస్.ఐ.) వేతన పరిమితిని 21 వేల నుంచి 42 వేలకు పెంచాలని అన్నారు. వీధి వ్యాపా రులపై మున్సిపల్ అధికారుల వేధింపులను అరికట్టాలని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి వీధి వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ఈ డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో బి.ఎం.ఎస్. ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి.ఎం.ఎస్. జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, జిల్లా కార్యదర్శి తౌర్తి శ్రీనివాస్, రేణికుంట శంకర్, నక్క అరుణ్, నోముల ప్రసాద్, విష్ణు ఆకుల తిరుపతి, మురళి, రవి, కుమార్ శ్యామల, సునీత తదితరులు పాల్గొన్నారు.

# కేరళ రాష్ట్రంలో క్విజ్ లో సావర్కర్ గురించి ప్రశ్న అడిగిన ఉపాధ్యాయుని సస్పెండ్ చేయడం అన్యాయం

- **తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**

స్వాతంత్ర్య వీర్ వినాయక్ దామోదర్ సావర్కర్‌కు సంబంధించిన ప్రశ్న అడిగినందుకు ఉపాధ్యాయుడు శ్రీ గురు ప్రసాద్ సస్పెన్షన్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలి. అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక మహాసంఘ్ దేశవ్యాప్తంగా సుమారు 14 లక్షల మంది ఉపాధ్యాయుల జాతీయ సంఘం. విద్య అనేది కేవలం జ్ఞానార్జన కోసం మాత్రమే కాకుండా, జ్ఞానబోధ (జాతీయ స్పృహ), జాతీయ (చరిత్ర/లక్షణం), సాంస్కృతిక ఆత్మగౌరవం మరియు కర్తవ్యబోధను పెంపొందించే ప్రధాన సాధనమని మేము దృఢంగా నమ్ముతున్నాము. కేరళలోని కాసర్‌గోడ్ జిల్లా కుంబ్లా సబ్–డిస్ట్రిక్ట్‌లో నిర్వహించిన పాఠశాల స్థాయి సోషల్ సైన్స్ ఫ్రీడమ్ క్విజ్‌లో స్వాతంత్ర్య వీర్ వినాయక్ దామోదర్ సావర్కర్‌కు సంబంధించిన ప్రశ్న అడగడం వల్ల, ప్రశ్నల రూపకల్పనతో సంబంధం ఉన్న ఉపాధ్యాయుడు శ్రీ గురు ప్రసాద్‌ను సస్పెండ్ చేసిన సంఘటన దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ వర్గంలో తీవ్ర ఆందోళన కలిగించింది. మహాసంఘ్ ఈ చర్యను తీవ్ర పదజాలంతో ఖండిస్తోంది.స్వాతంత్ర్య వీర్ వినాయక్ దామోదర్ సావర్కర్ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ముఖ్యమైన చారిత్రక వ్యక్తిత్వం. ఆయన విప్లవ జీవితం, బ్రిటిష్ ప్రభుత్వం విధించిన కఠినమైన శిక్షలు మరియు అండమాన్ సెల్యులర్ జైలులో ఆయన కారాగారవాసం చారిత్రక అధ్యయనంలో సహజమైన భాగం. ఆయన ఆలోచనలతో ఏకీభవించవచ్చు లేదా విభేదించవచ్చు; అయినప్పటికీ, సావర్కర్‌పై ప్రశ్న అడగడం నేరమూ కాదు, క్రమశిక్షణా రాహిత్యమూ కాదు మరియు ఏ రాజకీయ సిద్ధాంత ప్రచారమూ కాదు. ప్రశ్నేమైనా వాస్తవిక లేదా భాషా పరమైన లోపం ఉంటే దానిని సవరించవచ్చు; దీనికోసం ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయడం తగినది మరియు అనుపాతమైన చర్య కాదు. భారత స్వాతంత్ర్య ఉద్యమం ఏ ఒక్క రాజకీయ పార్టీ లేదా సిద్ధాంతానికి చెందినది కాదు. గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సర్దార్ పటేల్, లోకమాన్య తిలక్, శ్రీ అరవిందో, సావర్కర్ మరియు లెక్కలేనన్ని అజ్ఞాత దేశభక్తుల త్యాగం మరియు బలిదానం ద్వారా దీని జాతీయ గాథ నిర్మించబడింది. విద్యార్థులకు స్వాతంత్ర్య ఉద్యమ వివిధ ధారలు మరియు ప్రముఖ వ్యక్తిత్వాల సమగ్ర అధ్యయనాన్ని అందించడం విద్య యొక్క బాధ్యత. ఈ ప్రకరణంలో మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే, ప్రశ్నపత్రాన్ని సంబంధిత సబ్–డిస్ట్రిక్ట్ విద్యాధికారి ఆమోదం పొందిన తర్వాతే వివిధ పాఠశాలలకు పంపిణీ చేసినట్లయితే, ఏదైనా లోపానికి కేవలం ప్రశ్నలు తయారు చేసిన ఉపాధ్యాయుడిని మాత్రమే బాధ్యుడిగా చేయడం సముచితం కాదు. ప్రశ్నల తయారీ, మూలం, పరిశీలన మరియు ఆమోదం ప్రక్రియ అంతటిపై నిష్పక్షపాత విచారణ జరగాలి. ఏదైనా వాస్తవిక లోపం ఉంటే దానిని సరిదిద్దవచ్చు మరియు సంబంధిత ఉపాధ్యాయుడు మరియు అధికారుల నుండి వివరణ కోరవచ్చు. విచారణ పూర్తి కాకముందే సస్పెన్షన్ వంటి కఠినమైన చర్యలు ఉపాధ్యాయ వర్గంలో భయం మరియు స్వీయ–సెన్సార్‌షిప్ వాతావరణాన్ని సృష్టిస్తాయి. ఒక చారిత్రక వ్యక్తిత్వానికి సంబంధించిన ప్రశ్నను కేంద్రంగా చేసుకుని ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయడం స్పష్టమైన సైద్ధాంతిక మరియు రాజకీయ నిర్ణయం గా ఉంది.దీనిని అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక మహాసంఘ్ తీవ్రంగా ఖండిస్తోంది. విద్యను రాజకీయ ఒత్తిడి లేదా రాజకీయ లాభం కోసం ఒక సాధనంగా మలచకూడదు. ఉపాధ్యాయుడి బాధ్యత విద్యార్థులను ఏ ప్రత్యేక సిద్ధాంతం వైపు నడిపించడం కాకుండా, వారిని ప్రశ్నలు అడగడానికి, తర్కించడానికి, ఆధారాలను పరిశీలించడానికి మరియు వివిధ దృక్పథాలను అర్థం చేసుకోవడానికి సమర్థులుగా తీర్చిదిద్దడం. నిర్భయ పౌరుల నిర్మాణానికి నిర్భయ ఉపాధ్యాయులు అవసరం. స్వతంత్ర భారతదేశంలో వివిధ ప్రభుత్వాలు మరియు రాజకీయ సిద్ధాంతాల ద్వారా సావర్కర్‌ను పబ్లిక్ లైఫ్‌లో చారిత్రక వ్యక్తిత్వంగా గుర్తించడం జరిగిందనేది కూడా ఆలోచించదగ్గ విషయమే. పోర్ట్ బ్లెయిర్ విమానాశ్రయానికి వీర్ సావర్కర్ పేరు పెట్టారు, మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఆయన గౌరవార్థం పోస్టల్ స్టాంపును విడుదల చేశారు అలాగే పార్లమెంట్ భవనంలో ఆయన చిత్రం ప్రతిష్టించబడింది. ఇటువంటి స్థితిలో పాఠశాల క్విజ్‌లో సావర్కర్ పేరు రావడం తీవ్రమైన విద్యాపరమైన నేరం ఎలా అయింది అనేది ఆలోచించవలసిన ప్రశ్న. ప్రముఖ వ్యక్తిత్వాలు మరియు చారిత్రక సంఘటనలను చరిత్ర నుండి తొలగించే బదులు వాస్తవాలు, ఆధారాలు మరియు



చారిత్రక సందర్భం ఆధారంగ బోధించాలని మా స్పష్టమైన అభిప్రాయం. చరిత్రను రాజకీయ కోణంలో చూడకూడదు మరియు విద్యను సైద్ధాంతిక ఒత్తిడి నుండి విముక్తంగా ఉంచాలి. అందువల్ల, అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక మహాసంఘ్ ఈ అంశాన్ని తీసుకుని, శ్రీ గురు ప్రసాద్ సస్పెన్షన్‌ను తక్షణమే మరియు బేషరతుగా ఉపసంహరించుకోవాలని మరియు ఆయనను గౌరవ ప్రదంగా సర్వీసులో పునరుద్ధరించాలని కేరళ ప్రభుత్వాన్ని కోరవలసిందిగా అభ్యర్థిస్తున్నాము. అలాగే, ఈ వ్యవహారం మొత్తంపైన నిష్పక్షపాత విచారణ జరిగేలా చూసి, ఉపాధ్యాయుల విద్యా స్వాతంత్ర్యం, భావప్రకటన స్వాతంత్ర్యం మరియు గౌరవాన్ని పరిరక్షణ చేయాలి.

# 34 సంవత్సరాలుగా విభిన్న సేవా కార్యక్రమాలు

- **గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ (4 టైమ్స్), రచయిత, సోషల్ వర్కర్, పర్యావరణవేత్త, విభిన్న పాత్రాభినయ కళాకారులు, 400 పాత్రల నటుడు డా,, పెండెం కృష్ణ కుమార్**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**

గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ (4 టైమ్స్), రచయిత, సోషల్ వర్కర్, పర్యావరణవేత్త, విభిన్న పాత్రాభినయ కళాకారులు, 400 పాత్రల నటుడు డా,, పెండెం కృష్ణ కుమార్ పుట్టినరోజు సందర్భంగా నాగోల్ లోని గవర్నమెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సరస్వతి దేవి, శ్రీనివాస రామానుజన్, సర్వేపల్లి రాధాకృష్ణ, కొండా లక్ష్మణ్ బాపూజీ, జయ శంకర్, అంబేద్కర్, సావిత్రిబాయి పూలే మరియు జాతీయ నాయకుల చిత్రపటం లు గాంధీ, సర్దార్ వల్ల బాయ్ పటేల్, భగత్ సింగ్, పింగళి వెంకయ్య చిత్ర పటాలు, వాటర్ క్యాన్, మెడికల్ కిట్, పెద్ద గోడ గడియారం, ఆట వస్తువులు, ఇండియా, వరల్డ్, తెలంగాణ మ్యాప్ లను మొదలు వస్తువులను పాఠశాలకు అందించడంతోపాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు క్లాత్ బ్యాగ్ లను అందజేయడం జరిగింది. గత 34 సంవత్సరాలుగా సేవలందిస్తున్న డా,, పెండెం కృష్ణ కుమార్ సుమారు 400 స్కూళ్లలో అవసరం అయ్యే బెంచిలు, కుర్చీలు, జాతి నాయకులు చిత్రపటాలు వాటర్ క్యాన్ లాంగ్ జంప్ సామాగ్రి ఇంకా ఉపయోగపడే సామాగ్రిని అందించారు. చెవిటి, మూగ, బ్లైండ్, వికలాంగుల స్కూల్లో వారికి వస్తువులు చాక్పీస్ క్యాండిల్స్ మిషన్లు, బ్రెయిలీ స్లేట్స్, స్టిక్స్ అవసరమగు వస్తువులు, తయారు చేసే ముడి పదార్థాలను అందించి వారి పురోగతికి ఎంతో కృషి చేశారు. అదేవిధంగా పర్యావరణం కొరకు ప్రభుత్వం కంటే ముందే 40 మైక్రాన్స్ కన్నా



ఉన్నా ప్లాస్టిక్ బ్యాగ్ వాడవద్దని చేతి సంచి తో బజార్ కి వెళ్ళాలని సుమారు లక్ష సంచులు పైగా పంచారు. మెడికల్ క్యాంపులు రక్తదాన శిబిరాలు, చలివేంద్రాలు, అన్నదానాలు, విద్యార్థిని విద్యార్థులు అవగాహన కొరకు నటించిన పాత్రలు, నోట్స్ , నాణేలు ,స్టాంపులు, పురాతన వస్తువుల ఉచిత ప్రదర్శన ఇవ్వడం భారతీయ సంస్కృతిని వెలికి తీయడంలో తన పాత్ర ఎంతగానో ఉంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మీ దేవి, ఇంచార్జీ సుధాకర్, పిచ్చి రెడ్డి, శ్రీదేవి, మాధవి లత, జయప్రద, పద్మ, శివయ్య, బషీర్ కాన్, మాధవి, శంకర్ పిటి , మమతా అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్

- **ఆపదలో ఆదుకునే సేవ స్ఫూర్తి సమ్మిగౌడ్**
- **పాస్టర్ జీవన్, ఎన్టీఆర్ నగర్ ప్రజలు**

**కేసముద్రం వెలుతురు ఆగస్టు 17:**

ప్రజల కష్టాల్లో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పార్టీ మండల అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు ఎన్టీఆర్ నగర్‌కు చెందిన సోమారపు సామెల్ మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ పరామర్శించారు.మృతుడి భార్య ముత్తమ్మ, కుమారుడు యాకుబ్‌ను పరామర్శించి కుటుంబ పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం 50 కిలోల బియ్యంతో పాటు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు.మండల అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. పేదలు, నిరుపేదలు, ఆపదలో ఉన్న కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో ముందుండి సహాయం చేయడం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ స్థాపకుడిగా తన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజా సేవకు ప్రాధాన్యతనిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగి స్తామని అన్నారు.కష్టకాలంలో కుటుం



బానికి అండగా నిలిచిన సమ్మయ్య గౌడ్‌ను పాస్టర్ జీవన్‌తో పాటు ఎన్టీఆర్ నగర్ ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ వల్లందాస్ ఉమా రవి, కాంగ్రెస్ నాయకులు చిట్ల సంపత్, కీర్తి సురేందర్, మాసాడి శ్రీనివాస్, అజ్మీర రమేష్, పోలపల్లి వెంకటరెడ్డి, కత్తెరశాల శ్రీనివాస్, ఎన్నమాల మహేందర్, పాస్టర్ జీవన్, రమేష్ నాయక్, సోష్కండ్ల సుభాష్ రెడ్డి, పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా స్థాయిలో

# ముసాయిదా ఓటరు జాబితా విడుదల

- **సెప్టెంబర్ 16లోగా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, మార్పులు, సవరణలకు దరఖాస్తు చేసుకోవాలి**

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఆగస్టు 17:**

రంగారెడ్డి జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా 17–08–2026న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి తెలిపారు.ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు, ఇతర వివరాలను ప్రతి అర్హత కలిగిన ఓటరు పరిశీలించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. ఓటరు జాబితాలో పేరు లేకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా లేదా మార్పులు, సవరణలు అవసరమైనా సెప్టెంబర్ 16, 2026లోగా సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి నిర్ణీత విధానంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

**జిల్లాలో 24,12,652 మంది ఓటర్లు**

17–08–2026 నాటికి జిల్లాలోని సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాల ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం మొత్తం 24,12,652 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 12,12,381 మంది పురుషులు, 12,00,062 మంది మహిళలు, 209 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు.


**నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు:**

- **48–ఇబ్రహీంపట్నం: 2,59,317**
- **49–ఎల్.బి. నగర్: 3,37,919**
- **50–మహేశ్వరం: 3,39,306**
- **51–రాజేంద్రనగర్: 3,88,278**
- **52–శేరిలింగంపల్లి: 4,43,544**
- **53–చేవెళ్ల: 2,18,274**
- **83–కల్వకుర్తి: 2,16,890**
- **84–షాద్‌నగర్: 2,09,124**

జిల్లాలో అత్యధికంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 4,43,544 మంది ఓటర్లు ఉండగా, ఆ తరువాత రాజేంద్రనగర్‌లో 3,88,278 మంది, మహేశ్వరంలో 3,39,306 మంది ఓటర్లు ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

**ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు పరిశీలించుకోవాలి**

అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు



Electors as on 17.08.2026

| AC No. | AC Name | Male | Female | Third Gender | Tota |
| --- | --- | --- | --- | --- | --- |
| 48 | Ibrahimpatnam | 129464 | 129835 | 18 | 25931 |
| 49 | Lal Bahadur Nagar | 169718 | 168135 | 66 | 33791 |
| 50 | Maheswaram | 168622 | 170654 | 30 | 33930 |
| 51 | Rajendranagar | 195556 | 192706 | 14 | 38827 |
| 52 | Serilingampally | 226448 | 217030 | 66 | 44354 |
| 53 | Chevella | 108833 | 109438 | 3 | 21827 |
| 83 | Kalwakurthy | 109734 | 107153 | 3 | 21689 |
| 84 | Shadnagar | 104006 | 105111 | 7 | 20912 |
| Total | | 1212381 | 1200062 | 209 | 24126 |

జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, అనర్హుల పేర్లు లేకుండా పారదర్శకమైన, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించడమే లక్ష్యంగా SIR ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు సి. నారాయణ రెడ్డి తెలిపారు.

ముసాయిదా జాబితాలో పేరు లేని అర్హత కలిగిన వ్యక్తులు, అలాగే ఓటరు వివరాల్లో మార్పులు లేదా సవరణలు కోరుకునే వారు నిర్ణీత గడువులోగా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు లేదా సవరణలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ముసాయిదా ఓటరు జాబితాపై అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి తుది ఓటరు జాబితా రూపొందిస్తామని జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు, వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ఆయన కోరారు.

# వైదేహి నగర్‌లో ఘనంగా 'థియా సెలూన్' ప్రారంభం

**ఎల్బీనగర్ వెలుతురు ఆగస్టు 17:**

బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన 'థియా సెలూన్' ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ సామ రంగారెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై థియా సెలూన్‌ను ప్రారంభించారు. థియా సెలూన్‌లో స్కిన్, హెయిర్, నెయిల్స్, మేకప్, సెమీ–పర్మనెంట్ మేకప్, టాటూ తదితర బ్యూటీ సేవలను అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆధునిక సదుపాయాలతో యూనిసెక్స్ సెలూన్‌గా అందుబాటులోకి వచ్చిన థియా సెలూన్ ద్వారా వైదేహి నగర్ పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని అతిథులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ఆధునిక అవసరాలకు అనుగుణంగా కొత్త వ్యాపార సంస్థలు ప్రారంభించడం అభినందనీయమని, థియా



సెలూన్ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెలూన్ యజమానులు అమూల్య రాజశేఖర్ రెడ్డి, మేక లోకేష్ గౌడ్, మేరెడ్డి మేఘన మధుకర్ రెడ్డి, వైదేహి నగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, వనస్థలిపురం డివిజన్ మాజీ అధ్యక్షులు నూతి శ్రీనివాస్, డివిజన్ ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు సురేష్ కుమార్తో పాటు నాయకులు చిన్న యాదవ్, కిషోర్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్‌కు పిలుపు!

# ట్యాంక్‌బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**

బహుజన చక్రవర్తి, గోల్కొండను పరిపాలించిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై నిర్వహించనున్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను వినాయకనగర్, ఓల్డ్ సఫిల్‌గూడ గౌడ సంఘం సభ్యులు ఆవిష్కరించారు.ఆగస్టు 18న సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పైసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు, సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ పెద్ద సంఖ్యలో గ్రామాల నుంచి బహుజనులు, గౌడ సంఘాల ప్రతినిధులు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపు



నిచ్చారు. ఈ కార్యక్రమంలో బాషా గౌడ్, నందం గౌడ్, పోచయ్య గౌడ్, నరసింహ గౌడ్, బాలేష్ గౌడ్, కృష్ణమూర్తి గౌడ్, విష్ణుమూర్తి గౌడ్, కృష్ణ గౌడ్, శేఖర్ గౌడ్, శశి గౌడ్, జగన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాములు గౌడ్, నరసింహ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్నవిగ్రహా ఆవిష్కరణ సభను విజయవంతం చేయండి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**

మంగళవారం రోజు సాయంత్రం 4 గంటలకు నగరం నడిబొడ్డున సచివాలయం ఎదురుగా జరగబోయే సర్దార్ సర్వాయి పాపన్న 376 వ జయంతి రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా సర్దార్ సర్వాయి పాపన్న కాస్య విగ్రహ ఆవిష్కరణ సభను విజయవంతం చేయాలని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట్ర వ్యవస్థపాక అధ్యక్షులు జక్కే వీరాస్వామి గౌడ్ పిలుపు నిచ్చారు. సోమవారం రోజున హైదరాబాద్లోని రాష్ట్ర కార్యాలయంలో విగ్రహ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడుతు గత 25 ఏళ్లుగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం నగరం నడిబొడ్డున హుస్సేన్ సాగర్ తీరంలో కాస్య విగ్రహం ప్రతిష్టిచాలని వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తేనే ప్రభుత్వం పాలకులకు గుర్తించి నేటికి పాపన్న విగ్రహం నెలకొల్పటం హర్షనియమని రాబోయే రోజుల్లో కుడా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పలు సమస్యలు సాదించుకోవాలని వీరస్వామి గౌడ్ అన్నారు. ఈ సభలో కుడా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు గీత వృత్తి దారుల సమస్యలపై స్పందిస్తారనే నమ్మకం ఉందని ఆశభావం వ్యక్తం చేసారు గత మూడు సంవత్సరాలు గా గీత వృత్తిదారుల ఎక్సగ్రెషియా పెండింగ్ లో ఉందని ఈ సభలో విడుదల చేయాలని అలాగే జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని అలాగే 50ఏళ్ళు నిండిన గీత వృత్తి దారులకు పెన్షన్ మంజూరు చేయాలని చెట్టు మీది కెళ్ళి పడ్డ గీత వృత్తి దారులకు సదరం సటిఫికెట్ సులభ తరం చేసి 10వేల ఎక్సగ్రెషియా ను 2లక్షలకు పెంచాలని 5 లక్షలది 6లక్షలు చేయాలని చనిపోయిన కుటుంబాలకు 5లక్షలు ఇచ్చేది 10లక్షలకు పెంచాలని గతంలో చెట్టుమిది కెళ్లి పడ్డావారికి తక్షణ సహాయం క్రింద 10వేలు చనిపోతే 25వేలు కార్పొరేషన్ ద్వారా ఇచ్చేదని ఆది



తిరిగి పునరుద్దరించాలని వీరస్వామి గౌడ్ అన్నారు ఈయొక్క విగ్రహావిష్కరణ సభకు ముఖ్యఅతిధులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాజీ మంత్రులు ఏమ్మెల్యే లు ఎంపీలు వస్తున్నారని ఈ సభను విజయవంతం చేయాలని వీరస్వామి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రవికుమార్ గౌడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రేజిడెంట్ పల్సం సోమన్న గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ రాష్ట్ర కోశాధికారి రెగటి నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.

# సేవా రత్న పురస్కారంతో వసంత లక్ష్మికి ఘన సత్కారం

హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 17:

స్వర మాధురి సాహితీ సాంస్కృతిక సంస్థ 10వ వార్షికోత్సవం, 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన 'స్వర నృత్య వేడుక' చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గాన సభ మెయిన్ హాల్‌లో ఘనంగా జరిగింది.సంగీత కళారత్నం, గాన ముగ్ధిక, ప్రముఖ గాయనీమణి సాయి పావని, స్వర మాధురి సాహితీ సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలిగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ తొలి శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి చేతుల మీదుగా పలువురికి సేవా రత్న పురస్కారాలు అందజేశారు. శ్రీ సాయి కృప మ్యూజిక్, డాన్స్ అండ్ హాబీ స్కూల్ డైరెక్టర్, వోకల్ ఆర్టిస్ట్ వసంత లక్ష్మి ని సేవా రత్న పురస్కారంతో ఘనంగా సత్కరించారు. కళారంగంలో ఆమె అందిస్తున్న సేవలను నిర్వాహకులు అభినందించారు. అనంతరం శ్రీ సాయి కృప మ్యూజిక్, డాన్స్ అండ్ హాబీ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నిర్వాహకులు పురస్కారాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పలువురు కళాకారులు, సాహితీవేత్తలు,



సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ – గౌడ జాతి గర్వకారణం, బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీక

**రచన: వీరమళ్ళ కార్తీక్ గౌడ్**

**తెలంగాణ గడ్డపై పుట్టిన అనేకమంది వీరుల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ది ఒక ప్రత్యేకమైన స్థానం. సాధారణ కుటుంబంలో జన్మించి, తన స్వశక్తితో ఎదిగి, అన్యాయాన్ని ఎదిరించి, ప్రజల కోసం పోరాడి, కోటలను నిర్మించి, కోటలను జయించి, ఒక బలమైన రాజ్యాన్ని నిర్మించేందుకు ప్రయత్నించిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. ఆయన చరిత్ర కేవలం గౌడ జాతి చరిత్ర మాత్రమే కాదు.. తెలంగాణలోని బహుజనుల ఆత్మగౌరవం, పోరాట స్ఫూర్తి, ఐక్యతకు ప్రతీకగా నిలిచిన చరిత్ర. 1650 ఆగస్టు 18న ప్రస్తుత జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్‌లో పాపన్న జన్మించినట్లు పలు చారిత్రక వర్ణనలు పేర్కొంటున్నాయి. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన పాపన్నను తల్లి సర్వమ్మ పెంచింది. సాధారణ జీవితం నుంచి వచ్చిన ఆయన తన చుట్టూ ఉన్న సామాజిక, ఆర్థిక పరిస్థితులను దగ్గరగా చూశారు. ప్రజలపై జరుగుతున్న దోపిడీ, పెత్తందారుల ఆధిపత్యం, పేదల కష్టాలు ఆయనలో తిరుగుబాటు స్ఫూర్తిని పెంచాయి.**

### గౌడ జాతి నుంచి ఎదిగిన వీరుడు

గౌడ జాతిలో జన్మించిన పాపన్న గౌడ్ తన పుట్టుకను పరిమితిగా భావించలేదు. కులవృత్తి చేసుకుంటూ సాధారణ జీవితం గడిపే స్థాయి నుంచి ప్రారంభమైన ఆయన ప్రయాణం ఒక రాజ్య నిర్మాణం దిశగా సాగింది. అందుకే సర్వాయి పాపన్న గౌడ్ పేరు గౌడ జాతికి గర్వ కారణంగా నిలిచింది.

అయితే పాపన్న గొప్పతనాన్ని కేవలం ఆయన గౌడ జాతిలో పుట్టాడనే కారణంతో మాత్రమే చూడటం ఆయన చరిత్రకు న్యాయం చేయదు. ఆయన ప్రత్యేకత ఏమిటంటే వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలను ఒకచోట చేర్చి, వారిని తన పోరాటంలో భాగస్వాములను చేయడం.

చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్లు, దూదేకుల పీరు, కొత్వాల్ మీర్ సాహెబ్ వంటి వివిధ వర్గాలకు చెందిన వ్యక్తులు ఆయనకు సహచరులుగా ఉన్నారని చారిత్రక కథనాలు పేర్కొంటున్నాయి.

### అన్ని వర్గాలను కలుపుకున్న సైన్యం

ఆ కాలంలో అధికారం కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమై ఉన్న పరిస్థితుల్లో, పాపన్న తన పోరాటాన్ని ఒకే కులానికి పరిమితం చేయలేదు. శ్రమజీవులు, వెనుకబడిన వర్గాలు, అణగారిన ప్రజలు, వివిధ వృత్తులకు చెందిన యువకులను సమీకరించి తన సైనిక శక్తిని పెంచుకున్నాడు.

అందుకే పాపన్న సైన్యం గురించి చెప్పేటప్పుడు "ఒక కులం సైన్యం కాదు.. అనేక కులాలు, వృత్తులు, సామాజిక వర్గాలు కలిసి నిలిచిన ప్రజా సైన్యం" అనే భావన ప్రత్యేకంగా గుర్తుకు వస్తుంది.

చిన్న బృందంతో ప్రారంభమైన ఆయన పోరాటం క్రమంగా పెద్ద సైనిక శక్తిగా ఎదిగింది. గెరిల్లా యుద్ధ పద్ధతులను ఉపయోగిస్తూ శత్రువులపై ఆకస్మిక దాడులు చేయడం, కోటలను వ్యూహాత్మకంగా ఉపయోగించుకోవడం, కొండ ప్రాంతాలను రక్షణ స్థావరాలుగా మార్చుకోవడం ఆయన యుద్ధ వ్యూహంలో ముఖ్యమైన అంశాలుగా చారిత్రక కథనాలు చెబుతున్నాయి.

### ఖిలాషాపూర్ నుంచి కోటల రాజ్య నిర్మాణం

పాపన్న జీవితంలో ఖిలాషాపూర్కు ప్రత్యేకమైన స్థానం ఉంది. అదే ఆయన జన్మస్థలం, అదే ఆయన పోరాటానికి ఒక ముఖ్యమైన కేంద్రంగా నిలిచింది. ఖిలాషాపూర్‌ను కేంద్రంగా చేసుకుని తన శక్తిని పెంచుకున్న పాపన్న తరువాత సర్వాయిపేటను తన రాజ్య విస్తరణకు ముఖ్యమైన కేంద్రంగా చేసుకున్నట్లు చారిత్రక వర్ణనలు పేర్కొంటున్నాయి.

సర్వాయిపేటలో కోటను నిర్మించి అక్కడి నుంచి తన రాజ్య విస్తరణకు పునాది వేశాడు. అనంతరం తాటికొండలో బలమైన కోటను నిర్మించాడు. తాటికొండ కోట వ్యూహాత్మకంగా ఎత్తైన ప్రాంతంలో ఉండటం, దానికి బలమైన రక్షణ వ్యవస్థ ఉండటం పాపన్న సైనిక ఆలోచనా విధానాన్ని తెలియజేస్తుంది.

తర్వాత షాపూర్ ప్రాంతంలో కూడా బలమైన కోట నిర్మాణం చేపట్టినట్లు చారిత్రక ఆధారాలు, పరిశోధనా కథనాలు పేర్కొంటున్నాయి. ఈ కోటలన్నీ కేవలం నివాసాల కోసం నిర్మించినవి కావు. అవి రక్షణ, సైనిక శిక్షణ, రాజ్య పరిపాలన, శత్రువులను ఎదుర్కొనే వ్యూహాత్మక కేంద్రాలుగా ఉపయోగపడేలా నిర్మించబడ్డాయి.

### ఒక్కో కోటను జయిస్తూ విస్తరించిన రాజ్యం

పాపన్న గౌడ్ తన పోరాటాన్ని ఒక ప్రాంతానికి పరిమితం చేయలేదు. తాటికొండ, కొలనుపాక, భువనగిరి, చేర్యాల, హుస్నాబాద్, హుజూరాబాద్ తదితర ప్రాంతాల్లో తన ప్రభావాన్ని విస్తరించినట్లు వివిధ చారిత్రక వర్ణనలు చెబుతున్నాయి. ఆయన కోటలను నిర్మించడమే కాకుండా, అప్పటికే ఉన్న కొన్ని కోటలు మరియు వ్యూహాత్మక ప్రాంతాలను తనఆధీనంలోకి తీసుకున్నాడు.

కోట కట్టడం ఒక ఎత్తుగడ అయితే.. కోటను జయించడం ఒక యుద్ధ నైపుణ్యం.

కానీ కోటలను వరుసగా నిర్మించి, జయించి, వాటిని రాజ్య రక్షణకు ఉపయోగించడం ఒక గొప్ప నాయకత్వ వ్యూహం.

అందుకే పాపన్న గౌడ్‌ను కేవలం యోధుడిగా కాకుండా, కోటల నిర్మాణం మరియు సైనిక వ్యూహాన్ని అర్థం చేసుకున్న నాయకుడిగా కూడా చూడాలి.

### గోల్కొండపై పాపన్న పతాకం

పాపన్న గౌడ్ పోరాటంలో అత్యంత ప్రస్తావించబడే ఘట్టాల్లో గోల్కొండ కోటపై దాడి ఒకటి. గోల్కొండ వంటి శక్తివంతమైన కోటపై దాడి చేసి తన ఆధిపత్యాన్ని చాటుకోవడం ఆయన సైనిక ధైర్యానికి నిదర్శనంగా చారిత్రక కథనాల్లో నిలిచింది. గోల్కొండపై ఆయన సాధించిన విజయానికి సంబంధించిన కాలం, వివరాల్లో వేర్వేరు వర్ణనలు ఉన్నప్పటికీ, గోల్కొండను లక్ష్యంగా చేసుకుని మొఘల్ అధికారాన్ని సవాలు చేసిన పాపన్న పోరాటం ఆయన చరిత్రలో అత్యంత ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది.

### శివాజీ మహారాజ్‌కు సమకాలికుడు

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఛత్రపతి శివాజీ మహారాజ్ సమకాలికుడు. మహారాష్ట్రలో శివాజీ మహారాజ్ స్వరాజ్య భావనతో ప్రజలను సమీకరించి బలమైన రాజ్యాన్ని నిర్మించినట్లే, తెలంగాణ గడ్డపై పాపన్న కూడా తన కాలంలోని అధికార వ్యవస్థను సవాలు చేసి ప్రజల మద్దతుతో శక్తిని పెంచుకున్నాడు.

అందుకే తెలంగాణ ప్రజలలో పాపన్నను "తెలంగాణ శివాజీ" గా అభివర్ణించే సంప్రదాయం ఏర్పడింది. ఇద్దరి కాలం, రాజకీయ పరిస్థితులు, పోరాట పద్ధతులు పూర్తిగా ఒకేలా కాకపోయినా, సాధారణ స్థాయి నుంచి ఎదిగి బలమైన రాజకీయ–సైనిక శక్తిని నిర్మించి, తమ ప్రాంతంలో అధికారాన్ని సవాలు చేసిన సమకాలీన వీరులుగా వారిని గుర్తుచేసుకోవచ్చు.

### పాపన్న చరిత్ర మనకు ఇచ్చే సందేశం

సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రలో మనం నేర్చుకోవాల్సిన ముఖ్యమైన విషయం ఐక్యత. ఒక వ్యక్తి ఎంత ధైర్యవంతుడైనా, ప్రజల సహకారం లేకుండా పెద్ద పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కాదు. పాపన్న వివిధ వర్గాల ప్రజలను తనతో కలుపుకున్నాడు. అందుకే ఆయన పోరాటం ఒక వ్యక్తి పోరాటం కాకుండా ఒక ప్రజా ఉద్యమంగా ఎదిగింది.

ఆయన చరిత్ర గౌడ జాతికి గర్వకారణం. అదే సమయంలో చాకలి, మంగలి, కుమ్మరి, దూదేకుల, జక్కుల తదితర అనేక వర్గాలకు చెందిన ప్రజలు ఆయనతో కలిసి పోరాడిన చరిత్ర బహుజన ఐక్యతకు కూడా ఒక గొప్ప ఉదాహరణ.

నేడు కులాల పేరుతో విడిపోయే సమాజానికి పాపన్న చరిత్ర ఒక సందేశం ఇస్తుంది–హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం, సామాజిక న్యాయం కోసం అందరూ ఒక్కటిగా నిలబడాలి.

### చరిత్రలో పాపన్నకు తగిన స్థానం రావాలి

సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను కేవలం జయంతి రోజున గుర్తుచేసుకోవడం సరిపోదు. ఆయన నిర్మించిన కోటలను, ఆయన పోరాడిన ప్రాంతాలను, ఆయనతో కలిసి నడిచిన వివిధ సామాజిక వర్గాల ప్రజల చరిత్రను అధ్యయనం చేయాలి. ఖిలాషాపూర్ నుంచి ప్రారంభమైన ఒక సామాన్యుడి ప్రయాణం కోటల నిర్మాణం వరకు, అక్కడి నుంచి రాజ్య నిర్మాణం వరకు సాగింది. గౌడ జాతిలో పుట్టిన ఒక యువకుడు తన కాలంలోని శక్తివంతమైన పాలకులను సవాలు చేసి తనకంటూ ఒక సైన్యాన్ని, కోటలను, రాజకీయ శక్తిని నిర్మించుకున్నాడు.

అందుకే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒక కులానికి చెందిన నాయకుడు మాత్రమే కాదు.

**ఆయన గౌడ జాతి గర్వకారణం.**

**ఆయన బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీక.**

**ఆయన తెలంగాణ పోరాట చరిత్రలో ఒక అజేయ అధ్యాయం.**




**ఆయన పేరు ప్రతి తరానికి స్ఫూర్తి. సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను భావితరాలకు అందించడం మన బాధ్యత. ఆయన పోరాట స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ముందుకు సాగుదాం.**

**జై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్!**

**జై గౌడ జాతి!**

**జై బహుజన ఐక్యత!**

**జై తెలంగాణ!**

**వీరమళ్ళ కార్తీక్ గౌడ్ అఖిలభారత గౌడ యువజన విభాగం సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు**



# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సాఫ్ట్వేర్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయం

- **ఎంఈఓ రవీందర్**

**శంకర్ పల్లి, వెలుతురు ఆగస్టు 17 :**

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి , విద్యార్థులకు డిజిటల్ విద్యను చేరువ చేయడానికి సాఫ్ట్వేర్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని శంకరపల్లి మండల విద్యాధికారి రవీందర్ అన్నారు. శంకరపల్లి బాలుర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయశ్రీ చొరవతో.. మంత్ర టెక్నాలజీస్ మరియు లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ సౌజన్యంతో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, మరియు ఉన్నత పాఠశాలలకు ఉచితంగా 100 వర్కింగ్ కండిషన్‌లో ఉన్న కంప్యూటర్లను డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ రవీందర్ మాట్లాడు తూ, ప్రస్తుత సాంకేతిక యుగంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల్లో ఏ ఎక్స్ ఎల్ ప్రోగ్రామ్' అమలులో ఉన్నందున, ఈ కంప్యూటర్లు చిన్ననాటి నుంచే విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడానికి ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మంత్ర టెక్నాలజీస్, లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ చేసిన ఈ సాయం మరి కొందరికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రావులపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయసింహారెడ్డి, మంత్ర టెక్నాలజీస్ ప్రతినిధి నాగేష్, లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ ప్రతినిధి మల్లేష్, శంకరపల్లి బాలుర ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఉదయశ్రీతో పాటు మండలంలోని వివిధ పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఐ సమరభేరి

**శంకర్పల్లి, వెలుతురు ఆగస్టు 17 :**

బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజల నడ్డి విరుస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కమిటీ ఆదేశాల మేరకు చేపట్టిన బస్సు యాత్ర సోమవారం చేవెళ్లలో ప్రారంభమై మధ్యాహ్నానికి శంకర్పల్లికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర ధరల పెరుగుదల, నిరుద్యోగం, ప్రభుత్వరంగ సంస్థల కార్పోరేటీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకే ఈ బస్సు యాత్రను తల పెట్టినట్లు వివరించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ ఈ పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ బస్సు యాత్ర వివిధ మండలాల మీదుగా సాగుతూ ఈ నెల 21న ఇబ్రహీంపట్నం నియోజక వర్గానికి చేరుకుంటుందని, అక్కడే భారీ బహిరంగసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని, ప్రజలు, కార్మికులు, రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయ కులు, నియోజకవర్గ ఇంచార్జులు, మండల బాధ్యులు, అనుబంధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



# కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి

- **మోత్కూరు లో బి .ఆర్. ఎస్ . పార్టీ ఆధ్వర్యం లో రాస్తారోకో ..**

**మోత్కూర్, ఆగష్టు 17,వెలుతురు :**

రాష్ట్ర బి.ఆర్.ఎస్ . పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పిలుపుమేరకు మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్ ఆదేశానుసారం మోత్కూరు మున్సిపాలిటీ లో కాంగ్రెస్ ప్రభుత్వం నిలుపుదల చేయదల్చుకున్న కల్యాణ లక్ష్మి. షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని మోత్కూర్ బి. ఆర్. ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.రాస్తారోకో లో పాల్గొన్న మహిళవిభాగం జిల్లా నాయకురాలు దబ్బేటి శైలజ, మాజీ వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి మాటాడుతూ కళ్యాణ లక్ష్మి,శాదిముబారక్. పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తి వేసే కుట్ర చేస్తుందని,కౌంటర్ దాఖలు చేయడానికి కోర్టు 30 రోజుల సమయం ఇచ్చినా కావాలనే కౌంటర్ వేయకుండా వదిలేశారు ప్రభుత్వం కౌంటర్ వేయకపోవడం వల్లే కోర్టు స్టే ఇచ్చింది. ఇది ఆడబిడ్డల మీద కక్షతో మీరు చేసిన కుట్ర దీనికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమాధానం చెప్పాలని ,ఆ పథకాలను నిర్వి రామంగా కొనసాగించాలని అన్నారు. లేని యెడల మహిళలు తిరుగుబాటుకు సిద్ధం అని అన్నారు. తెలంగాణ ఉద్యమం లో కెసిఆర్ గారు పాదయాత్ర చేస్తున్న తరుణం లో ఆడపిల్లలను కన్నటువంటి తల్లులు పడుతున్న వేదన చూసి చలించి అధికారం లోకి రాగానే ఆడపిల్ల పెళ్ళికి సహాయం చేసి ఆదుకోవాలనే సంకల్పం తో ప్రవేశ పెట్టడం జరిగింది.కావున కళ్యాణ లక్ష్మి శాది ముబారక్ పథకాలను తప్పనిసరిగా కొనసాగించాలని. ఇచ్చిన మాట ప్రకారం తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బి .ఆర్. ఎస్ . పార్టీ పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను,మాజీ మార్కెట్ చైర్మెన్ కొనతం యాకుబ్ రెడ్డి , కౌన్సిలర్ కొండ శోభ,మహిళ మండల అధ్యక్షురాలు మల్లం అనిత,పట్టణ అధ్యక్షురాలు కట్ట ఇంద్ర జ్యోతి, మంచె పద్మ, జానమ్మ,మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య,జిల్లా నాయకులు మర్రి అనిల్,కొండ సోమల్లు, మంచె గోవర్ధన్,DVMC జిల్లా సభ్యులు దాసరి తిరుమలేశ్,పానుగుల్ల విష్ణుమూర్తి,బుషిపాక గణేష్,కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి,సామ పద్మారెడ్డి,చేతరాశి వెంకన్న,ఎలాగందుల అమరేందర్,అన్నంపాలదాసు విద్యాసాగర్,మొరిగాల వెంకన్న,మొరిగాల శ్రీను, జంగ సతీష్,చుక్క అశోక్,బందెల శ్రీను, కన్నేబోయిన లింగం,తాటి లక్ష్మణ్ పాల్గొన్నారు.



# కూచిపూడి నాట్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

**మోత్కూరు, ఆగస్టు 17, వెలుతురు :**


మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అక్షర, సెయింట్ ఆన్స్, సాక్రెట్ హార్ట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు కూచిపూడి నాట్యంలో చక్కని ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రాలు, అవార్డులు అందుకున్నారు. 80 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హైదరాబాదులోని తెలుగు లలిత కళాతోరణం లో తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీలలో కూచిపూడిలో "తెలంగాణ తల్లికి వందనం – భరత మాతకు అభివందనం" అనే అంశంపై చేసిన కూచిపూడి నాట్యానికి అవార్డులు అందుకున్నారు. అవార్డులు అందుకున్న విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్‌లు పసల విజయ మరియన్న, రవీందర్ రెడ్డి, పాఠశాలల ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు అభినందించారు. అక్షర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కు చెందిన గాదెనబోయిన సాయి నక్షత్ర, సెక్రెడే హార్ట్, సెయింట్ ఆన్స్ పాఠశాలలకు చెందిన పారు నంది విమల, అస్మిత, హాసిని, సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కు చెందిన ఉజ్వల, చైత్ర, శ్రీనిధి, సాయి, ఉష, జైతిన్, జీవ, ఎడ్ల అర్జున్ శర్వరి, మౌనిక, ఇషా ప్రశంసా పత్రాలు, అవార్డులు అందుకున్నారు. వీరి వెంట కూచిపూడి, భరత నాట్యం గురువు దుస్సా మానస ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్ అధ్యక్షులు పద్మా వెంకటేష్, కార్యదర్శి ఎం రామదాసు, సంగీతిక కళా నిలయం అధ్యక్షురాలు జే.అనిత ప్రియదర్శిని పాల్గొన్నారు.



# మృతిచెందిన స్నేహితుడి కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

**మోత్కూర్, ఆగష్టు 17,వెలుతురు :**

మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన ఎలిమినేటి సంతోష్ చిన్న వయసులో ఆకస్మికంగా మృతి చెందాడు.సంతోష్ మృతితో ఆయన కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్న తోటి స్నేహితులు కలిసి రూ.1,40,000 ఒక లక్ష నలభై వేల ఆర్థిక సహాయాన్ని సంతోష్ భార్య రజితకు అందజేశారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ సంతోష్ మృతి తమకు, ఆయన కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఈ కష్ట సమయంలో సంతోష్ కుటుంబానికి తామంతా అండగా ఉంటామని, భవిష్యత్తులో కూడా కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సంతోష్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంతోష్ స్నేహితులు పాల్గొన్నారు.



# పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన

**మోత్కూర్, ఆగష్టు 17,వెలుతురు :**

మోత్కూర్ మండలంలోని మోత్కూర్, పాటిమట్ల, ముసిపట్ల గ్రామపంచాయతీల పరిధిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంటల వైవిధ్యీకరణ పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వరి వంటి ప్రధాన పంటలపై ఆధారపడకుండా బంతి పూలు, కూరగాయల సాగును ప్రోత్సహించడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం పొందే అవకాశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మోత్కూర్ మండల వ్యవసాయ అధికారి వి. కీర్తి ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జి. కల్యాణి (దత్తప్పగూడెం క్లస్టర్), ఆర్. సింహ ప్రసాద్ (మోత్కూర్ క్లస్టర్), జి. సోమప్ప (పాటిమట్ల క్లస్టర్) రైతులకు పంటల వైవిధ్యీకరణ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.అనంతరం జినుకుల సరోజన కు చెందిన మంగళగడ్డ ప్రాంతంలోని 1.20 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్న బంతి పూల తోటను వ్యవసాయ శాఖ అధికారులు సందర్శించారు. ఈ పొలంలో సుమారు ఏడాది వయస్సు గల మామిడి చెట్ల మధ్య అంతర పంటగా బంతి పూల సాగు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. తక్కువ విస్తీర్ణంలో అంతర పంటల సాగు ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలను రైతులకు వివరించారు. బంతి పూల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఉద్యానవన శాఖ పథకాల గురించి రైతులకు వివరించారు. బంతి పూల సాగుకు అర్హత కలిగిన రైతులకు ఎకరాకు రూ.8,000 వరకు సబ్సిడీ అందించే అవకాశం ఉందని, పథకం నిబంధనలు మరియు అర్హతల మేరకు రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.



# వందేమాతరంపై కాంగ్రెస్ వైఖరికి నిరసనగా చౌటుప్పల్‌లో బీజేపీ, బీజేవైఎం నిరసన

- **కడారి కల్పనా యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి సామూహిక వందేమాతర గీతాలాపన చేసిన బిజెపి, బీజేవైఎం నేతలు...**




**చౌటుప్పల్ వెలుతురు ఆగస్టు 17:**
80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బంకిం చంద్ర ఛటర్జీ రచించిన చారిత్రాత్మక 'వందేమాతరం' గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వేళ, పార్లమెంటులో వందేమాతరం బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆ గేయానికి ఇస్తున్న ప్రాధాన్యతను పురస్కరించుకుని చౌటుప్పల మున్సిపాలిటీలో బీజేపీ , బీజేవైఎం ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి సామూహిక వందేమాతరం గేయాన్ని ఆలపించారు. అలాగే ఏఐసీసీ కార్యాలయంలో వందేమాతరం గీతాన్ని ఆలపిస్తున్న సమయం లో దాన్ని మధ్యలో సోనియా గాంధీ ఆపి అవమానించారం టూ బీజేపీ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులకు భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కడారి కల్పనా యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి 'వందేమాతరం' గేయాన్ని ఆలపించి, జాతీయ గీతానికి సముచిత గౌరవం చాటారు.

# సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ భద్రతా చర్యలు

- **ఖాజాగూడ డీపీఏస్ మరియు మల్కంచెరువు ప్రాంతాలలో జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్ ఆకస్మిక తనిఖీ**

**సైబరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**
సైబరాబాద్ కమ్యూనిటీకి మెరుగైన, సురక్షితమైన ట్రాఫిక్ వ్యవస్థను అందించడమే లక్ష్యంగా సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ సున్‌ప్రీత్ సింగ్ IPS సోమవారం ఖాజాగూడ మరియు మల్కం చెరువు ప్రాంతాలలో పర్యటించి, అక్కడి ట్రాఫిక్ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన ఖాజాగూడలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (DPS) వద్ద ఏర్పాటు చేయతలపెట్టిన ప్రతిపాదిత నూతన యూ-టర్న్ ప్రాంతాన్ని పరిశీలించడంతో పాటు, స్థానిక ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు.

**కీలక ఆదేశాలు మరియు సూచనలు:**

**కొత్త యూ-టర్న్ ఏర్పాటు:**

ఖాజాగూడ DPS వద్ద ప్రస్తుతం ఉన్న పాత యూ-టర్న్‌ను పూర్తిగా మూసివేసి, దానికంటే సుమారు 70 మీటర్ల ముందుగా కొత్త యూ-టర్న్‌ను ఏర్పాటు చేయాలని ADCP ట్రాఫిక్ (శేరిలింగంపల్లి), ACP మాదాపూర్ ట్రాఫిక్, , SHO రాయదుర్గం ట్రాఫిక్ అధికారులను ఆదేశించారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, వాహనదారులు రాంగ్ రూట్‌లో (తప్పు మార్గంలో) ప్రయాణించడాన్ని పూర్తిగా నియంత్రించవచ్చని తెలిపారు.

**మల్కంచెరువు హైటెన్షన్ రోడ్డు పరిశీలన:**
అనంతరం మల్కంచెరువు వెనుక వైపు ఉన్న హైటెన్షన్ రోడ్డును సందర్శించి ట్రాఫిక్ రద్దీని సమీక్షించారు. తక్కువ దూరంలోనే రెండు యూ-టర్న్‌లు ఉండటం వల్ల వాహనాల రాకపోకల్లో గందరగోళం ఏర్పడి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని గుర్తించారు. ఈ నేపథ్యంలో, అతి తక్కువ




దూరంలో ఉన్న ఆ రెండు యూ-టర్న్‌లను మూసివేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు భద్రతను మరింత మెరుగుపరచడానికి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి , వాహనాల సజావు రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన అన్ని ముందస్తు చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో స్థానిక ట్రాఫిక్ అధికారులు పాల్గొన్నారు.

# జహీరాబాద్‌లో జువెలరీ షాపులో భారీ చోరీ

- **సీసీటీవీలో దొంగతనం దృశ్యాలు...**



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో జువెలరీ షాపులో జరిగిన చోరీ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పట్టణంలోని హనుమాన్ మందిర్ వీధిలోని ఓ బంగారు దుకాణంలోకి బుర్ఖాలు ధరించిన నలుగురు మహిళలు, ఓ యువకుడు వచ్చారు. ముక్కుపుడకలు కొనుగోలు చేస్తున్నట్లు నటించి షాపు సిబ్బంది దృష్టిని మరల్చారు. ఓ మహిళ సిబ్బందిని మాటల్లోకి దింపగా, మరో మహిళ కౌంటర్‌లోని బంగారు ఆభరణాల సంచిని అపహరించింది. సుమారు రూ.10.50 లక్షల విలువైన ఏడున్నర తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు సమాచారం. ఈ దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం దర్యాప్తు ముమ్మరం చేశారు.



# 60వ డివిజన్‌లో డ్రైనేజ్ పనులపై మేయర్ ఆకస్మిక తనిఖీ

- **నాణ్యత విషయంలో రాజీ లేదు – నగర మేయర్ కొలగాని శ్రీనివాస్**

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 17:**
కరీంనగర్ నగరంలోని 60వ డివిజన్‌లో జరుగుతున్న డ్రైనేజ్ నిర్మాణ పనులను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పనుల ప్రదేశానికి చేరుకున్న మేయర్, డ్రైనేజ్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించడంతో పాటు పనుల నాణ్యతను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా నిర్మాణ పనుల్లో ఉపయోగిస్తున్న మెటీరియల్ నాణ్యత, నిర్మాణ ప్రమాణాలు, పనుల విధానం తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా డ్రైనేజ్ నిర్మాణ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మేయర్ సూచించారు. డ్రైనేజ్ నిర్మాణ పనుల్లో



ఎలాంటి నాణ్యతా లోపాలకు తావు లేకుండా, నిర్దేశిత నిబంధనలు మరియు సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు."ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యం. అభివృద్ధి పనులు నాణ్యతతో, నిబంధనలకు అనుగుణంగా జరిగేలా నిరంతరం పర్యవేక్షిస్తాం. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు" అని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు పేర్కొన్నారు.నగరంలో చేపడుతున్న డ్రైనేజ్, రోడ్లు తదితర మౌలిక వసతుల పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని అధికారులను మేయర్ ఆదేశించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**
బహుజన చక్రవర్తి శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 376వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని గౌడ సంఘం నాయకులు కోరారు. ఆగస్టు 18న ఉదయం 10 గంటలకు జహీరాబాద్ పట్టణంలోని శ్రీనివాస్ మహల్ ఓల్డ్ టాకీస్‌లో జయంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఈ విట్టల్ గౌడ్ తెలిపారు. ప్రతి గ్రామం, పట్టణం నుంచి గౌడ బంధువులు కుటుంబానికి ఒక్కరైనా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమానికి




హాజరయ్యే వారు తమ పేరు, మొబైల్ నంబర్ నమోదు చేసుకోవాలని, తద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు గౌడ సమాజంలోని ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి

- **అయితగొని లాల్ బహదూర్ గౌడ్ న్యాయవాది జిల్లా గోపా ఉపాధ్యక్షులు**

**మునుగోడు వెలుతురు ఆగస్టు 17:**
జిల్లా గౌడ బంధువులకు నమస్కారం రాష్ట్ర గోపా కమిటీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు దంతూరి సైదులు గౌడ్ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమం నేడు మంగళవారం ఉదయం 10-00 గంటలకు జరుపుకొని మధ్యానం 3-00 గంటల వరకు హైదాబాద్ ట్యాంక్ బండ్ పై బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్క రణ కార్యక్రమానికి మన జిల్లా నుండి



అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాని విజయవంతం చేయాలని జిల్లా కమిటీ కోరుచునాది జనగామ జిల్లాను సర్దార్ సర్వాయి పాపన్న జిల్లా గా ప్రకటించాలని గోపా కమిటీ డిమాండ్ చేస్తుంది.

# కొండగట్టు వద్ద ఆర్టీసీ బస్సు–లారీ ప్రమాదంపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దిగ్భ్రాంతి

**కొండగట్టు వెలుతురు ఆగస్టు 17:**
జగిత్యాల జిల్లా కొండగట్టు వద్ద కరీంనగర్–జగిత్యాల ప్రధాన రహదారిపై ఆర్టీసీ బస్సు, లారీ ఢీకొన్న ఘటనపై టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఈ ప్రమాదంలో పలువురు గాయపడటం బాధాకరమన్నారు. క్షతగాత్రులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన అన్ని వైద్య సహాయ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాద బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గాయపడిన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఐక్యత, విద్యతోనే నాయి బ్రాహ్మణుల సమగ్ర వికాసం

- **ఘనంగా వరంగల్ 'నాయి అభ్యుదయ సంఘం' 12వ వార్షిక సమావేశం**

**వెలుతురు వరంగల్ జిల్లా ఆగస్టు 17:**
నాయి బ్రాహ్మణ సమాజం ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఉన్నత శిఖరాలనుఅధిరోహించాలంటే సంఘటిత ఐక్యత, ఉన్నత విద్యే ప్రధాన ఆయుధాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా ఉనికిచర్లలోని వి. సదానందం మామిడి తోటలో ఆదివారం 'నాయి అభ్యుదయ సంఘం వరంగల్' 12వ వార్షిక సమావేశం అత్యంత వైభవంగా జరిగింది. సంఘం అధ్యక్షులు డాక్టర్ బండారి జగదీష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ రచయిత్రి వనపర్తి పద్మావతి వ్యాఖ్యాతగావ్యవహరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా తో పాటు పలు ప్రాంతాల నుంచి ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, సంఘం బాధ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

**విద్యతోనే ఆర్థికాభివృద్ధి:**
ప్రిన్సిపాల్ యలమందల కృష్ణ ప్రసాద్కా ర్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నోపా అధ్యక్షులు, నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యలమందల కృష్ణ ప్రసాద్ సమాజంలో ఎదగడానికి ఆస్తిపాస్తుల కంటే విద్యే అసలైన శాశ్వత సంపద అని, ప్రతి కుటుంబం తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. గతంలో కార్పొరేషన్లు, సంక్షేమ ఫలాల సాధనకు జరిగిన ఉద్యమాలను, బీసీ రిజర్వేషన్ల రూపకర్త దివంగత ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ అందించిన సేవలను గుర్తుచేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక, వృత్తి విద్యా రంగాల్లో యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.కరోనా విపత్కర సమయంలో సంఘం ఆధ్వర్యంలో సుమారు 1,00 క్వింటాళ్ల బియ్యం పంపిణీ చేయడం తో పాటు నిరంతరం అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు వివరించారు.

**ఫెడరేషన్ పునరుద్ధరణ, రాజకీయ ప్రాతినిధ్యం అవసరం: గజవెల్లి వెంకన్న**
తెలంగాణ నాయి బ్రాహ్మణ సమైక్య సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఆర్టీఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న మాట్లాడుతూ...సమాజంలో వర్గాలుగా విడిపోకుండా ఐక్యంగా పోరాడినప్పుడే చట్టసభల్లో మన వాణిని వినిపించగలమని స్పష్టం చేశారు.రాష్ట్రంలో వెంటనే నాయి బ్రాహ్మణ ఫెడరేషన్‌ను పునరుద్ధరించి, కార్పొరేషన్ చైర్మన్‌ను నియమించాలని, 50 ఏళ్లు నిండిన అర్హులైన వృత్తిదారులకు నెలకు గౌరవ పింఛను మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆర్థిక ఇబ్బందులతో ప్రతిభావంతులైన పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకుండా సంఘం తరఫున సహాయ సహ కారాలు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

**సేవా భావంతో పేదలను ఆదుకోవాలి: మల్లెల నరసింహారావు**
అన్నపురెడ్డిపల్లి శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ శ్రీ మల్లెల నరసింహారావు మాట్లాడుతూ:సమాజంలో సంపాదించిన దాంట్లో కొంతైె నా ఆపదలో ఉన్నతోటివారి కి సహాయం



చేసే గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చు కోవాలని పిలుపునిచ్చారు.తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ ధైర్యంగా సెలూన్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తూ, సివిల్స్ లక్ష్యంగా చదువుకుంటున్న యువతి బిందుప్రియ పట్టుదలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఆమె ఉన్నత విద్య కోసం తన వంతుగా ఆర్థిక సాయాన్ని ప్రకటించగా, అక్కడే ఉన్న సంఘ పెద్దలు, సభ్యులు సైతం స్పందించి తక్షణమే ఆర్థిక చేయూత నందించి ఆదర్శంగా నిలిచారు.

**పాటలతో సాంస్కృతిక చైతన్యం: కవి గద్దం శ్రీను**

ప్రముఖ కవి, వాగ్గేయ కారుడు గద్దం శ్రీను మాట్లాడుతూ జననం నుంచి మరణం వరకు, మంగళ వాయిద్యాల నుంచి నాటి శస్త్రచికిత్స సేవల వరకు సమాజ నిర్మాణంలో నాయి బ్రాహ్మణుల పాత్ర కీలకమైనదని వివరించారు. తన పాటలతో సభికుల్లో సరికొత్త ఉత్సాహాన్ని, సాంస్కృతిక చైతన్యాన్ని నింపారు.

**ప్రతిభకు పదును పెట్టండి ప్రతిభావంతులకు ప్రోత్సాహాన్ని ఇవ్వండి :**

లింగంపల్లి దయానంద్ నోపా ఫౌండర్ మెంబర్ అత్యంత కష్టపడి ప్రతిభావంతులుగా ఎదగడమే కాకుండా, ప్రతిభ కలిగి, అవకాశాలు లేని వారికి తమ సంపూర్ణ సహకారాన్ని అందించి తమ సమాజాన్ని ఆర్థికంగా, సామాజికంగా, ముందుకు తీసుకెళ్లాలని కోరారు. అనంతరం నాయి బ్రాహ్మణ మహనీయుల తో కూడిన క్యాలెండర్ ని విశ్రాంత తహసిల్దార్ వి బాలరాజు తయారు చేయించిన పోస్టర్లను ఆవిష్కరించారు.

**ప్రతిభావంతులకు ఘన సన్మానం**
ఈ వేదికపై వివిధ పోటీ పరీక్షల్లో విజయం సాధించి ఉద్యోగాలు పొందిన యువతీ యువకులను, ప్రభుత్వఉపాధ్యాయులను, లెక్చరర్లను సంఘం ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు వనపర్తి సదానందం, విశ్రాంత ఈఈ లక్ష్మీపతి, శ్రీనివాసరావు, వి అద్వైత, తాతాజీ, రావుల మధు, జంపాల మనోహర్, , ఉద్దేమారి బిక్షపతి, జంపాల సుధాకర్ తదితరులతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిననాయకులు, కులబాంధవులు పాల్గొన్నారు.

గమనిక :
KBR పార్క్ వద్ద 1-వే
18 ఆగస్టు నుండి అమల్లోకి

18 ఆగస్టు నుండి అమల్లోకి


1-వే

KBR పార్క్ చుట్టూ కొత్త ఒకే దిశ (1-వే) ట్రాఫిక్ ప్రణాళిక

సులభమైన రాకపోకలకు • ట్రాఫిక్ తగ్గుతుంది • సురక్షిత ప్రయాణాలకు

**కుడి నుండి ఎడమకు లేన్ మార్పులు**
- LC1 – TG స్టడీ సర్కిల్ U-టర్న్
- LC2 – BRS భవన్ U-టర్న్
- LC3 – ఒమేగా హాస్పిటల్ U-టర్న్
- LC4 – జానా రెడ్డి U-టర్న్
- LC5 – అపోలో క్రేడిల్ U-టర్న్
- LC6 – తేజ మహల్ U-టర్న్
- LC7 – ఫీనిక్స్ బిల్డింగ్ U-టర్న్
- LC8 – రోడ్ నెం. 65 U-టర్న్
- LC9 – మంత్రి టవర్స్ U-టర్న్
- LC10 – క్రీమ్ స్టోన్ U-టర్న్

**ఎడమ నుండి కుడికి లేన్ మార్పులు**
- LC1 – TG స్టడీ సర్కిల్ U-టర్న్
- LC2 – BRS భవన్ U-టర్న్
- LC3 – ఒమేగా హాస్పిటల్ U-టర్న్
- LC4 – జానా రెడ్డి U-టర్న్
- LC5 – అపోలో క్రేడిల్ U-టర్న్
- LC6 – తేజ మహల్ U-టర్న్
- LC7 – ఫీనిక్స్ బిల్డింగ్ U-టర్న్
- LC8 – రోడ్ నెం. 65 U-టర్న్
- LC9 – మంత్రి టవర్స్ U-టర్న్
- LC10 – క్రీమ్ స్టోన్ U-టర్న్




**మ్యాప్‌లో గుర్తించిన ఇతర ప్రదేశాలు / రోడ్లు**
KBR Park, జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్, పెద్దమ్మ గుడి, శ్రీనగర్ కాలనీ మెయిన్ రోడ్, పార్క్ హ్యాట్ హైదరాబాద్, పంజాగుట్ట, నంది నాగర్, జహీర్ నగర్, GS నగర్, బంజారా హిల్స్, ఫిలిం నగర్, జర్నలిస్ట్ కాలనీ, అన్నపూర్ణ వైలైన్, కాన్సర్ హాస్పిటల్ జంక్షన్ మరియు అగ్రసేన్ జంక్షన్.

**బయటకు వెళ్లే మార్గాలు**
- E1 – రోడ్ నెం. 14
- E2 – నంది నాగర్
- E3 – రోడ్ నెం. 10, జహీర్ నగర్
- E4 – న్యూ వరల్డ్
- E5 – అగ్రసేన్ ఐలాండ్, రోడ్ నెం. 12
- E6 – ఒమేగా హాస్పిటల్, లోటస్ పాండ్
- E7 – TTD టెంపుల్ రోడ్
- E8 – BVB జంక్షన్ మరియు ఫిలిం నగర్
- E9 – జర్నలిస్ట్ కాలనీ
- E10 – రోడ్ నెం. 45
- E11 – రోడ్ నెం. 36 మరియు పెద్దమ్మ టెంపుల్
- E12 – అన్నపూర్ణ స్టూడియో బై లేన్
- E13 – NTR భవన్

**హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (H-CITI) అంటే ఏమిటి?**
సిగ్నల్-ఫ్రీ ప్రయాణం కోసం ఏడు ఫ్లైఓవర్లు మరియు ఏడు అండర్‌పాస్‌ల నిర్మాణం.
ఒక్కసారి అన్ని నిర్మాణాలు పూర్తియ్యాక ట్రాఫిక్ రద్దీని తగ్గింపబడుతుంది.
గడువు: 24 నెలలు
H-CITI ప్రాజెక్ట్ KBR పార్క్ చుట్టూ ఉన్న ఆరు ప్రధాన ట్రాఫిక్ జంక్షన్లను రెండు వ్యూహాత్మక అభివృద్ధి ప్యాకేజీలుగా విభజిస్తుంది.

**ప్యాకేజ్ - 1**
జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్, KBR పార్క్ ఎంట్రన్స్ మరియు ముగ్ధా జంక్షన్లను కలిగి ఉంటుంది.
KBR PARK ENTRANCE & MUGDHA JUNCTIONS:
KBR పార్క్ ప్రవేశ ద్వారం వద్ద 330 మీటర్ల, రెండు లేన్‌ల యూని-డైరెక్షనల్ అండర్‌పాస్, జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్ వైపు నేరుగా రాకపోకలను అనుమతిస్తుంది.
900 మీటర్ల, మూడు లేన్‌ల యూని-డైరెక్షనల్ ఫస్ట్-లెవల్ స్టీల్ అండర్‌పాస్ ముగ్ధా జంక్షన్ వద్ద.

**ప్యాకేజ్ - 2**
రోడ్ నెం. 45, ఫిలింనగర్, మహారాజా అగ్రసేన్ మరియు బసవతారకం కాన్సర్ హాస్పిటల్ క్రాస్ రోడ్లను కలిగి ఉంటుంది.
రోడ్ నెం. 45 జంక్షన్:
290 మీటర్ల, రెండు లేన్‌ల యూని-డైరెక్షనల్ అండర్‌పాస్ ఫిలింనగర్ నుండి జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్ వైపు నేరుగా రాకపోకలకు.
1,400 మీటర్ల, మూడు లేన్‌ల యూని-డైరెక్షనల్ సెకండ్-లెవల్ స్టీల్ అండర్‌పాస్ రోడ్ నెం. 45 జంక్షన్ వద్ద.

**సమస్య**
- జంక్షన్ ఆధారిత పీక్ అవర్ ట్రాఫిక్ డేటా – IT సాఫ్ట్‌వేర్ హబ్‌తో అనుసంధానం. KBR పార్క్ కారిడార్ హైదరాబాద్‌లో అత్యధిక రద్దీని కలిగించే మార్గాలలో ఒకటి.
- ప్యాసింజర్ కార్ యూనిట్స్ (PCU/Hr) ద్వారా ఉదయం మరియు సాయంత్రం పీక్ అవర్‌లలో ట్రాఫిక్ వాల్యూమ్‌ను కొలుస్తారు. ఈ పైచేలో రద్దీ తీవ్రత కటుబడుతుంది.
- జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్ జంక్షన్ ఈ ఆరు ప్రధాన జంక్షన్లలో అత్యధికమైనది. ఇక్కడ ఒక పీక్ సమయంలో గరిష్టంగా 15,321 PCU/Hr నమోదైంది.

అశ్విన్ కుమార్ 98491 94366 | https://www.s9consulting.in
S9 CONSULTING Empowering Healthcare Transforming Lives

# బిఆర్ఎస్ మొసలి కన్నీరు కారుస్తూ నిరసనలు తెలుపుతుంది

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**

తెలంగాణ ప్రజలకు కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ పథకాల అమలు కు ప్రభుత్వం కట్టుబడి ఉంది కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ లు పేద కుటుంబాలకు అండగా నిలిచిన సంక్షేమ పథకాలు. పేదింటి ఆడబిడ్డ వివాహ సమయంలో కుటుంబంపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించడమే ఈ పథకాల ప్రధాన ఉద్దేశం. ఈ పథకాలను గత ప్రభుత్వం ప్రారంభించింది. రాజకీయాలకు అతీతంగా పేదల ప్రయోజనం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోంది. 2014లో ప్రారంభమైన ఈ పథకాలు అనంతరం BC, EBC వర్గాలకు కూడా విస్తరించాయి. ఇప్పటివరకు భారీ ప్రయోజనం

**ప్రభుత్వం సమర్పించిన వివరాల ప్రకారం, పథకాల ప్రారంభం నుంచి ఇప్పటివరకు:**

SC Welfare: ₹2,734.81 కోట్లు – 2,73,164 మంది లబ్ధిదారులు
ST Welfare: ₹1,801.48 కోట్లు – 1,79,939 మంది
BC Welfare: ₹7,803.05 కోట్లు – 7,79,401 మంది
EBC Welfare: ₹831.70 కోట్లు – 83,074 మంది
Minority Welfare: ₹3,204.83 కోట్లు – 3,62,769 మంది
మొత్తం: ₹16,375.87 కోట్లు

పథకాల కింద ఇప్పటివరకు ₹16,375.87 కోట్లకు పైగా ఖర్చు చేసి 16,78,347 మంది లబ్ధిదారులకు ప్రయోజనం అందింది

పథకాలు ఎటువంటి చట్టాన్ని అమలు చేయడానికి రూపొందించినవి కావు.

రాజ్యాంగంలోని Article 162 కింద రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న కార్యనిర్వాహక అధికారంతో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు.

రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలోని సంక్షేమ అంశాలపై Executive Orders ద్వారా పథకాలు రూపొందించడానికి రాజ్యాంగబద్ధమైన అధికారం కలిగి ఉంది.

దీనికి సుప్రీంకోర్టు Rai Sahib Ram Jawaya Kapur v. State of Punjab తీర్పు కూడా ముఖ్యమైన న్యాయ ఆధారం.

పథకాలు "Essential Legislative Function"ను ప్రభుత్వం చేపట్టిందన్న వాదన సరైంది కాదు.

ఇవి Delegated Legislation కాదు; Executive Welfare Schemes...

పథకాల కోసం కేటాయించే నిధులకు రాష్ట్ర బడ్జెట్ ద్వారా శాసనసభ ఆమోదం ఉంటుంది.

Treasury Rules, Financial Code, ఇతర ఆర్థిక నిబంధనలకు అనుగుణంగానే నిధులు విడుదలవుతాయి.

పథకాల్లో అర్హత, ఆదాయ పరిమితి, వయస్సు, ఆధార్, వివాహం తదితర అంశాలపై నిర్దిష్ట నిబంధనలు ఉన్నాయి.

వివాహ సమయానికి వధువు 18 సంవత్సరాలు పూర్తి చేసి ఉండటం తప్పనిసరి.

RDO, MRO స్థాయిలో లబ్ధిదారుల అర్హతను పరిశీలించే వెరిఫికేషన్ మెకానిజం ఉంది.

కాబట్టి ప్రజాధనాన్ని ఎలాంటి నియంత్రణ లేకుండా ఖర్చు చేస్తున్నారనే ఆరోపణలు వాస్తవానికి విరుద్ధం.

CAG నివేదికలోని అభ్యంతరాలు, సూచనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

అవి పథకం చట్టవిరుద్ధమని తుది న్యాయ నిర్ణయం కావు.

వివాహాన్ని కేవలం "private event"గా చూడటం సరికాదు.

పేద కుటుంబానికి వివాహం ఒక సామాజిక, ఆర్థిక బాధ్యత.

పేద కుటుంబాలు అప్పులు చేసి, ఆస్తులు అమ్ముకునే పరిస్థితి రాకుండా ప్రభుత్వం అందించే సహాయం ఇది.

ఈ పథకాలు సామాజిక న్యాయం, బలహీన వర్గాల సంక్షేమం అనే రాజ్యాంగ లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నాయి.

ఆర్టికల్ 46 ముఖ్యంగా బలహీన వర్గాల విద్యా, ఆర్థిక ప్రయోజనాల అభివృద్ధికి రాష్ట్రం కృషి చేయాలని సూచిస్తుంది.

W.P.No.21732/2026లో 12.08.2026న హైకోర్టు 09.09.2026 వరకు Interim Stay ఇచ్చింది.

కోర్టు ఆదేశాలను ప్రభుత్వం గౌరవిస్తుంది.. అదే సమయంలో ప్రభుత్వం ఇప్పటికే సమగ్ర కౌంటర్ అఫిడవిట్ ద్వారా పథకాల చట్టబద్ధత, రాజ్యాంగబద్ధత, ప్రజా ప్రయోజనాన్ని వివరించింది. పేదలకు నష్టం కలగకుండా న్యాయపరంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను ప్రభుత్వం వినియోగిస్తుంది.రాజకీయ పిటిషన్లు పై ఈ పథకం ఎందుకు కొనసాగిస్తున్నారు అని స్టే ఇచ్చింది.. పథకాన్ని ఎత్తివేయలేదు.. పథకాన్ని కొనసాగిస్తున్నాం..ఇది గత ప్రభుత్వ పథకం దీనిని ఎత్తివేయాలని మేము ఆలోచన చేయలేదు గతంలో నిధులు కేటాయింపులకు సంబంధించిన ఇబ్బంది ఉన్న మేము వచ్చిన తర్వాత గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేసాం వాళ్లు చేసిన అప్పులు.. దానిని తొలగించడానికి నిధుల సకాలంలో విడుదల చేయడానికి వ్యవస్థ ఏర్పాటు చేయలేదు..

దీని రాజకీయ దురుద్దేశం తో చేస్తున్నారు..

గత ప్రభుత్వం తెచ్చిన పథకం అని నిర్లక్ష్యం చేయకుండా కొనసాగిస్తున్నాం.. కొంత మంది వ్యక్తులు కోర్టుకు వెళ్లినప్పుడు కోర్టు పట్ల అపార గౌరవం తో స్టే తొలగించుకొని ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నాం

గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ లకు ఎంత మందికి ఇళ్లు ఇచ్చారు.. ఎంత మందికి ఉపాధి కల్పించారు చర్చ చేద్దాం..బీసీ కుల గణన జరిగితే భాగస్వామ్యం కాని వారు ధర్నా చేస్తున్నారు.. దీని మీద రాజకీయం చేయడం అనవసరం అని మినిమం కామన్ సెన్స్ లేదా..ప్రభుత్వానికి దురుద్దేశ్యం ఉంటే కోర్టులో మీరెందుకు ఇంప్లిమెంట్ ఇవ్వలేదు..

పథకాన్ని తొలగించాలని మాకు ఎలాంటి దురుద్దేశం లేదు..బడ్జెట్ కి సంబంధించి రాష్ట్ర శాసన సభ ఆమోదం పొంది ఉందిపేద ల పిల్లల వివాహాలకు సామాజికంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ప్రభుత్వం బాసటగా ఉండాలని ప్రభుత్వం భావిస్తుంది.12 తారీకు స్టే విధించింది.. వచ్చే నెల 9 వరకు అవకాశం ఉన్నప్పటికీ అప్పటి వరకు వెయిట్ చేయకుండా కోర్టులో స్టే తొలగించడానికి ముందుకు పోయాం..

డివిజన్ బెంచ్ కి అప్పీల్ కి వెళ్ళి న్యాయపరంగా ముందుకు పోతున్నాం..ప్రభుత్వం తరుపున న్యాయం పరంగా జాప్యం జరిగిందా అధికారుల లోపమా అని విచారణ జరుపుతున్నాం.. మాకు ఈ పథకం పై దురుద్దేశం లేదు..రోడ్ల మీద నిరసనలు చేస్తున్న నాయకులకు చెప్తున్న మీరు చేసిన జీవోల వల్లే పథకానికి ఈ పరిస్థితి వచ్చింది. అయినా మేము కొనసాగిస్తున్నాం..గత ప్రభుత్వం లో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు తీసుకోవడానికి సంకలో పిల్లని ఎత్తుకుని వచ్చి చెక్కు తీసుకునే పరిస్థితి ఉండే..మా ప్రభుత్వం రాగానే నోడల్ ఏజెన్సీ ద్వారా పేద ప్రజలకు ఉపయోగపడే ఈ పథకాన్ని నిధులు గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేస్తున్నాం..రేపు బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రారంభిస్తారు..కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి, పీసీసీ,మంత్రులు ,ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు , ఎంపీలు, ప్రజా ప్రతినిధులు ,బలహీన వర్గాల నాయకులు ,కుల సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయగలరు..మొన్ననే పక్కన సామాజిక ఉద్యమ నాయకుడు మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రి బాయ్ పూలే విగ్రహావిష్కరణ చేసుకున్నాం..

# ఈ నెల 20 న మక్తల్ లో మంత్రి సీతక్క పర్యటన

- **పలు అభివృద్ధి పనులకు శ్రీకారం**
- **మంత్రి సీతక్క పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి వాకిటి శ్రీహరి**

**మక్తల్ వెలుతురు ఆగస్టు 17:**

ఈ నెల 20వ తేదీన మంత్రి సీతక్క పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మక్తల్ రానున్న నేపథ్యంలో మంత్రి వాకిటి శ్రీహరి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. పర్యటన జరిగే ప్రాంతాలను సందర్శించి అధికారులతో మాట్లాడి ఏర్పాట్లపై సమీక్షించారు.మంత్రి సీతక్క పర్యటన విజయవంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. సభా ప్రాంగణం, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్ తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.పర్యటనకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమం



సజావుగా జరిగేలా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ కీలక ప్రకటన: 2027 జనగణనలో OBC/SEBC కులాల స్పష్టతపై లేఖ

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**

తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్ సోమవారం రోజున రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా సెన్సెస్ కమిషనర్ శ్రీ మృతుంజయ్ కుమార్ నారాయణ్ కి ఒక లేఖ రాశారు. ఈ నెల 14న చేసిన గెజిట్ నోటిఫికేషన్ లోని అంశాలను దృష్టికి తీసుకువస్తూ, అందు లోని కొన్ని అంశాలపై స్పష్టత ఇవ్వాలని కోరారు.

**గెజిట్ నోటిఫికేషన్‌పై ఆందోళనలు**

**గెజిట్ నోటిఫికేషన్ వివరాలు:**

14.08.2026 తేదీన జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ (S.O. 4505(E)) ప్రకారం, 2027 జనగణనకు సంబంధించిన గృహ పట్టికలోని అంశం 10లో "షెడ్యూల్డ్ కాస్ట్ (SC)/షెడ్యూల్డ్ ట్రైబ్ (ST)/కులం" అని మాత్రమే పేర్కొనబడింది.

**OBC/SEBC ప్రత్యేకత లేకపోవడం:**

ప్రస్తుత పదజాలంలో కేవలం SC, STలను మాత్రమే ప్రత్యేకంగా పేర్కొని, ఇతర సమాజాల కులాలను ఓపెన్ ఎండెడ్ ఎంట్రీ ద్వారా నమోదు చేసే విధంగా ఉంది. ఈ నేపథ్యంలో OBC/SEBC హోదాను స్పష్టంగా, ప్రత్యేకంగా నమోదు చేస్తారా లేదా అనేదానిపై కమిషన్ స్పష్టత కోరుతోంది.

**ప్రజల్లో ఆందోళన:**

2027లో నిర్వహించనున్న వివరణాత్మక జనగణనలో కుల వివరాలను సేకరిస్తామని స్పష్టం చేసినప్పటికీ, షెడ్యూల్‌లో ఇతర వెనుకబడిన తరగతుల (OBC) కులాల వారీ వివరాల నమోదు గురించి ఎటువంటి ప్రస్తావన లేకపోవడంతో రాష్ట్రంలోని OBC/SEBC వర్గాల ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. కమిషన్ ప్రధాన డిమాండ్లు మరియు సిఫార్సులు నోటిఫికేషన్‌కు ఒక సవరణ (Corrigendum) జారీ చేసి, జనగణన 2027లో కింది అంశాలను చేర్చాలని కమిషన్ కోరుతోంది:

**మాస్టర్ కులాల డైరెక్టరీ:**

OBC/SEBC జాబితాలు రాష్ట్రాల వారీగా మారుతూ ఉంటాయి కాబట్టి, సంబంధిత రాష్ట్ర OBC/SEBC జాబితాను కేంద్ర OBC జాబితా నుండి వేరు చేస్తూ, రాష్ట్రాల వారీగా ఒక మాస్టర్ కులాల డైరెక్టరీని రూపొందించాలి.

డిజిటల్ కోడింగ్ విధానం: గుర్తింపు పొందిన ప్రతి కులానికి ప్రత్యేక డిజిటల్ కోడ్‌ను కేటాయించి, ఒకే కులం పేరులో ఏర్పడే నకిలీ లేదా అసమాన నమోదులను నివారించాలి.

**ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు:**

జాబితాలో లేని లేదా వివాదాస్పదమైన కుల పేర్లను నమోదు చేసి, వాటిని ధృవీకరించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

**డేటా పారదర్శకత:**

ప్రతిస్పందించిన వ్యక్తి స్వయంగా ప్రకటించిన కుల వివరాలను మరియు దానికి సంబంధించిన పరిపాలనా వర్గీకరణను రెండింటినీ భద్రపరచాలి.

**సాంకేతిక సూచనలు డ్రాప్‌డౌన్ విధానం:**

జనగణన సమయంలో మూడు కాలమ్‌ల డ్రాప్‌డౌన్ విధానాన్ని ఏర్పాటు చేయడం ద్వారా సాధారణ కులం, OBC/SEBC, మరియు SC/ST సంబంధిత రాష్ట్ర మరియు కేంద్ర జాబితాలకు అనుసంధానించవచ్చు. పొరపాట్ల నివారణ: మాన్యువల్‌గా కుల వివరాలను స్వేచ్ఛగా టైప్ చేయడం వల్ల ఏర్పడే పొరపాట్లు, నకిలీ నమోదులు మరియు అనవసరమైన విభజనలను దీని ద్వారా పూర్తిగా నివారించవచ్చు.

జనగణన 2027కు సంబంధించిన సన్నాహక ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతున్నందున, ఈ అంశాన్ని ప్రాధాన్యతతో పరిశీలించి తగిన స్పష్టత లేదా మార్గదర్శకాలను వీలైనంత త్వరగా జారీ చేయవలసిందిగా కమిషన్ విజ్ఞప్తి చేసింది.

# కష్టకాలంలో పార్టీ జెండా మోసిన కార్యకర్తలే కాంగ్రెస్ అసలైన బలం

- **పదవులు వస్తాయి... పోతాయి... ప్రజల మధ్య పార్టీని సజీవంగా నిలిపేది కార్యకర్తే**
- **సంక్షేమ ఫలాలను ప్రతి గడపకూ చేర్చే వారధి కాంగ్రెస్ శ్రేణులే**
- **తెలంగాణలో ఆహార భద్రతా విప్లవం... 3.42 కోట్ల మందికి ఉచితంగా సన్నబియ్యం**

**భువనగిరి, వెలుతురు ఆగస్టు 17:**

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విజయాల వెనుక నిలిచేది కార్యకర్తేనని... ప్రతికూల రాజకీయ పరిస్థితుల్లో పార్టీ జెండా నేలవాలకుండా కాపాడేదీ కార్యకర్తేనని... ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజల గడపకు చేర్చే వారధి కూడా కార్యకర్తేనని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా కాంగ్రెస్ సిద్ధాంతాన్ని విశ్వసించి, పార్టీ జెండాను భుజాన మోసి, ప్రజల మధ్య నిలిచిన నిబద్ధత కలిగిన కార్యకర్తల త్యాగాలను పార్టీ ఎన్నటికీ విస్మరించదని స్పష్టం చేశారు.భువనగిరిలో సోమవారం ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్న రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు.తాను సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ, పీసీసీ అధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వహించిన అనుభవంతో గ్రామస్థాయి కార్యకర్తల కష్టాన్ని అత్యంత దగ్గరగా చూశానని చెప్పారు. రాజకీయంగా అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లోనూ సామాన్య కార్యకర్తలు కాంగ్రెస్ జెండాను వీడలేదని, అధికారానికి దూరంగా ఉన్న సమయంలోనూ ప్రజల మధ్య పార్టీ ఉనికిని కాపాడారని గుర్తు చేశారు."ప్రభుత్వాలు వస్తాయి... పదవులు వస్తాయి... పోతాయి. కానీ ప్రజల మధ్య పార్టీ జెండాను మోస్తూ, వారి కష్టసుఖాల్లో తోడుగా నిలిచి, కాంగ్రెస్‌ను గ్రామస్థాయిలో సజీవంగా ఉంచేది కార్యకర్తే. కాంగ్రెస్ కార్యకర్తే మన అసలైన బలం" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నా రు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకువచ్చే అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, అయితే వాటి అసలైన ప్రయోజనం ప్రజలకు పూర్తిస్థాయిలో తెలియాలంటే పార్టీ యంత్రాంగం, కార్యకర్తలు క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఉచిత సన్నబియ్యం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అందిస్తున్న విస్తృత సహాయం వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని చెప్పారు. "ప్రభుత్వం సంక్షేమాన్ని అందిస్తుంది... కార్యకర్త దాని సందేశాన్ని ప్రజల గుండెల్లోకి తీసుకెళ్తాడు. ప్రభుత్వం పథకాన్ని రూపొందిస్తుం ది... దాని ఫలం అర్హుడి గడపకు చేరిందో లేదో తెలుసుకునేది కార్యకర్త. ప్రభుత్వం–ప్రజల మధ్య సజీవమైన వారధి కాంగ్రెస్ కార్యకర్త" అని ఆయన అభివర్ణించారు.ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు మండల, గ్రామ, బూత్ స్థాయి కార్యకర్తలతో నిరంతరం సంబంధాలు కొనసాగించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం, ప్రజల సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం దృష్టికి తీసుకురావడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని కోరారు.

**తెలంగాణలో ఆహార భద్రతకు కొత్త నిర్వచనం**

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఆహార భద్రతా విప్లవానికి శ్రీకారం చుట్టిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర జనాభాలో దాదాపు 85 శాతం మందికి సమానమైన 3.42 కోట్ల మంది ప్రజలకు ప్రతి నెలా ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున నాణ్యమైన సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు."నా ఇంట్లో నేను తినే నాణ్యమైన బియ్యమే నిరుపేద కుటుంబం కూడా తినాలన్నది మా ప్రభుత్వ సంకల్పం. పేదరికం కారణంగా ఆహార నాణ్యతలో తేడా ఉండకూడదు. ఇది కేవలం బియ్యం పంపిణీ కాదు... పేదవాడి ఆత్మగౌరవానికి ప్రభుత్వం ఇస్తున్న గౌరవం" అని అన్నారు.గతంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో అందించే దొడ్డు బియ్యానికి బదులుగా సన్నబియ్యం అందించడం ద్వారా ఆహార భద్రతకు నాణ్యత, గౌరవాన్ని జోడించామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి సుమారు 2.80 కోట్ల మందికి ఉన్న ఆహార భద్రతా పరిధిని 3.42 కోట్ల మందికి విస్తరించామని తెలిపారు.దేశంలో హక్కుల ఆధారిత ఆహార భద్రతా వ్యవస్థకు బాటలు వేసింది సోనియా గాంధీ అని గుర్తు చేస్తూ, ఆహార భద్రతా చట్టం ఆమె దూరదృష్టికి ప్రతిరూపమన్నారు. ఆ స్ఫూర్తినే తెలంగాణ ప్రభుత్వం మరింత విస్తృతంగా అమలు చేస్తోందని చెప్పారు."నా రాజకీయ జీవితంలో నాకు అత్యంత సంతృప్తినిచ్చే అంశాల్లో 3.42 కోట్ల మందికి నాణ్యమైన ఆహార ధాన్యాలు అందించడం ఒకటి. సమ్మిళిత సంక్షేమానికి తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది" అని పేర్కొన్నారు.

**1.06 కోట్ల స్మార్ట్ రేషన్ కార్డులు — పారదర్శకతకు కొత్త చిరునామా**

తెలంగాణ ప్రజా పంపిణీ వ్యవస్థలో సుమారు 1.06 కోట్ల స్మార్ట్ రేషన్ కార్డుల ప్రవేశం మరో చారిత్రాత్మక సంస్కరణ అని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆగస్టు 15న సంగారెడ్డిలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు.QR కోడ్‌తో కూడిన ఈ కార్డుల ద్వారా పారదర్శకత పెరగడంతో పాటు కుటుంబ వివరాలను సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. తెలంగాణ పరిధిలో పోర్టబిలిటీ సౌకర్యం ఉండడం వల్ల ఉపాధి కోసం హైదరాబాద్‌తో పాటు ఇతర పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లే కుటుంబాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలా లు, గ్రామాలు, చౌకధరల దుకాణాల వారీగా దశలవారీగా కార్డుల పంపిణీ పూర్తి చేస్తామని తెలిపారు.

**ధాన్యోత్పత్తిలో తెలంగాణ శక్తిమంతమైన రాష్ట్రం**

ఒకవైపు పేదలకు నాణ్యమైన ఆహార భద్రత కల్పిస్తూనే మరోవైపు ఆ అన్నాన్ని పండించే రైతుకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. తెలంగాణ దేశంలోనే అగ్రశ్రేణి వరి ఉత్పత్తి, ధాన్యం సేకరణ రాష్ట్రాల్లో ఒకటిగా అవతరించిందన్నారు. ఇటీవల సీజన్‌లో సుమారు 82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సుమారు రూ.90 వేల కోట్లను నేరుగా రైతుల బ్యాంకు



ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. మధ్యవర్తులకు తావులేకుండా రైతు పండించిన ప్రతి గింజకు తగిన ప్రతిఫలం నేరుగా రైతుకే అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

**వర్షాభావంపై అప్రమత్తం... తాగునీటికే తొలి ప్రాధాన్యం**

రాష్ట్రంలో నెలకొన్న వర్షపాతం లోటు పరిస్థితులపై ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. వర్షపాతం, జలాశయాల్లో నిల్వలు, ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రవాహాలను ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోందన్నారు. వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజల తాగునీటి అవసరాలను పూర్తిస్థాయిలో భద్రపరిచిన తర్వాతే అందుబాటులో ఉన్న నీటి లభ్యత ఆధారంగా సాగునీటి విడుదలపై శాస్త్రీయ నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు."ప్రజల గొంతు తడపడం ప్రభుత్వ ప్రథమ బాధ్యత. వచ్చే వేసవికి అవసరమైన తాగునీటిని పూర్తిగా భద్రపరచాలన్నది మా విధాన నిర్ణయం. ఆ తర్వాత మిగిలిన నీటి లభ్యతను బట్టి సాగునీటిని సమతుల్యంగా, శాస్త్రీయంగా ప్రణాళిక చేస్తాం" అని తెలిపారు.ప్రస్తుత జల పరిస్థితులను రైతులకు వివరించడంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో తక్కువ నీటితో సాగయ్యే పప్పుధాన్యాలు, పత్తి తదితర ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని కోరారు. రాబోయే వారాల్లో మెరుగైన వర్షాలు కురిస్తే పరిస్థితి ఆశాజనకంగా మారుతుందని, అయినప్పటికీ నీటి నిర్వహణలో శాస్త్రీయ దృక్పథం, ముందు జాగ్రత్తే ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు.

**బస్వాపూర్ నుంచి డిండి వరకు... సాగునీటి ప్రాజెక్టులను పరుగులు పెట్టిస్తాం**

బస్వాపూర్, గంధమల్ల, ఎస్ఎల్‌బీసీ సొరంగం, డిండి సహా కీలక సాగునీటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు. ప్రాధాన్యతా పనులను వేగవంతం చేస్తామని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, కచ్చితమైన సమాచారం, శాస్త్రీయ విశ్లేషణ ఆధారంగా సాగునీటి నిర్వహణ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తున్నామని చెప్పారు.తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలతో విస్తృతంగా సమావేశమవుతూ క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితులను తెలుసుకుంటున్న ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ను ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. "గౌరవం పొందిన కార్యకర్త... ఉత్సాహంతో పనిచేసే కార్యకర్త... ప్రజల మధ్య కాంగ్రెస్ ప్రభుత్వానికి అతిపెద్ద రాయబారని, కార్యకర్తను గౌరవిస్తే పార్టీ బలపడుతుందని, పార్టీ బలపడితే ప్రజలతో ప్రభుత్వ బంధం మరింత దృఢమవుతుంది" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ కె. రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఎన్. పద్మావతి రెడ్డి, మందుల సామేల్తో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర సవరణ ముసాయిదా ఓటరు జాబితా విడుదల

- **తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**

తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్, సోమవారం రోజున గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఐఏఎస్, ప్రభుత్వ అదనపు కార్యదర్శి మరియు MNO శ్రీ ఎన్. శంకర్, డిప్యూటీ సీఈఓ (FAC) శ్రీ జి.ఎస్. చారి, పీఎం (ఐటీ) నోడల్ అధికారులు మరియు సీఈఓ తెలంగాణ కార్యాలయానికి చెందిన ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో సీఈఓ శ్రీ సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్ , SIR-2026లో భాగంగా 25 జూన్ 2026 నుంచి 10 ఆగస్టు 2026 వరకు నిర్వహించిన ఎన్యూమరేషన్ దశ విజయవంతంగా పూర్తయినట్లు తెలిపారు , ముఖ్యమైన వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఎలక్టర్ల నుంచి సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాలు 2.65 కోట్లు అంటే మొత్తం ఎలక్టర్లలో 78.30 శాతం ఉన్నట్లు తెలిపారు. అలాగే మరణించిన ఎలక్టర్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, అందుబాటులో లేని/గైర్హాజరైన ఎలక్టర్లు, ఇతర కేటగిరీలకు చెందిన వారు అలాగే ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో ఓటర్ల జాబితాల్లో నమోదైన ఎలక్టర్లకు సంబంధించిన వివరాలను సమావేశంలో వెల్లడించారు.రాష్ట్రంలో ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ, అలాగే 17 ఆగస్టు 2026 నుంచి 16 సెప్టెంబర్ 2026 వరకు నిర్వహించనున్న క్లెయిమ్స్ అండ్ ఆబ్జెక్షన్స్ దశ కోసం చేపట్టిన ఏర్పాట్లను కూడా సీఈఓ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. SIR ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలియజేసి, పలు పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు , వారి నుంచి వచ్చిన సలహాలను స్వీకరించి పరిశీలిస్తామన్నారు. అనంతరం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు ముసాయిదా ఓటర్ల జాబితా



(డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్స్) హార్డ్ డిస్క్ ద్వారా అంద జేశారు.ముసాయిదా ఓటర్ల జాబితా (డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ ) పరిశీలనలో , క్లెయిమ్స్ అండ్ ఆబ్జెక్షన్స్ ప్రక్రియలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు చురుకుగా పాల్గొనాలని సీఈఓ కోరారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా ఓటర్ల జాబితా నుంచి తప్పిపోకుండా చూడాలని తద్వారా ఓటర్ల జాబితా ఖచ్చితమైనదిగా, సమగ్రంగా, పారదర్శకంగా మరియు లోప రహితంగా ఉంటుందని దీనికి అందరూ సహకరించాలని సీఈఓ విజ్ఞప్తి చేశారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ - తెలంగాణ గడ్డపై స్వాభిమాన జ్వాల

తెలంగాణ చరిత్రలో సామాన్య ప్రజల ఆత్మగౌరవానికి, ధైర్యానికి, పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్. అణగారిన వర్గాల నుంచి ఎదిగి, తన కాలంలో ఉన్న సామాజిక, రాజకీయ ఆధిపత్యాలను సవాలు చేసి, ప్రజల కోసం ఒక స్వతంత్ర శక్తిగా ఎదిగిన వీర నాయకుడిగా పాపన్న పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది.

### సామాన్య కుటుంబం నుంచి సాహస వీరుడిగా

పాపన్న జీవితం 17వ శతాబ్దం చివరి దశలో తెలంగాణ ప్రాంతంలోని సామాజిక–రాజకీయ పరిస్థితుల మధ్య రూపుదిద్దుకుంది. ఆయన బాల్యం, కుటుంబ నేపథ్యం గురించి చరిత్రతో పాటు జానపద సంప్రదాయాల్లో అనేక కథనాలు ఉన్నాయి. సాధారణ ప్రజల జీవనాన్ని దగ్గరగా చూసిన పాపన్నలో చిన్ననాటి నుంచే అన్యాయంపై ప్రశ్నించే స్వభావం పెరిగిందని జానపద కథనాలు చెబుతాయి.

ఆ కాలంలో సామాన్య ప్రజలు అధికారం, పన్నులు, స్థానిక దోపిడీలు, సామాజిక అసమానతలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో పాపన్న తన చుట్టూ ఉన్న ప్రజలను సమీకరించడం ప్రారంభించాడు.

### అణగారిన వర్గాల ఐక్యతకు ప్రతీక

పాపన్న ప్రత్యేకత కేవలం యుద్ధ వీరత్వంలోనే లేదు. వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలను తనతో కలుపుకొని ఒక శక్తిగా తీర్చిదిద్దడం ఆయన నాయకత్వంలోని ప్రధాన లక్షణంగా గుర్తించబడింది.

అధికారం కొద్దిమంది చేతుల్లోనే ఉండకూడదని, సామాన్య ప్రజలకు కూడా గౌరవం, స్వేచ్ఛ, ఆత్మగౌరవం ఉండాలని ఆయన పోరాటం ప్రతిబింబించింది.

అందుకే పాపన్నను తెలంగాణ సామాజిక చరిత్రలో బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా స్మరిస్తారు.

### గెరిల్లా పోరాటం — వ్యూహాత్మక నాయకత్వం

పాపన్న తన సైనిక శక్తిని క్రమంగా విస్తరించుకుంటూ అనేక ప్రాంతాల్లో తన ప్రభావాన్ని పెంచుకున్నాడు. ప్రత్యర్థి శక్తులతో పోరాడటంలో స్థానిక భౌగోళిక పరిస్థితులను ఉపయోగించుకోవడం, వేగవంతమైన దాడులు చేయడం వంటి వ్యూహాలను అనుసరించినట్లు చారిత్రక, జానపద ఆధారాల్లో ప్రస్తావనలు కనిపిస్తాయి.

ఆయన పోరాటం కేవలం వ్యక్తిగత అధికార సాధన కోసం జరిగిన యుద్ధంగా కాకుండా, తన కాలంలోని అధికార వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజా శక్తిని సమీకరించిన ఉద్యమంగా తెలంగాణ ప్రజల జ్ఞాపకాల్లో నిలిచింది.

### కోటల నిర్మాణం — పరిపాలనా దృష్టి

పాపన్న జీవితంలో కిలాషాపూర్ కోట ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. తన సైనిక, రాజకీయ ప్రభావాన్ని బలోపేతం చేసుకోవడానికి కోటలను వ్యూహాత్మక కేంద్రాలుగా ఉపయోగించుకున్నాడు.

కిలాషాపూర్ కోట నేడు పాపన్న చరిత్రకు ముఖ్యమైన చారిత్రక గుర్తుగా నిలిచింది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ కోటను చారిత్రక వారసత్వ క్షేత్రంగా, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించింది.

### గోల్కొండపై పాపన్న ప్రభావం

17వ శతాబ్దం చివర్లో గోల్కొండ రాజకీయ పరిస్థితులు తీవ్ర మార్పులకు లోనయ్యాయి. 1687లో ఔరంగజేబు నేతృత్వంలోని మొఘల్ సామ్రాజ్యం గోల్కొండను స్వాధీనం చేసుకున్న తర్వాత దక్కన్ రాజకీయ పరిస్థితుల్లో పెద్ద మార్పు వచ్చింది.

ఈ రాజకీయ అస్థిరత మధ్య పాపన్న తన శక్తిని పెంచుకొని గోల్కొండ ప్రాంతంలో ప్రభావాన్ని చూపిన నాయకుడిగా చారిత్రక సంప్రదాయాల్లో ప్రస్తావించబడతాడు. సామాన్య వర్గాల నుంచి వచ్చిన ఒక నాయకుడు ఇంతటి రాజకీయ, సైనిక శక్తిని నిర్మించుకోవడం ఆయన అసాధారణ నాయకత్వ సామర్థ్యానికి నిదర్శనంగా భావించవచ్చు.

### పాపన్న పోరాటం చెప్పే సందేశం

సర్దార్ సర్వాయి పాపన్న జీవితాన్ని పరిశీలిస్తే మూడు ప్రధాన సందేశాలు స్పష్టంగా కనిపిస్తాయి.



మొదటి ది – ఆత్మగౌరవం. పుట్టుక, వృత్తి, సామాజిక స్థానం మనిషి గౌరవాన్ని నిర్ణయించకూడదనే భావన ఆయన జీవితం ద్వారా ప్రతిఫలిస్తుంది. రెండవది – ఐక్యత. విభిన్న సామాజిక వర్గాల ప్రజలను ఒక లక్ష్యం కోసం సమీకరించడం ఆయన నాయకత్వంలోని గొప్ప లక్షణం.

మూడవది – ధైర్యం. అన్యాయం ఎదురైనప్పుడు భయంతో వెనక్కి తగ్గకుండా, పరిస్థితులను ఎదుర్కొనే సాహసం నాయకుడికి ఉండాలని పాపన్న చరిత్ర చెబుతుంది.

### చరిత్రలో పాపన్నకు పెరుగుతున్న గుర్తింపు

కాలం గడిచేకొద్దీ పాపన్న చరిత్రపై పరిశోధనలు, జానపద సంప్రదాయాల సేకరణ, కోటలు మరియు ఇతర చారిత్రక అవశేషాల అధ్యయనం ద్వారా ఆయన వారసత్వంపై ఆసక్తి పెరిగింది.

తెలంగాణ ప్రభుత్వం 2025లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375వ జయంతిని అధికారికంగా నిర్వహించింది. బహుజన నాయకుడు, పాపన్న వారసుడు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కృషితో ..హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన కూడా జరిగింది. ఈ చర్యలు పాపన్న చరిత్రను భవిష్యత్ తరాలకు పరిచయం చేయాలనే ప్రయత్నంలో భాగంగా నిలిచాయి.

### నేటి తరానికి పాపన్న ఇచ్చే స్ఫూర్తి

నేటి సమాజంలో విద్య, సమానత్వం, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, ప్రజాస్వామ్య విలువలు ఎంతో ముఖ్యమైనవి. ఈ విలువల కోసం పోరాడిన చారిత్రక వ్యక్తుల జీవితాలను కేవలం జయంతులు, వర్ధంతుల సందర్భంగా గుర్తు చేసుకోవడం మాత్రమే కాకుండా, వారి జీవిత సందేశాన్ని కొత్త తరాలకు అందించడం అవసరం.

### పాపన్న జీవితం మనకు ఒక గొప్ప సత్యాన్ని గుర్తుచేస్తుంది:

సాధారణ కుటుంబంలో పుట్టడం నాయకత్వానికి అడ్డంకి కాదు. అవకాశాలు లేకపోవడం ఎదుగుదలకు ముగింపు కాదు.

ప్రజల కోసం నిలబడే ధైర్యం ఉంటే ఒక సామాన్యుడు కూడా చరిత్రను సృష్టించగలడు.

### ముగింపు..

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ చరిత్రలో ఒక వీరుడు మాత్రమే కాదు — ప్రజా ఆత్మగౌరవానికి ప్రతీక, అణగారిన వర్గాల ఆశలకు ప్రతినిధి, ధైర్యానికి చిరునామా, స్వాభిమానానికి ప్రతిరూపం.

ఆయన జీవితాన్ని అధ్యయనం చేయడం అంటే ఒక వ్యక్తి చరిత్రను తెలుసుకోవడం మాత్రమే కాదు; ఒక కాలంలోని సామాజిక పరిస్థితులను, ప్రజల ఆకాంక్షలను, నాయకత్వం ఎలా పుడుతుందో అర్థం చేసుకోవడం కూడా.

తెలంగాణ గడ్డపై పుట్టిన ఆ స్వాభిమాన జ్వాల తరతరాలకు స్ఫూర్తినిస్తూ ఉండాలి.

### జై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్!

మార్క అనిల్ కుమార్ గౌడ్ తెలంగాణ గౌడ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు




# రుణమాఫీపై మాట్లాడే నైతికత బీఆర్ఎస్ నాయకులకు లేదు

- **అధికారంలో ఉన్న పదేళ్ళలో రుణ మాఫీ ఎంత ఘనం గా చేశారో రైతులకు తెలుసు**
- **రైతులు పాతళంలోకి తొక్కిన కూడా సోయితప్పి మాట్లాడుతున్నారు.**
- **అధికారంలో ఉన్నప్పుడు 1 లక్ష రుణమాఫీని సరిగా చేయలేని పెద్దలు, ఏక కాలంలో చేసిన రుణ మాఫీ పై మాట్లాడడం విడ్డూరం**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**

భారతదేశంలో చిన్న వయస్సున్న తెలంగాణ రాష్ట్రం, పెద్ద రాష్ట్రాలకు సైతం ఆదర్శంగా నిలిచే విధంగా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతోందని వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఈ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా నిలుస్తూ, ఇచ్చిన మాటకు కట్టుబడి వ్యవహరిస్తోందని ఆయన స్పష్టం చేశారు. గత పాలకుల అనాలోచిత నిర్ణయాలయాతో ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నంగా ఉన్నప్పటికి, ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి పంటకాలంలోనే 2 లక్షలలోపు ఉన్న పంట రుణాలన్నీటిని మాఫీ చేసి దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నమని మంత్రి తెలిపారు. ఈ నిర్ణయం దేశంలోనే ఒక మైలురాయిగా నిలిచిందని, ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా మారిందని పేర్కొన్నారు. ఇదే విషయం పార్లమెంట్ సమావేశాలలో దక్షిణాది రాష్ట్రాలలో తెలంగాణ రైతుల పంట రుణబాకీలు అతి తక్కువ అని కేంద్రం సమర్పించిన నివేదిక ద్వారా స్పష్టం అయిందని అన్నారు. దేశంలో ఎన్నో రాష్ట్రాలు ఆర్థికంగా బలంగా ఉన్నప్పటికి ఇలాంటి సాహసమైన నిర్ణయాన్ని తీసుకోలేకపోయాయని, కానీ మా ప్రభుత్వం మాత్రం రైతుల సంక్షేమం కోసం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలు అర్థరహితమైనవని, పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసమే అని మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులకు రుణమాఫీపై మాట్లాడే నైతికహక్కు లేదని, వారు అధికారంలో ఉన్న పదేళ్లకాలంలో రుణ మాఫీ చేసిన విధానం వారికి గుర్తు వుందో లేదో, లేక గుర్తు వుండి గుర్తు లేనట్లు నటిస్తూ మాట్లాడుతున్నారో తెలియదు కానీ, వారి హయాంలో రుణమాఫీ ఎలా చేశారో, రైతులకు ఇంకా గుర్తుందని.. రైతులు వారిని పాతళంలోకి తొక్కినప్పటికీ, సోయి తప్పి మాట్లాడుతున్నారని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు 1 లక్ష రుణమాఫీని సరిగా చేయలేని బిఆర్ఎస్ పెద్దలు, ఇప్పుడు రైతులపై కపట ప్రేమ చూపెడుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 2014వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రం మిగులు బడ్జెట్ తో ఉందని, అయినప్పటికి వారు ఇచ్చిన లక్ష వరకు రుణమాఫీని ఒకేసారి చేయలేక వాయిదాల పద్ధతిలో 4 సంవత్సరాలు చేసిన విషయం మర్చిపోయారని అన్నారు. దాంతో రైతులకు రుణమాఫీ కాకపోగా.. 2630 కోట్ల వడ్డీ భారం పడిందన్నారు. అయినప్పటికి రైతులు వారి మాయ మాటలు నమ్మి రెండో సారి కూడా అధికారం అప్పజెప్తే.. 2018 – 23 వరకు అధికారంలో ఉండి మరోసారి రుణమాఫీపై రైతులను మోసం చేశారని విమర్శించారు. 2018లో లక్ష వరకు పంట రుణమాఫీ చేస్తామని చెప్పి, దానిని ఆఖరి సంవత్సరంలో అది సగం మందికే అమలు చేయడం ద్వారా రైతులపై 8515 కోట్ల వడ్డీభారం పడటంతో పాటు, 8379 కోట్లు పూర్తిగా ఎగ్గొట్టారని ఆరోపించారు. అంతేకాక 1419 కోట్ల రూపాయలు ఖాతాలు సరిగ్గా లేనందున వెనక్కి వెళ్లిపోయాయని పేర్కొన్నారు. ఈ విధంగా అధికారంలో ఉన్న పదేళ్ల పాటు రైతులను నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వం ఇప్పుడు రైతులపై ప్రేమ చూపించడం కపటత్వానికి నిదర్శమని అన్నారు. వారి లోపభూయిష్ట విధానాలు పరిశీలించిన మేము మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకున్న, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి సాహసోపేతమైన నిర్ణయంతో, రైతులకు ఎలాగైనా ఒకేసారి పంట రుణమాఫీ చేయాలనే కృతనిశ్చయంతో 20,616.89 కోట్ల పంట రుణమాఫీని ఏకకాలంలో చేశామని, దాంతో 25,35,964 మంది రైతులు లబ్ధిపొందారని మంత్రి తుమ్మల అన్నారు.రుణమాఫీ అమలులో పారదర్శకత కోసం ముందుగా బ్యాంకర్లతో సమావేశాలు నిర్వహించి, 2 లక్షల లోపు ఉన్న రైతుల ఖాతాల వివరాలను సేకరించామని చెప్పారు. బ్యాంకులు అందించిన రైతుల డేటా ఆధారంగా రుణమాఫీని అమలు చేసినట్లు తెలిపారు. 40 బ్యాంకులు సమర్పించిన మొత్తం ఖాతాలు 42.30 లక్షలు కాగా కుటుంబాలు 31.07లక్షలు . అందులో 2 లక్షలలోపు (అసలు మరియు వడ్డీ కలిసి) ఉన్న పంట రుణఖాతాలు 25,35,964 అని, వారికి సంబంధించిన రుణాల మొత్తం 20,616.89 కోట్లను చెల్లించడం జరిగిందని వివరించారు. కొన్ని ఖాతాల్లో లోపాలు ఉన్నప్పటికీ, వాటిని సరిచేయడానికి అధికారులు గ్రామాల వారీగా, రెండు నెలల పాటు ఇంటింటికి వెళ్లి ఆధార్ లింక్ చేసి, ఇలా మిగిలిపోయిన అర్హులైన ప్రతి రైతుకూ నాలుగో విడతలో రుణమాఫీ ప్రయోజనం అందేలా కృషి చేశారని తెలిపారు. ఇది మా ప్రభుత్వానికి ఉన్న కట్టుబాటును, నిబద్ధతను స్పష్టంగా చూపిస్తోందన్నారు. బ్యాంకులో ఉన్న రుణాలలో పంట రుణాలు వేరు. దీర్ఘకాలిక రుణాలు వేరు. మా ప్రభుత్వం మాఫీ చేస్తామన్నది పంట రుణాలు. అదీ 2 లక్షల లోపు పంట రుణాలు . రుణమాఫీ లెక్కలపై అసెంబ్లీ సాక్షిగా సభ్యులకు అన్ని వివరాలు సమర్పించడం జరిగింది. రుణమాఫీ చేసిన 2 లక్షల లోపు ఉన్న 25 లక్షల మంది ఖాతాదారుల వివరాలు కూడా నియోజకవర్గాల వారిగా మరియు గ్రామాల వారిగా ఇచ్చాము.అయినా కూడా పదేపదే రుణమాఫీ జరగలేదని అబద్దాలు వల్లెవేయడం, తద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలనుకోవడం సిగ్గుచేటు. ఫీలో ఒక్కసారి వారి గత ఘనచరిత్ర పరిశీలించుకొని రుణమాఫీ లెక్కలు చెప్పడం లాంటివి చేస్తే నిలబడుతుందని మంత్రి తుమ్మల అన్నారు.



# బహుజన విప్లవ వీరుడు శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తరలిరండి

- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాదుల లింగం గౌడ్**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యోధుడి విగ్రహావిష్కరణ రేపు అనగా ఈనెల 18వ తారీఖు(మంగళవారం) నాడు ఆయన జయంతి సందర్భంగా హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న తెలంగాణ సెక్రెటరేట్ ముందు, అమరవీరుల స్థూపం పక్కనే విగ్రహావిష్కరణ జరుగును.కావున కుల మతాలకు అతీతంగా ఆ బహుజన చక్రవర్తి యొక్క విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరై బహుజనుల సత్తా నిరూపించుకోవాల్సిన అవస రం ఎంతైనా ఉందనీ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు.








Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com